



ESTD: 1999

www.voodayam.com

# వుదయం






కరీంనగర్ | 10-07-2026 శుక్రవారం | సంపుటి : 14 | సంచిక :204 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 4.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal | Follow us on


# మోడీకి ఘన స్వాగతం

## భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు మునుపెన్నడూ లేనంత బలంగా ఉన్నాయి : మోడీ



- మెల్‌బోర్న్‌లో ప్రధానికి ఘన స్వాగతం
- మార్వెల్ స్టేడియం 'హౌస్‌ఫుల్'
- '5జి రంగంలో భారత్ వేగంగా దూసుకెళ్తోంది
- 6జి టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తాం
- ఈ బంధాన్ని మరింత దృఢంగా తీర్చిదిద్దడంలో
- ఎన్ఆర్ఐల పాత్ర కీలకం : ప్రధాని నరేంద్ర మోడీ
- భారత్ అభివృద్ధిలో మీరంతా భాగస్వామ్యం కావాలి

* భారత్‌కు ఆస్ట్రేలియా యురేనియం సరఫరా చేస్తుంది. క్రిటికల్ మినరల్ కారిడార్, డిఫెన్స్ ఇన్నోవేషన్ కారిడార్ ఏర్పాటుకు ప్రణాళికలను ప్రకటించారు. ఇండో–పసిఫిక్‌లో శాంతి, సుస్థిరత, స్వేచ్ఛా నౌకాయానంపై కలిసి అడుగులు వేస్తాం. తాజా పర్యటన ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. భారత్, ఆస్ట్రేలియా ప్రజలకు ఎంతో ఇష్టమైన ఆట క్రికెట్. అందుకే ఈ రెండు దేశాల మధ్య చర్చలు జరిగినప్పుడల్లా క్రికెట్ ప్రస్తావన వస్తూ ఉంటుంది. "ప్రపంచ క్రీడా రాజధాని అయిన మెల్‌బోర్న్‌లో మనం ఈ రోజు ఉన్నాం. ఇక్కడ ఆ క్రీడల గురించి మాట్లాడక పోవడం అంటే.. టాస్ వేసిన తర్వాత కూడా క్రికెట్ మ్యాచ్ ప్రారంభం కాకపోవడమే అవుతుంది. ఈ రెండు దేశాల సంబంధాలకు ఇదొక ప్రత్యేక దౌత్యపరమైన భాష. మన సమావేశాలు క్రికెట్ మ్యాచ్‌ల్లానే ఉంటాయి. అజెండా వన్డే మ్యాచ్‌లా, నిర్ణయాలు టీ20 అంత వేగంగా, భాగస్వామ్యం టెస్ట్ మ్యాచ్ అంత సుదీర్ఘంగా, గాఢంగా ఉంటుంది.

* - ప్రధాని నరేంద్ర మోడీ

**మెల్‌బోర్న్, జులై 9 :** ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీకి మెల్‌బోర్న్ మార్వెల్ స్టేడియంలో ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. 'మెల్‌బోర్న్ మీట్స్ మోడీ' పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి 30 వేల మందికిపైగా ఎన్ఆర్ఐలు హాజరయ్యారు. దీంతో ఒక్కసారిగా స్టేడియమంతా కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్.. మోదీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ప్రధాని మోడీ ప్రసంగిస్తూ.. తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యం పట్ల ఆస్ట్రేలియా ప్రజలు, ప్రధాని ఆల్బనీస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సిడ్నీలో గతంలో రెండుసార్లు ప్రవాస భారతీయులను కలిసిన విషయాన్ని

మిగతా 2లో

# పాత పాటకే ప్రాధాన్యం

## ట్రంప్ నోట మళ్లీ మళ్లీ అదే పాట!



- నా వల్లే భారత్ - పాకిస్థాన్ యుద్ధం ఆగిందంటూ గొప్పలు
- తన జోక్యం వల్లే ప్రపంచ వ్యాప్తంగా 8 యుద్ధాలు ఆగాయి
- నోబెల్ శాంతి బహుమతి తనకే రావాల్సి ఉన్నప్పటికీ ఇవ్వలేదు

**న్యూయార్క్, జులై 9 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పాత పాటే పాడుతున్నారు. కేవలం తన చొరవ వల్లే భారత్– పాకిస్థాన్ యుద్ధం ఆగిందంటూ గొప్పలు చెప్పుకొంటున్నారు. ఎయిర్ ఫోర్స్ వన్‌లో ప్రయాణిస్తూ ఆయన విలేకరులతో మాట్లాడారు. గతేడాది మే నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో 11 విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. అవి భారత్‌వా, పాక్‌వా? లేదంటే రెండు దేశాలకూ చెందినవా అన్నదానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. తన జోక్యం వల్లే ప్రపంచ వ్యాప్తంగా 8 యుద్ధాలు ఆగాయని అన్నారు. నోబెల్ శాంతి బహుమతి కూడా తనకే రావాల్సి ఉన్నప్పటికీ ఇవ్వలేదంటూ ఆక్షేపించారు. మరోవైపు, పాకిస్థాన్ విషయంలో మూడో దేశం జోక్యాన్ని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ అమెరికా మధ్యవర్తిత్వం ఏమీ లేదని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. ఇరు దేశాల సైనిక ఉన్నతాధికారులు జరిపిన చర్చలు సఫలం కావడంతో మిలిటరీ చర్యను నిలిపివేసినట్లు పేర్కొంది. అయితే, ట్రంప్ మాత్రం ఈ అంశాన్ని తనకు అనుకూలంగా మార్చుకునేందుకు తాపత్రయపడుతున్నారు. తాను కలగజేసుకోకపోయి ఉంటే.. ఇరు దేశాల మధ్య 'అణు యుద్ధం' వచ్చేదని అన్నారు. భారత్ దాడులు ఆపించినందుకుగానూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తనను అభినందించారని, పాకిస్థాన్‌లోని 3 నుంచి 5 కోట్ల మంది ప్రాణాలను నిలబెట్టారంటూ కొనియాడారని కూడా చెప్పుకొచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా గతేడాది మే 7న పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ బాంబుల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.



## వీసా మోసాలకు అమెరికా చెక్

- అమెరికా ఉద్యోగాలు అమెరికన్లకే దక్కాలి: జేడీ వాన్స్
- మోసాలకు పాల్పడే వారిపై అమెరికా కార్మిక శాఖ దర్యాప్తు
- విచారణ నిమిత్తం కొంతమందికి నోటీసుల జారీ చేశాం
- ప్రతిభ కలిగిన శాస్త్రవేత్తలు, వైద్యులు, సాంకేతిక నిపుణులు
- అమెరికాలో పనిచేసేందుకు వీలుగా హెచ్-1బీ వీసాను రూపొందించాం

తక్కువ వేతనాలతో విదేశీ ఉద్యోగులను నియమించుకుని అమెరికా కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారు

2



## ప్రతి గ్రామాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం మీడియా కృషి చేయాలి
- తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
- మీడియా నిర్మాణాత్మక పాత్ర పోషించాలి
- సానుకూల అంశాలను ప్రజలకు
- చేరవేయడంలో మీడియా బాధ్యత ఎంతో కీలకం

2

## వ్యవసాయ రంగానికి పెద్దపీట



- కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి ఇవ్వలేదు
- పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్
- రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసింది
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం
- రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసింది
- కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని
- చేస్తోంది : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

2

# కాలుష్య రహితంగా తీర్చిదిద్దుతాం

## ఓఆర్ఆర్ లోపల కోర్ అర్బన్ ఏరియాలో 1 కోటి 35 లక్షల జనాభా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

- ఢిల్లీ, ముంబై, బెంగళూరు చెన్నై మెట్రోపాలిటన్ నగరాలపై ఆరా
- పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించడానికి చట్టం చేశాము
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రాంతీయ మండళ్లుగా
- విభజించి సమగ్రమైన ప్రణాళికలతో మరింత ముందుకు
- 2034 నాటికి 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది,
- తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టాలన్నదే సంకల్పం
- ప్రపంచంతో పోటీ పడాలంటే మరిన్ని పెట్టుబడులు రావాలి
- పెరిగిన కాలుష్యాన్ని నియంత్రించడానికి సోలార్ ఎనర్జీని
- ఉపయోగించడం అభినందనీయం : సిఎం రేవంత్ రెడ్డి





* తెలంగాణలో బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీ ఉంది. ప్రపంచంలో బెస్ట్ లివింగ్ సిటీగా హైదరాబాద్ ఉంది. భాగ్యనగరాన్ని కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది. మూసీని ప్రక్షాళన చేయాలి. కోర్ అర్బన్ ఏరియాను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ రూపొందించాం. పరిశ్రమలను ఔటర్ అవతలకు తరలించబోతున్నాం. ఓఆర్ఆర్ అవతల పరిశ్రమలకు భూములు కేటాయిస్తాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ చేస్తాం. దేశ జీడీపీలో 10శాతం వాటా తెలంగాణ నుంచే ఉండాలి. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు కృషి చేస్తున్నాం. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. – సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జులై 9 (వుదయం ప్రతినిధి) :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు అంతర్భాగం మొత్తంగా కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. 2,100 చ.కి.మీ మేరకు విస్తరించి ఉన్న ఓఆర్ఆర్ లోపల కోర్ అర్బన్ ఏరియాలో 1 కోటి 35 లక్షల జనాభా అవసరాలకు అనుగుణంగా నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. సోలార్ మాడ్యూల్స్ తయారీ రంగంలో ప్రసిద్ధ ప్రిమియర్ ఎనర్జీస్ సంస్థ రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్‌లో నెలకొల్పిన 5.6 గిగావాట్ల సామర్థ్యం కలిసిన సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రిమియర్ ఎనర్జీ రూపొందించిన మొట్టమొదటి సోలార్ ఆక్సీ ట్రీ – సోలార్ పవర్డ్ స్ట్రీట్ లైట్, ఎయిర్ క్లీనింగ్ సిస్టమ్ 'ఆక్సీట్రీ'ని, యూనిట్‌లో సోలార్ మాడ్యూల్స్‌కు సంబంధించి వివిధ ఉత్పత్తులను సిఎం పరిశీలించారు. ఈ యూనిట్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు చెన్నై లాంటి మెట్రోపాలిటన్ నగరాలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోని కారణంగానే చాలా కష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఆ నగరాల అనుభవాల నుంచి మనం పాఠాలు నేర్చుకోవాలి. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలోని జీడిమెట్ల, బాలానగర్ లాంటి ఇండస్ట్రియల్ పార్కులున్న ప్రాంతాల్లో పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, దానికితోడు మూసీ నది కాలుష్యంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే 2,100 చ.కి.మీ మేరకు విస్తరించి ఉన్న ఈ కోర్ అర్బన్ రీజియన్ లో పూర్తిగా కాలుష్యరహిత ప్రాంతంగా మార్చాలని సంకల్పించాం. పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించడానికి చట్టం చేశాం. ఓఆర్ఆర్ బయట పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంతంలో మాన్యుఫాక్చరింగ్ జోన్ గా గుర్తించాం. ఇక్కడి నుంచి తరలించిన పరిశ్రమలకు అవసరమైన స్థలాలను మాన్యుఫాక్చరింగ్ జోన్ లో కేటాయిస్తామని ముఖ్యమంత్రి వివరించారు.

మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగస్వాములు కావాలి

- స్టీల్, సిమెంట్ ధరలు తగ్గించాలి
- సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలి
- పరిశ్రమలకు మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన పరిశ్రమల యాజమాన్యాలు



**హైదరాబాద్, జులై 9 (వుదయం ప్రతినిధి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో స్టీల్ , సిమెంట్ పరిశ్రమలు భాగస్వాములు కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. గురువారం సచివాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్ తదితర నిర్మాణ సామగ్రి ధరలు, సరఫరా, పరిశ్రమల సహకారం అంశాలపై ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమయ్యారు సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

మిగతా 2లో



## మూసీ పునరుజ్జీవన పనులు షురూ

### రూ.7,345 కోట్ల ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం

**హైదరాబాద్, జులై 9 (ఎఎంఎస్) :** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తొలి దశ పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు ఇస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జోన్–1ఏ, జోన్–1బీ ప్రాధాన్య కారిడార్లలో మూసీ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్

మిగతా 2లో

## ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

- భారత వాతావరణ శాఖ సూచనలను
- తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి
- రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదు
- జిల్లాల వారీ కార్యాచరణకు ఆదేశాలు
- నీటి లభ్యతకు అనుగుణంగా
- సాగు ప్రణాళికలు రూపొందించాలి
- గ్రామసభలు, రైతు వేదికల ద్వారా
- నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

2

## కడియం శ్రీహరి కలిసిపోయేటట్టు లేడు

### 14న మీనాక్షి నటరాజన్‌ను కలుస్తా: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, జులై 9 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీ హరి మధ్య వివాదం ముదురుతోంది. దేవాదాయ శాఖతో పాటు జిల్లా రాజకీయాల్లో కడియం జోక్యం చేసుకోవడంపై మంత్రి సురేఖ సీరియస్‌గా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, టి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ వివాదంపై గురువారం మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను మంత్రి సురేఖ వెల్లడించారు. తాను, తన భర్త ఇద్దరం కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటికి వెళ్లినట్లు సురేఖ వెల్లడించారు.

మిగతా 2లో




## కాలుష్య రహితంగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి

మాన్యూఫాక్చరింగ్ జోన్‌లో మొట్టమొదటగా ప్రారంభమైన సంస్థ ప్రీమియర్ ఎనర్జీ కావడం ప్రశంసనీయం. కేవలం 12 నెలల కాలంలో యూనిట్‌ను నెల కొల్పింది" అని ముఖ్యమంత్రి సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రాంతీయ మండళ్లుగా విభజించి సమగ్రమైన ప్రణాళికలతో ముందుకు వెళుతున్నాం. 2034 నాటికి 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది, తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టాలన్నది మా సంకల్పం. వైట్ కాలర్ ఉద్యోగాలు కష్టమైన పరిస్థితులను అర్థం చేసుకుని యువత బ్లూకాలర్ జాబ్స్ అందిపుచ్చుకునే దిశగా నైపుణ్యతను పెంచడానికి ఎక్కువ దృష్టి సారించాం. ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి మొత్తంగా వ్యవస్థలను ఆ దిశగా సిద్ధం చేస్తున్నాం" అని చెప్పారు. హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడాలంటే ఇప్పుడున్న పెట్టుబడులు, పరిశ్రమలు సరిపోవు. మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు రావాలి. 2047 నాటికి వంద సంవత్సరాల స్వాతంత్ర్య ఉత్సవాలను జరుపుకోబోతున్న తరుణంలో వెనక్కి తిరిగి చూస్తే ఎక్కడ మొదలయ్యాం. ఎక్కడికి చేరుకోవాలనుకున్నామో ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలి. పెరిగిన కాలుష్యాన్ని నియంత్రించడానికి సోలార్ ఎనర్జీతో ఆక్సిజన్ పంపింగ్ చేసే యంత్రాలను ప్రీమియర్ ఎనర్జీ రూపొందించడం అభినందనీయం. అలాంటి పరిస్థితులు తలెత్తడంపై అందరూ ఆలోచన చేయాలి. నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అంతకన్నా ఎక్కువ ప్రజల నుంచి సంపూర్ణ సహకారం ఉండాలి" అని ముఖ్యమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కాలే యాదయ్య, ప్రీమియర్ ఎనర్జీ చైర్మన్ సురేందర్ పాల్ సింగ్ సలూజా, మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సింగ్ సలూజా, డైరెక్టర్ సుధీర్ మూల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రేవతి రోహిణి, ప్రభుత్వ అధికారులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరి కలిసిపోయేటట్టు లేడు

మొదటి పేజీ తరువాయి

అయితే, ఆయన తీరు చూస్తుంటే వివాదాన్ని పరిష్కరించడం, కలిసిపోవడం ఇష్టం లేనట్లుగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఇంట్లో ఉన్న తనను బయటకు రప్పించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై ఈ నెల 14న తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలుస్తానని మంత్రి వెల్లడించారు. మంత్రి చేయాల్సిన పనులు కడియం చేస్తానంటే ఎలా? అంటూ ఈ సందర్భంగా కొండా సురేఖ ప్రశ్నించారు. అధికారులను మూడు నెలలుగా కడియం ఒత్తిడి చేస్తున్నారని, అందువల్లే సమావేశంలో పాల్గొనాల్సి వచ్చిందని అధికారులు చెప్పారన్నారు. ఈ విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్‌కు తన బాధ చెప్పుకున్నానని వెల్లడించారు. అన్ని విషయాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని వారిద్దరూ హామీ ఇచ్చారని తెలిపారు. తన జీవితమంతా ముళ్లబాటేనని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అయోధ్య రామమందిరం విరాళాల వ్యవహారంపైనా మంత్రి సురేఖ స్పందించారు. అయోధ్యలో శ్రీరాముడి పేరు చెప్పి దోచుకున్న వారిని ఆయనే శిక్షిస్తాడని ఆమె చెప్పారు.

## సరఫరాదారుల నుండి సీల్డ్ టెండర్ల ఆహ్వానం

**మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా**

**గద్వాల జూలై 09 (వుదయం కరస్పాండెంట్) :** జిల్లాలోని మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలకు మటన్, చికెన్, గుడ్లు, పండ్లు, కూరగాయల సరఫరాకు సీల్డ్ టెండర్ల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026–27 విద్యా సంవత్సరానికి తెలంగాణ మైనారిటీస్ సంక్షేమ శాఖ పరిధిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలకు మటన్, చికెన్, గుడ్లు, పండ్లు, కూరగాయల సరఫరా కోసం అర్హత కలిగిన సరఫరాదారుల నుండి సీల్డ్ టెండర్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. టెండర్‌లో పాల్గొనే వారు సంబంధిత వస్తువుల సరఫరాకు చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండటంతో పాటు కనీసం మూడు సంవత్సరాల సరఫరా అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు టెండర్ దరఖాస్తులను జోగుళాంబ గద్వాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయంలో పొందవచ్చని తెలిపారు. దరఖాస్తుల జారీ 10.07.2026 నుంచి ప్రారంభమవుతుందని, పూర్తి చేసిన సీల్డ్ దరఖాస్తులను 16.07.2026 సాయంత్రం వరకు కార్యాలయంలో సమర్పించాలన్నారు. అందిన టెండర్లను 17.07.2026న సంబంధిత నిబంధనల ప్రకారం తెరవనున్నట్లు వెల్లడించారు. టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 7013032567 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా సూచించారు.

# ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

**హైదరాబాద్, జులై 9 (ఎఎంఎస్) :** ఎల్‌నీనో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రైతాంగం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, నీటి లభ్యతకు అనుగుణమైన ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు. తులు భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న వర్షపాతం అంచనాలు, హెచ్చరికలు, సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని సాగు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. దంతులను నమ్మకుండా అధికార యంత్రాంగం, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చే మార్గదర్శకాలనే అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. క్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎల్‌నీనో పరిస్థితులు, వర్షపాతం, నీటి లభ్యత, వ్యవసాయ కార్యాచరణపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐటీ,



పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్, సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ ఎన్ సి రమేష్ బాబు,వ్యవసాయశాఖా కార్యదర్శి సురేంద్ర మోహన్ లు సమీక్ష లో పాల్గొనగా వీడియో కాన్ఫరెన్స్ ద్వార వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు లు పాల్గొన్నారు. నంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా వారీ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి జిల్లాలో వర్షపాతం, భూగర్భ జలాలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, సాగునీటి లభ్యతను నిరంతరం సమీక్షించి, వాటికి అనుగుణంగానే పంటల ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. క్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, గ్రామసభలు, రైతు వేదికలు, క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాల ద్వారా రైతులకు విస్తృతంగా వివరించాలని సూచించారు. తావరణ శాఖ, వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి శాస్త్రీయ సమాచారాన్ని వేగంగా రైతులకు చేరవేయాలని చెప్పారు. ఏ ప్రాంతంలో ఏ పంట అనుకూలమో శాస్త్రవేత్తల సిఫారసుల ఆధారంగా రైతులకు స్పష్టమైన సలహాలు అందించాలని ఆదేశించారు. జర్వాయర్లలో ఉన్న వాస్తవ నీటి నిల్వలపై రైతులకు పారదర్శక సమాచారం అందించి, నీటి లభ్యతకు అనుగుణంగానే సాగు ప్రణాళికలు రూపొందించుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. హారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వర్షాలు ప్రారంభమైన వెంటనే శ్రీపాద ఎల్లంపల్లి సహా గోదావరి బేసిన్‌లోని ప్రధాన జలాశయాలను సమర్థవంతంగా నింపేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

అవసరమైన విత్తనా లు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉండే లా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవస రం లేదని పేర్కొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎల్‌నీనో సవాళ్లను శాస్త్రీయ ప్రణాళికతో ఎదుర్కొని రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తుందని పునరుద్ఘాటించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి



కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం, సామాజిక భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పించే మహాయజ్ఞమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా (హైదరాబాద్ మినహా) మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే గణనీయ సంఖ్యలో 85 శాతం ఇళ్ల శ్లాబులు పూర్తయ్యాయని, మిగిలిన 15 శాతం ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రెండో విడతలో నియోజకవర్గానికి రెండు వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు , అలాగే క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ చేపట్టిందన్నారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా వెయ్యి నుంచి 1500 ఇళ్లు మంజూరు చేస్తున్నాం. ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ. మూడు, నాలుగవ విడతల్లో కూడా ఇళ్లను మంజూరు చేస్తాం. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా 100 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టడం లేదని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రభుత్వంపై ఎంతటి ఆర్థిక భారం పడినా పేదల ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రతి లబ్ధిదారుడికి నిర్మాణ పురోగతికి అనుగుణంగా విడతల వారీగా ప్రతి సోమవారం పారదర్శకంగా నిధులను విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించే వరకు ప్రభుత్వం తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ బృహత్తరమైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో స్టీల్, సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన స్టీల్, సిమెంట్‌ను తక్కువ ధరకే అందించాలని మంత్రులు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం–పరిశ్రమలు–ప్రజలు కలిసి పనిచేస్తే తెలంగాణలో గుడిసెలు లేని రాష్ట్రం లక్ష్యాన్ని త్వరితగతిన సాధించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి వర్గం సహకారం అందించాలని మంత్రులు పిలుపునిచ్చారు. పేదవాడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయమందిస్తే ప్రభుత్వంతో పాటు పరిశ్రమల యాజమాన్యాలను కూడా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని అన్నారు. పరిశ్రమలు, హౌసింగ్ అధికారులు ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమన్వయం చేసుకొని లబ్దిదారునికి ఏవిధంగా మెటీరియల్ చేరవేయాలన్న దానిపై రూట్ మ్యాప్ తయారు చేయాలని మంత్రులు సూచించారు. సమావేశంలో పరిశ్రమల యాజమాన్యాలతోపాటు హౌసింగ్ సెక్రటరీ వి.పి.గౌతమ్, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణాదిత్య, టీజీఐఐసీ ఎండీ శశాంక పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**హనుమకొండ, జులై 9 (వుదయం ప్రతినిధి) :** డ్రగ్స్ నిర్మూలనను ప్రజా ఉద్యమంగా మార్చడంలో మీడియా కీలక భాగస్వామిగా ఉండాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మత్తు పదార్థాల దుష్పరిణామాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో నిరంతర అవగాహన కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని, ప్రతి గ్రామాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పుకొచ్చారు. గురువారం హనుమకొండలో గవర్నర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మీడియాతో మాట్లాడారు. ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా మీడియా నిర్మాణాత్మక పాత్ర పోషించాలని గవర్నర్ సూచించారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా చైతన్యానికి సంబంధించిన సానుకూల అంశాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా బాధ్యత ఎంతో కీలకమని చెప్పుకొచ్చారు. ప్రజల్లో బాధ్యత, సామాజిక చైతన్యం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంచేందుకు మీడియా నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. త్తు రహిత తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మీడియా సంపూర్ణ సహకారం అందించాలని గవర్నర్ కోరారు.

## వ్యవసాయ రంగానికి పెద్దపీట

**ఖమ్మం, జులై 9 (వుదయం ప్రతినిధి) :** వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ.8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు.

## మూసీ పునరుజ్జీవన పనులు షురు

మొదటి పేజీ తరువాయి

వరకు 9.20 కి.మీ., ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు 11.80 కి.మీ. మేర అభివృద్ధి పనులు కొనసాగనున్నాయి. మొత్తం 21 కి.మీ. ప్రాధాన్య స్ట్రెచ్‌లో రివర్‌ఫ్రంట్ పనులు జరుగనున్నాయి. భూసేకరణ వ్యయం మినహా రూ.7,345.12 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఏడీబీ నుంచి రూ.4,500 కోట్ల రుణాన్ని తీసుకోనుండగా.. మిగతా రూ.2,845.12 కోట్లు హెచ్ఎండిఎ లేదా టిజిఐఐసి నుంచి రుణం తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మూసీ రివర్‌ఫ్రంట్ పనులను ఈపీసీ విధానంలో నిర్వహించనున్నారు. ప్రాజెక్టు పర్యవేక్షణకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ నియామకానికి సర్కార్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని ఎమ్ఆర్‌డీసీఎల్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# వీసా మోసాలకు ఇక చెక్

**న్యూయార్క్, జులై 9 :** హెచ్–1బీ వీసా దుర్వినియోగాలకు పాల్పడే వారిపై అమెరికా చేపట్టిన చర్యలపై అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడారు. అమెరికా ఉద్యోగాలు అమెరికన్లకే దక్కాలని పునరుద్ఘాటించారు. వీసా మోసాలకు పాల్పడే వారిపై అమెరికా కార్మిక శాఖ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించిందని, విచారణ నిమిత్తం కొంతమందికి నోటీసులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. విస్కాన్సిన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో వాన్స్ మాట్లాడుతూ అత్యున్నత ప్రతిభ కలిగిన శాస్త్రవేత్తలు, వైద్యులు, సాంకేతిక నిపుణులు అమెరికాలో పనిచేసేందుకు వీలుగా హెచ్–1బీ వీసాను రూపొందించాం. కానీ, కొన్ని పెద్ద కంపెనీలు, వ్యక్తులు ఈ వీసా విధానాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. తక్కువ వేతనాలతో విదేశీ ఉద్యోగుల ను నియమించుకుని అమెరికా కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారు. పన్ను చెల్లింపుదారుల సొమ్ము కాపాడటంతో పాటు వీసా దుర్వినియోగాన్ని అరికట్టడమే ట్రంప్ ప్రభుత్వ లక్ష్యం. వీసా దుర్వినియోగం చేసేవారిని ఇకపై ఉపేక్షించబోం. అలాంటి వారికి అమెరికాలోకి ప్రవేశం ఉండదు. వీసా వ్యవస్థలో మోసాలను అరికట్టేందుకు కార్మిక శాఖ విస్తృత స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తోంది'' అని స్పష్టం చేశారు. నైపుణ్యం కలిగిన విదేశీయులను అమెరికాలో తాత్కాలికంగా నియమించుకోవడమే హెచ్–1బీ వీసా ప్రధాన ఉద్దేశం. హెచ్–1బీ ఉద్యోగులను నియమించే సంస్థలు అమెరికా కార్మిక శాఖ నుంచి అనుమతి పొందాలి. వారి నియామకం వల్ల అమెరికా ఉద్యోగుల వేతనాలు, ఉద్యోగ పరిస్థితులు దెబ్బతినబోవని ధ్రువీకరించాలి. అమెరికా కాంగ్రెస్ ఏటా 65 వేల హెచ్–1బీ వీసాలను, అమెరికాలో ఉన్నత విద్య పూర్తిచేసిన వారికి అదనంగా 20 వేల వీసాలను అనుమతిస్తుంది. ఏటా జారీ అయ్యే హెచ్–1బీ వీసాల్లో భారతీయులే అధిక వాటా పొందడం గమనార్హం. ప్రస్తుతం అమెరికాలో 7.3 లక్షల మంది హెచ్–1బీ వీసాదారులు, వారి కుటుంబ సభ్యులతో కలిపి 12.8 లక్షల మంది నివసిస్తున్నట్లు తెలుస్తుంది.

## మోడీకి ఘన స్వాగతం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా స్మరించుకున్నారు మోడీ. అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం ఉంటే, మెల్‌బోర్న్‌లో ఐకానిక్ స్టేడియం ఉందని పేర్కొన్నారు. అయితే.. నేడు మార్వెల్ స్టేడియంలో అభిమానుల సందడి నెలకొనడంతో 'ఈ షో హౌస్‌ఫుల్.. బ్లాక్‌బస్టర్' అని మోదీ వ్యాఖ్యానించగా.. అక్కడివారు ఒక్కసారిగా హర్షధ్వానాలతో హోరెత్తించారు. 'భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు మునుపెన్నడూ లేనంత బలంగా ఉన్నాయి. ఈ బంధాన్ని మరింత దృఢంగా తీర్చిదిద్దడంలో ఎన్ఆర్ఐల పాత్ర కీలకం. మెల్‌బోర్న్‌లోని అనేక ప్రాంతాలు ఇప్పుడు 'మినీ ఇండియా'గా గుర్తింపు పొందుతూ, భారతీయ సంస్కృతితో అలలారుతోంది. భారత్ అభివృద్ధిలో మీరంతా భాగస్వామ్యం కావాలి.. 'గ్రో మోర్.. అచీవ్ మోర్' నినాదంతో ముందుకెళ్లాలి' అని మోదీ పేర్కొన్నారు. '5జి రంగంలో భారత్ వేగంగా దూసుకెళ్తోంది. త్వరలో 6జి టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తాం. మేడ్ ఇన్ ఇండియాలో భాగంగా 6జి దిశగా పయనిస్తున్నాం. ఓ లక్ష్యం పూర్తైతే.. మరో సంకల్పంతో ముందుకు సాగాలి. రానున్న కాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవబోతోంది. చంద్రయాన్ ద్వారా చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టాం. స్పేస్‌లోకి గగన్‌యాన్‌ను పంపేందుకూ సిద్ధమవుతున్నాం. భారత్‌లో త్వరలో స్పేస్ స్టేషన్‌ను నిర్మించబోతున్నాం. భారత్ శక్తి, సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఓ ఉదాహరణ' అని మోదీ చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీని విజనరీ నాయకుడిగా అభివర్ణించారు.

ప్రపంచ దేశాలకు ఆయన స్ఫూర్తిగా నిలుస్తున్నారన్న అల్బనీస్.. మోదీ తమకు ఆప్తమిత్రుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ప్రశంసించారు.

# బస్తీ దవాఖానాల తనిఖీలకు ప్రత్యేక అధికారులు

**వర్షాకాల సీజన్ నేపథ్యంలో**

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం**

**మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, జులై 9 (వుదయం ప్రతినిధి) :** హైదరాబాద్ జిల్లా పరిధిలోని 169 బస్తీ దవాఖానల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను ఈనెల 10 వ తేదీన క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తనిఖీలను సమన్వయం చేస్తూ తనతో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా రాబోయే రెండు మూడు రోజుల పాటు ఎంపిక చేసిన ముఖ్యమైన బస్తీ దవాఖానలను స్వయంగా తనిఖీలు చేస్తామని వెల్లడించారు. ర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నివారించేందుకు బస్తీ దవాఖానలను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడమే ఈ ప్రత్యేక పర్యవేక్షణ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. స్తీ దవాఖానల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే మందుల నిల్వలు, ప్రయోగశాల సేవలు, పరిశుభ్రత, అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి లోపాలను వెంటనే సరిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రజలకు అందుబాటులో, నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో బస్తీ దవాఖానలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వర్షాకాలంలో ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రతి బస్తీ దవాఖాన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పనిచేయాలి అని సూచించారు. దరాబాద్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో తమ పరిధిలో ఉన్న బస్తీ దవాఖానలను స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేటర్లు అలాగే ఇతర ప్రజాప్రతినిధులు విధిగా సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులతో సమన్వయం చేయాలని మంత్రి పేర్కొన్నారు. రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, బస్తీ దవాఖానలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు నిరంతరం కొనసాగిస్తుందని హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# గ్రామం నిలదీస్తోంది.. తన హక్కుల కోసం!

**గ్రామ స్వరాజ్యంతోనే పేదలు లేని సమాజం**

**ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తాం**

**శ్రీ రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ**

**అక్టోబర్ 2 నుంచి తెలంగాణలో చారిత్రాత్మక "గ్రామ స్వరాజ్ మహా సంకల్ప బైక్ యాత్ర"**

**ప్రతి పల్లెకు చేరనున్న జై స్వరాజ్ పార్టీ**



**హైదరాబాద్, జులై 9 (వుదయం ప్రతినిధి) :** మహాత్మా గాంధీ కలలుగన్న "గ్రామ స్వరాజ్యం" స్ఫూర్తితో, తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పునర్నిర్మాణానికి నాంది పలికే చారిత్రాత్మక"గ్రామ స్వరాజ్ మహా సంకల్ప బైక్ యాత్ర"ను అక్టోబర్ 2 నుంచి ప్రారంభించనున్నట్లు జై స్వరాజ్ పార్టీ ప్రకటించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ నేతృత్వంలో జరిగే ఈ మహాయాత్ర తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని చేరుకుని ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతుంది. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లడం, గ్రామాలకు నిజమైన స్వయం పాలనను కల్పించడం, ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రతను అందించడం, స్థానిక సంస్థలను బలోపేతం చేయ డం, సామాజిక న్యాయం ఆధారంగా తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశను చూపించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యాలని పార్టీ వెల్లడించింది."గ్రామం బలపడితేనే తెలంగాణ బలపడుతుంది" ఈ సందర్భంగా శ్రీ రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ మాట్లాడు తూ, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అధికార వికేంద్రీకరణ, ప్రజల భాగస్వామ్య పాలన, గ్రామాలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి, స్థానిక సంస్థలకు పూర్తి అధికారాలే నిజమైన ప్రజాస్వామ్యానికి పునాదులని పేర్కొన్నారు. "ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడాలి. ప్రతి గ్రామం స్వయం సమృద్ధిగా ఎదగాలి. ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, గౌరవం, న్యాయం అందాలి. ఇదే గ్రామ స్వరాజ్య ఉద్యమం లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. సమగ్ర సామాజిక సాధికారతకు మహా ఉద్యమం గ్రామ స్వరాజ్ మహా సంకల్ప బైక్ యాత్రలో గ్రామ స్వయం పాలనతో పాటు సమాజంలోని అన్ని వర్గాల సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పార్టీ ప్రకటించింది. యాత్రలో ప్రధానంగా ఈ అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించనున్నారు.గ్రామ సర్పంచ్‌లు, రైతులు, వ్యవసాయ కార్మికులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు, మహిళలు, యువత, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్య విలువలను విశ్వసించే ప్రతి ఒక్కరూ ఈ చారిత్రాత్మక గ్రామ స్వరాజ్ మహా సంకల్ప బైక్ యాత్రలో భాగస్వాములు కావాలని జై స్వరాజ్ పార్టీ పిలుపునిచ్చింది.

## పసివాళ్ల చదువుల్లో

# 'పెద్దల' చేతివాటం!

**నిబంధనలు 'నమిలేశారు'.. టెండర్లు 'ముంచేశారు'!**

**నాలుగు జిల్లాల్లో ఒకే కంపెనీకి రూ.2.48 కోట్ల దోపిడీ బ్లూప్రింట్?**

**నారాయణపేటలో చట్టం.. మిగిలిన చోట్ల 'చుట్టం'!**

**ప్రీ-ప్రైమరీ పాఠశాలల కొనుగోళ్లలో గుట్టుచప్పుడు కాకుండా కోట్ల లావాదేవీలు!**

**గద్వాల జూలై 9 (వుదయం బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రచారం చేసుకుంటున్న పూర్వ ప్రాథమిక (ప్రీ–ప్రైమరీ) పాఠశాలల ఆధునీకరణ పథకం ఉమ్మడి పాలమూరు జిల్లాలో అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తోంది. చిన్నారుల మేధో వికాసం, శారీరక ఎదుగుదలకు అవసరమైన ఆటపాటల సామగ్రి కొనుగోలు వ్యవహారం అవినీతి సుడిగుండంలో చిక్కుకుంది. ఏకంగా రూ.2.48 కోట్ల ప్రభుత్వ ధనాన్ని బహిరంగ టెండర్లు లేకుండా, కనీస పారదర్శకతకు తావులేకుండా ఒకే ఒక ప్రైవేటు సంస్థకు కట్టబెట్టడం విద్యావర్గాల్లో దావానలంలా రేగుతోంది. నిబంధనలను బూడిదలో పోసిన పన్నీరు చేస్తూ, తెరవెనుక జరిగిన ఈ 'పెద్దల' ఒప్పందం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రూల్స్ బుక్ పక్కనబెట్టి.. 'సింగిల్' రూట్‌లో ఆర్డర్లు! ప్రభుత్వ కొనుగోలు నిబంధనల ప్రకారం రూ.5 లక్షల వ్యయం దాటిన ఏ కాంట్రాక్టుకైనా కచ్చితంగా ఇ–టెండర్లు పిలవాలి. కానీ, ఇక్కడ ఒక్కో జిల్లా పరిధిలో రూ.41 లక్షల నుంచి రూ.85 లక్షల దాకా కొనుగోళ్ల విలువ ఉన్నా.. అధికారులు టెండర్ల ఊసే ఎత్తలేదు. ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా పరిధిలోని మహబూబ్‌నగర్ 85 పాఠశాలలు (రూ. 85 లక్షలు) నాగర్‌కర్నూల్ 74 పాఠశాలలు (రూ. 74 లక్షలు) వనపర్తి: 48 పాఠశాలలు (రూ. 48 లక్షలు) జోగులాంబ గద్వాల: 41 పాఠశా లలు (రూ. 41 లక్షలు) మొత్తం 248 పాఠశాలలకు గాను విడుదలైన రూ.2.48 కోట్ల నిధులను సదరు జిల్లాల అధికారులు గుట్టుచప్పుడు కాకుండా సదరు ప్రైవేటు కంపెనీ ఖాతాలో వేసేందుకు రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు సమాచారం.



**ఒకే ఉమ్మడి జిల్లా.. రెండు చట్టాలా?**

ఈ వ్యవహారంలో అధికారుల పక్షపాత వైఖరి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పక్కనే ఉన్న నారాయణపేట జిల్లాలో అధికారులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి బహిరంగ టెండర్లు నిర్వహించి పారదర్శకతను కాపాడుకోగా.. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో మాత్రం ఆ చట్టాన్ని తుంగలో తొక్కారు. పోటీ సంస్థలను రానివ్వకుండా, ఒకే సంస్థకు ఏకపక్షంగా పనులు అప్పగించడం వెనుక ఉన్న ఆ 'అదృశ్య హస్తం' ఎవరిదనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. పసిపిల్లల భవిష్యత్తుతో ఆటలా? నాణ్యత నిల్! పోటీ లేని మార్కెట్లో సదరు ప్రైవేటు సంస్థ సరఫరా చేసే ఆట వస్తువులు, లెర్నింగ్ మెటీరియల్ ఎంతవరకు నాణ్యంగా ఉంటాయనేది పసిపిల్లల తల్లిదండ్రులను కలవరపెడుతోంది. నాసిరకం వస్తువులను అంటగట్టి, ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకే ఈ తరహా 'సింగిల్ టెండర్' డ్రామా ఆడారని విద్యావేత్తలు మండిపడు తున్నారు. విచారణ జరపాల్సిందే.. లేదంటే ఉద్యమమే! చిన్నారి లోకానికి చేరాల్సిన విద్యా సామగ్రిలో ఇంతటి ఘోర ఉల్లంఘ నలు జరుగుతున్నా ఉన్నతాధికారులు కళ్లు మూసుకోవడంపై ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ కుంభకోణంపై తక్షణమే సిట్టింగ్ జడ్జి లేదా ఉన్నతస్థాయి విచారణ కమిటీ వేసి, అవినీతి అధికారు లపై చర్యలు తీసుకోవాలని, అక్రమ కాంట్రాక్టులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారులను వివరణ కోరేందు కు 'ప్రతినిధి' ప్రయత్నించగా, వారు ముఖం చాటేయడం గమనార్హం.



# గ్రేటర్ హైదరాబాద్



## కొత్త పాఠశాల భవన నిర్మాణానికి విన్నపం



రామచంద్రాపురం

డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని ఐదుగుళ్ల పోచమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుని ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, మరమ్మతులు చేపట్టడంతో పాటు నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సమస్యపై ఇప్పటికే సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి వినతిపత్రం అందజేయగా, ఆయన సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు లేఖ అందించడంతో పాటు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో అధికారులకు సహకరించండి

**- ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలి: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్**



**అమీన్‌పూర్ (వుదయం):**
కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు.గురువారం అమీన్‌పూర్ పట్టణ బీజేపీ కన్వీనర్ ఆగ రెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా బోగస్ ఓట్లు, అనర్హ ఓట్ల నమోదును గుర్తించి తొలగించేందుకు అధికారులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు. అదే సమయంలో అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన దరఖాస్తులు పూర్తి చేయించేందుకు బీఎల్ఏ-2 కార్యకర్తలు ముందుండాలని సూచించారు.ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు వివరాలు తెలియజేయడంతో పాటు ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, అమీన్‌పూర్ పట్టణ కన్వీనర్ ఆగరెడ్డి, ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రమేష్ రెడ్డి, శ్రవణ్, గోపి, స్వప్న, మహేష్, కిరణ్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంసి లో రూ.3.40 కోట్ల చెల్లింపులపై ఏసీబీతో సమగ్ర విచారణ జరిపించాలి

**- ప్రజానాయకుడు ఆకుల సతీష్**

**బాచుపల్లి, జూలై 9,(వుదయం ప్రతినిధి ).**



నిజాంపేట్ కార్పొరేషన్ లో డంపింగ్ యార్డు నుంచి చెత్త తరలింపు పనులకు సంబంధించి జేఎంసీ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెల్లించాల్సిన రూ.3.40 కోట్ల చెల్లింపులు, ధీరజ్ కు చెందిన బినామి కంపెనీ (జెఎంసీ కన్స్ట్రక్షన్స్) అక్రమ చెల్లింపుల జరిగినట్లు ఆరోపణలు, అవకతవకలపై విచారణ అనంతరం సిఎంసి కమిషనర్ డీ ఈ ధీరజ్ ను(ఎస్ ఎన్ డి పి ) శేర్లింగంపల్లి సస్పెండ్ చేయడం స్వాగతించదగిన చర్య అని ఆకుల సతీష్ తెలిపారు. ఈ వ్యవహారంలో సహకరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సీ సత్యనారాయణ, చెక్కులు జారీ చేసిన మాజీ కమిషనర్ రామకృష్ణ, ప్రస్తుత డిప్యూటీ కమిషనర్ సాబీర్ అలీ, అకౌంటెంట్ మునీమ్‌లపై కూడా సమగ్ర విచారణ జరిపి అవసరమైతే వారిని సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై 12 062026న సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజా ధనానికి సంబంధించిన అవకతవకల్లో పాల్పడినట్లు ఆరోపణలు ఉన్న అధికారులపై కేవలం శాఖాపరమైన చర్యలకే పరిమితం కాకుండా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తో స్వతంత్ర విచారణ జరిపించాలని కోరారు. ఇలాంటి చర్యలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో అధికారులు అక్రమాలకు పాల్పడకుండా నిరోధించవచ్చని ఆకుల సతీష్ పేర్కొన్నారు.

## ఎస్ఐఅర్ కార్యక్రమాన్ని పరిశీలించిన బి అర్ ఎస్ నాయకులు

**దుండిగల్, జూలై 9,(వుదయం ప్రతినిధి ).**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామ వార్డ్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ఓలను కలిసి కార్యక్రమం అమలుపై వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా తమ ఎస్ ఐ అర్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బి ఎల్ ఓ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన ఓటరికి సర్ ఫారాలు తప్పనిసరిగా అందేలా చూడాలని ఫారం నింపడంలో అవగాహన లేని వారికి బిఎల్ఓ లు ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం చేయాలని సూచించారు. ప్రతి ఓటరు సర్ ఫారాన్ని పూర్తి చేసి బి ఎల్ ఓ అందజేయాలని, లేనిపక్షంలో ఓటు కోల్పోయే అవకాశం ఉందని సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి అర్ ఎస్ నాయకులు పల్నునూరి విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె శేఖర్ ముదిరాజ్, కటకం విరేష్, భౌరంపేట్ సర్ సూపర్వైజర్ గౌతమ్, బి ఎల్ ఓ లలిత బాయి, సరిత, రమ, నీరజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

**: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జూలై 9,(వుదయం ప్రతినిధి ).**

షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పివిప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, రెడ్డి, బట్ట పాలకృష్ణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మదన్ గౌడ్, సదానందం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణ గౌడ్, రాజు, వెంకన్న, నాయకులు కొండకల్ల శ్రీనివాస్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, షేక్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్కీ సంస్థకు కొనసాగుతున్న చెత్త తరలింపు



**జిన్నారం జూలై 9(వుదయం ప్రతినిధి)**

బొల్లారం డివిజన్ పరిధిలోని గాంధీనగర్ డంపింగ్ యార్డులో కొనసాగుతున్న చెత్త తరలింపు ప్రక్రియను అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ గురువారం పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నుంచి వాహనాల్లో చెత్త తరలింపును సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనుకున్న ఒప్పందం ప్రకారం రామ్కీ సంస్థకు చెత్తను తరలించాలన్నారు. స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా తరలింపు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని శానిటేషన్ సిబ్బందిని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ పారిశుధ్య కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.

## ఏబివిపి78వ ఆవిర్భావ దినోత్సవం చేవెళ్లలో ఘనంగా జెండా ఆవిష్కరణ



**చేవెళ్ల,జూలై 09(వుదయం)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబివిపి78వ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపాలిటీలోని గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ...1949జూలై 9న స్థాపించబడిన ఏబివిపి నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగి విద్యార్థి హక్కుల పరిరక్షణ, జాతీయతా భావ వికాసం, నాణ్యమైన విద్య, సమాజ సేవ వంటి అంశాల కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థి సమస్యల పరిష్కారంతో పాటు సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడంలో ఏబివిపి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.దేశ నిర్మాణంలో యువత ముఖ్యమైన పాత్ర పోషించాలని, విద్యార్థులు జాతీయ భావన, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, శ్రీశైలం, మల్లేష్, వివేకానంద, శివ, లోకేష్, యశ్వంత్, కార్తీక్, మణిదీప్, అనిల్, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఐప్యాడ్‌లు అందించిన హరీశ్‌రావు

**- ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల రాష్ట్రానికే ఆదర్శమని ప్రశంసలు**
**- వచ్చే ఏడాది టాప్-50 విద్యార్థులకు ఐప్యాడ్‌లు అందిస్తానని హామీ**

**వుదయం, సిద్దిపేట**



ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతుందని, సిద్దిపేటలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ఇందుకు రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 31 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆయన గురువారం ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తన సొంత ఖర్చులతో ఐప్యాడ్‌లు అందజేశారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు, మరింత ఉన్నత లక్ష్యాలతో చదువుకునేలా ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల తన హృదయానికి అత్యంత దగ్గరైన పాఠశాల అని పేర్కొన్నారు. ఈ పాఠశాల రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రభుత్వ పాఠశాలగా నిలవడానికి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు రాజప్రభాకర్‌రెడ్డి కృషే ప్రధాన కారణమని కొనియాడారు. తెలంగాణలో అత్యధిక విద్యార్థులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఇందిరానగర్ పాఠశాల రెండో స్థానంలో ఉందని, ప్రైవేట్ పాఠశాలలు, గురుకులాలు అధికంగా ఉన్న సిద్దిపేటలోనే జిల్లా పరిషత్ పాఠశాలకు 1,234 మంది విద్యార్థులు ఉండటం విశేషమన్నారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని ఈ పాఠశాల సంపాదించుకుందని, ప్రతి సంవత్సరం అడ్మిషన్ల కోసం భారీగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. అడ్మిషన్లలో ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనల ప్రకారమే సీట్లు కేటాయించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించినట్లు వెల్లడించారు. పాఠశాలలకు మరిన్ని గదులు నిర్మించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈసారి టాప్ మార్కులు సాధించిన 31 మంది విద్యార్థులకు ఐప్యాడ్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది అత్యుత్తమ ప్రతిభ కనబరిచే టాప్50 మంది విద్యార్థులకు ఐప్యాడ్‌లు అందజేస్తానని ప్రకటించారు.ఈ ఐప్యాడ్‌లలో ఇంటర్నెట్ లేదా గేమ్స్ ఉండవని, కేవలం స్టడీ మెటీరియల్, ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించిన సమాచారం, జనరల్ నాలెడ్జ్ మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లు, టీవీలకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుకు అనుకూల వాతావరణం కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు ఇదే నిబద్ధతతో పనిచేస్తూ పాఠశాల ఖ్యాతిని మరింత పెంచాలని హరీశ్‌రావు ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

## జహీరాబాద్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి

**కోహీర్ జూలై 9 (వుదయం ప్రతినిధి)**

జహీరాబాద్ నియోజకవర్గం లో (ESI) ఆసుపత్రి పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలనీ కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ *మంత్రి శ్రీ వివేక్ వెంకట్ స్వామి కి ఈ రోజు వినతి పత్రాన్ని సమర్పించారు.అనేక కర్మాగారాలు మరియు వేలాది మంది కార్మికులతో జహీరాబాద్ ప్రాంతం వేగంగా పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం అక్కడ కేవలం ఒక ఈఎస్ఐ డిస్పెన్సరీ మాత్రమే ఉన్నప్పటికీ, అది పని చేయని స్థితిలో ఉంది. దీనివల్ల కార్మికులు మరియు వారి కుటుంబాలు వైద్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పారిశ్రామిక కార్మికులు, వారి కుటుంబాలు మరియు నియోజకవర్గం, పరిసర ప్రాంతాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా జహీరాబాద్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

## నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుండి మొదటి పంట కు నీటిని విడుదల చేయాలి




**అయిజ జూలై 09(వుదయం కరస్పాండెంట్)**

అయిజ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు గురువారం నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుండి మొదటి పంట (ఖరీఫ్) కు నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, రైతులు మాట్లాడుతూ వర్షాలు లేక మేము వేసిన పంటలు ప్రత్తి, కందులు, మిరపపంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దాదాపు 15,000 ఎకరాల పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని, అంతేగాక ఈ సంవత్సరం వర్షాలు లేనందున నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుండి మొదటి పంట (ఖరీఫ్) కు నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రత్తి పంటలు ఎండిపోవడమే కాకుండా చాలా ఇబ్బందికరంగా మారిందని, కాబట్టి పై విషయాలన్నింటిని పరిశీలించి నాగర్‌దొడ్డి రిజర్వాయర్ నుండి మా గ్రామాలకు ఒక తడికి నీటిని కాలువ ద్వారా వదలాలని కోరారు. కావున సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి మా గ్రామాల రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందించి ఇరిగేషన్ ఎస్ఈతో మాట్లాడి తక్షణమే రైతులకు నీటి వదిలే విషయమై, సమస్య త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈని రైతుల దగ్గరికి వెళ్లి పంటలు ఎండిపోకుండా ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి ఖరీఫ్ పంటకు నీరు విడుదల చేయుటకు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, మాల మల్లికార్జున్, బోయ లక్ష్మన్న, ఉప్పరి బసవరాజు, ఉప్పరి నారాయణ, నరసింహులు, రవింద్ర గౌడు, కే జయరామ్, అంజనేయులు, తదితరులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీకి పటాన్‌చెరులో ఘన స్వాగతం




**పటాన్‌చెరు (వుదయం):**

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టుల మహాసభకు హాజరయ్యేందుకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీకి పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు.ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో పెద్ద ఎత్తున చేరుకున్న విలేకరులు టపాసులు కాల్చి, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో రాష్ట్ర అధ్యక్షుడికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే సంఘం ప్రధాన లక్ష్యమని, మీడియా ప్రతినిధుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. వృత్తి నైపుణ్యంతో పాటు విలేకరుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి జర్నలిస్టు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, శ్రీనివాస్, శ్రీనాథ్, నరసింహ, అభినయ్, చంద్రశేఖర్, ప్రశాంత్ కుమార్, రాజ్ కుమార్‌తో పాటు పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన పెద్ద సంఖ్యలో విలేకరులు పాల్గొన్నారు.

## తిమ్మక్క చెరువుకు సరికొత్త వైభవం..

**- రూ.4.45 కోట్లతో సుందరీకరణ పనులు..**
**- హెచ్ఎండిఏ–సీఎస్ఆర్ నిధులతో బతుకమ్మ ఘాట్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, హరితవనంతో పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దనున్నాం**
**- ప్రజల ఆరోగ్యం.. పర్యావరణ పరిరక్షణే లక్ష్యం..**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు (వుదయం):**



పటాన్చెరు పట్టణానికి మరో ఆణిముత్యంగా తిమ్మక్క చెరువు రూపుదిద్దుకోనుంది. రూ.4.45 కోట్ల వ్యయంతో చేపట్టిన సుందరీకరణ పనులు పూర్తయిన తర్వాత ఈ చెరువు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విహార కేంద్రంగా, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలవనుందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గురువారం ఉదయం వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులతో కలిసి తిమ్మక్క చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యతపై ఆరా తీస్తూ..ప్రతి నిర్మాణం అత్యుత్తమ ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని పరిసరాలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గంలోని చెరువులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా తిమ్మక్క చెరువును అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు.చెరువు అభివృద్ధికి హెచ్ఎండిఏ నుంచి రూ.3.05 కోట్లు, ఏపీఆర్ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.1.40 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే వాకింగ్ ట్రాక్ నిర్మాణం తుది దశకు చేరుకుందని, త్వరలోనే బతుకమ్మ ఘాట్, ఓపెన్ జిమ్, ఆకర్షణీయమైన స్వాగత తోరణాలు, విశ్రాంతి బెంచీలు, చిన్నారుల ఆట స్థలం, అందమైన ల్యాండ్‌స్కేపింగ్, హరిత వనం అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని వివరించారు.అంతే కాకుండా రూ.30 లక్షల వ్యయంతో చెరువు చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు పూర్తయిందని తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత తిమ్మక్క చెరువు ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు విహారానికి వచ్చే వారికి అత్యంత అనువైన ప్రదేశంగా మారుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా సాకి చెరువు, తిమ్మక్క చెరువులను పటాన్చెరు పట్టణానికి శోభాయమానమైన గుర్తింపుగా తీర్చిదిద్ది, ప్రజలు గర్వపడే ప్రజా ఆస్తులుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండిఏ డిఈ రామారావు, ఏపీఆర్ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, రాజు, ధనరాజ్ గౌడ్, బోజయ్య, షకీల్, పట్టణ పుర ప్రముఖులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అగ్రగామి పారిశ్రామిక రాష్ట్రం తెలంగాణ

**రంగారెడ్డి జిల్లా.**

తెలంగాణను దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్‌లో ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ ఏర్పాటు చేసిన అత్యాధునిక సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం యూనిట్‌లోని వివిధ ఉత్పత్తి విభాగాలను పరిశీలించి తయారీ ప్రక్రియను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణను దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. "తెలంగాణ రైజింగ్-2047" విజన్‌తో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పునరుత్పాదక ఇంధన రంగానికి డిమాండ్ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం, నూతన ఇంధన విధానం, ఓపెన్ యాక్సెస్ విధానం, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, సబ్సిడీల అమలు ద్వారా మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని మంత్రి వెల్లడించారు.


**డాక్యుమెంటు పోయింది**

కట్ల కమలాకర్ తండ్రి చంద్రయ్య గ్రామం తుమ్మలబావిగూడెం మునిపంపుల మండలం రామన్నపేట జిల్లా యాదాద్రి భువనగిరి నా పేరు కట్ల కమలాకర్ తండ్రి చంద్రయ్య కు సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్ తో0130050459 ఖాతా నెంబర్ 1019 మరియు దానికి సంబంధించిన పట్టా పాస్ బుక్కు మునిపంపుల గ్రామపంచాయతీ వద్ద బైక్ పై పోతుండగా పోయినాయి దొరికిన వారు సంప్రదించవలసిన నెంబరు 9885193627

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B NAGAR**
**O.S. No.488 of 2026**

***Between:***
1. Smt. B. Nirmala
2. Smt. G.B.V.S. Aishwarya
3. Sri. G.B.V. Sai Krishna

**.... Plaintiffs**

**AND**

1) The Tahsildar, Saroonagar Mandal, Ranga Reddy District,
2) All Concerned

**.... Defendants**

To
All Concerned
Please take notice that the above named Plaintiffs have filed the above said O.S. No.488 of 2026 against the Defendants for declaring the Plaintiffs as legal heirs of Late Shri G.K. Banu Moorthy who died on 03.11.2016. If any person(s) having any objection or claim in respect of the above said Suit Claim may appear before the Hon'ble Court on 27.07.2026 at 10:30 A.M by person or through an Advocate on the above mentioned date and time failing which the matter will be decided according to the law.

***(BY ORDER OF THE COURT)***
Sd/-
**M. AMARENDER REDDY**
**K. GURUNATHAM**
**K. ARAVIND REDDY**
**ADVOCATE**
**COUNSEL FOR PLAINTIFFS**
**Ph.No.9246507449**



“ అమెరికా ఉద్యోగాలు అమెరికన్లకే దక్కాలి. వీసా మోసాలకు పాల్పడే వారిపై అమెరికా కార్మిక శాఖ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది. విచారణ నిమిత్తం కొంతమందికి నోటీసులు కూడా జారీ చేసినం. అత్యున్నత ప్రతిభ కలిగిన శాస్త్రవేత్తలు, వైద్యులు, సాంకేతిక నిపుణులు అమెరికాలో పనిచేసేందుకు వీలుగా హెచ్-1బీ వీసాను రూపొందించాం. కొన్ని పెద్ద కంపెనీలు, వ్యక్తులు ఈ వీసా విధానాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. తక్కువ వేతనాలతో విదేశీ ఉద్యోగుల ను నియమించుకుని అమెరికా కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారు. పన్ను చెల్లింపుదారుల సొమ్ము కాపాడటంతో పాటు వీసా దుర్వినియోగాన్ని అరికట్టడమే ట్రంప్ ప్రభుత్వ లక్ష్యం. వీసా దుర్వినియోగం చేసేవారిని ఇకపై ఉపేక్షించబోం. అలాంటి వారికి అమెరికాలోకి ప్రవేశం ఉండదు. వీసా వ్యవస్థ లో మోసాలను అరికట్టేందుకు కార్మిక శాఖ విస్తృత స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తోంది.

* *

\- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ”

## వేమన పద్యం

**ఉత్తముని కడుపున నోగు జన్మించిన**
**వాడె చెరచు వాని వంశమెల్ల**
**జెరకు వెన్నుపుట్టి చెరపదా తీపెల్ల**
**విశ్వదాభిరామ వినురవేమ**



# ఆన్‌లైన్‌లో మహిళల భద్రత

ఏఐ సాంకేతికతను అడ్డం పెట్టుకుని కీచకులు ఆన్‌లైన్‌లో పేట్రేగిపోతున్నారు. ఐరాస అధ్యయనం ప్రకారం 33 శాతం స్త్రీలు డిజిటల్ హింసను ఎదుర్కొంటున్నారు. కులం, వర్గం, వృత్తి, వైకల్యం... లాంటి వాటిని బట్టి ఈ వేధింపుల తీవ్రత పెరగడం గమనార్హం.డిజిటల్ హింస అనేది ఒక కామెంట్‌గానో, ఇన్‌బాక్స్ మెసేజ్‌లతోనో చిన్నగానే మొదలవుతుంది. అక్కడే దానికి గట్టిగా చెక్ పెట్టకపోతే అదే వెంటాడి, వేధించే పెనుముప్పుగా పరిణమిస్తుంది.

ప్రముఖంగా ఇటీవల ఒక కాలేజీ విద్యార్థిని ఫొటోలు వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అయ్యాయి. మొదట అవి సాధారణ సెల్ఫీలు అని అనుకున్నారు. కానీ దగ్గరగా చూస్తే—ఆమె ముఖాన్ని వేరే వ్యక్తి శరీరానికి జతచేసి, అభ్యంతరకరమైన వీడియోగా మార్చినట్లు తెలిసింది. అది ఏఐ సాయంతో చేసిన డీప్‌ఫేక్ అని తేలింది.ఆ వీడియో చూసినవాళ్లలో చాలామంది, "ఇంత క్లియర్‌గా ఉంటే నిజమే అయి ఉంటుంది" అని నమ్మారు. ఎవ్వరూ ఆమె అనుమతి ఉందా? ఆమె జీవితం మీద ప్రభావం ఏమిటి? అని ఆలోచించలేదు. ఫలితంగా ఆ వీడియో విస్తృతంగా షేర్ అయ్యింది. ఆ అమ్మాయి మానసికంగా తీవ్ర ఒత్తిడికి లోనైంది. కుటుంబానికి పరువు పోతుందనే భయంతో కొన్ని రోజులు బయటకు రావడానికే భయపడింది. చివరికి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితులు పట్టుబడ్డారు. కానీ అప్పటికే జరిగిన నష్టం తిరిగిరానిది.ఈ సంఘటన మరోసారి చెప్పేదేంటంటే—డిజిటల్ ప్రపంచంలో ఒక క్లిక్ కూడా ఎవరి జీవితాన్నైనా నాశనం చేసే శక్తి కలిగి ఉందని. డిజిటల్ హింసను తేలికగా తీసుకోవడం సమాజానికి అత్యంత ప్రమాదకరమైన విషయం.




**డిజిటల్ హింస... ఎన్నో రూపాలు**

గృహహింసనే ఇప్పటికీ సీరియస్‌గా తీసుకోని పురుషాధిక్య సమాజం మనది. ఇక డిజిటల్ వయొలెన్స్ తీవ్రతను అర్థం చేసుకుంటుందని ఆశించడం అత్యాశే. ఆ మాటే చెబుతోంది ఇటీవల వెలువడిన ఒక అధ్యయనం.'ఎక్స్‌పీరియన్సింగ్ టెక్నాలజీ ఫెసిలిటేటెడ్ జెండర్-బేస్డ్ వయొలెన్స్ ఇన్ ఇండియా' అన్న ఆ నివేదికలో అధ్యయన వివరాలతో పాటు బాధితులు, నిపుణుల ఇంటర్వ్యూలు కూడా ఉన్నాయి. వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల నుంచి తస్కరించి వాటితో డీప్‌ఫేక్‌లు సృష్టించడం, ఇతరుల వ్యక్తిగత సమాచారాన్ని బహిరంగ వేదికలపై, అశ్లీల వెబ్‌సైట్లలో పంచుకోవడం, ఒకరిని లక్ష్యంగా చేసుకుని వేర్వేరు వేదికలపై వెంటాడి వేధించడం, ఫేక్ ఐడెంటిటీలతో లైంగిక వేధింపులకు పాల్పడటం, స్త్రీలపట్ల ద్వేషాన్నీ, స్త్రీవాదం పట్ల వ్యతిరేకతనీ ప్రచారం చేయడం (మ్యానోస్ఫియర్, ఇన్సెల్స్)... ఇవన్నీ డిజిటల్ వయొలెన్స్ రూపాలే.

ఏఐ సాంకేతికతను అడ్డం పెట్టుకుని కీచకులు ఆన్‌లైన్‌లో పేట్రేగిపోతున్నారు. ఐరాస అధ్యయనం ప్రకారం 33 శాతం స్త్రీలు డిజిటల్ హింసను ఎదుర్కొంటున్నారు. కులం, వర్గం, వృత్తి, వైకల్యం... లాంటి వాటిని బట్టి ఈ వేధింపుల తీవ్రత పెరగడం గమనార్హం.డిజిటల్ హింస అనేది ఒక కామెంట్‌గానో, ఇన్‌బాక్స్ మెసేజ్‌లతోనో చిన్నగానే మొదలవుతుంది. అక్కడే దానికి గట్టిగా చెక్ పెట్టకపోతే అదే వెంటాడి, వేధించే పెనుముప్పుగా పరిణమిస్తుంది. ఆన్‌లైన్ వేధింపులు వికృతరూపం దాలుస్తున్నాయనడానికి నిదర్శనం—'సైబర్ బుల్లీసైడ్' (Cyberbullicide – సైబర్ బులీయింగ్ కారణంగా చోటుచేసుకుంటున్న ఆత్మహత్యలు). ఈ వేధింపులు బాధితుల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక, ఉద్యోగ జీవితాలపై తీవ్ర ప్రభావం చూపడమే కాదు; భౌతిక, మానసిక ఆరోగ్యాలను హరిస్తున్నాయి. కుంగుబాటుకు లోనై ఆత్మహత్యకు పాల్పడేలా చేస్తున్నాయి.సైబర్ బులీయింగ్ బాధితుల్లో ఆత్మహత్యల ఆలోచనలు 11.5 శాతం, ఆత్మహత్యా యత్నాలు 8.7 శాతం ఎక్కువని ఓ అధ్యయనం చెబుతోంది.ఫిర్యాదు చేయడమంటే మరోసారి జరిగిందంతా తలచుకుని బాధపడటమేనని, అంతా విని తమనే తప్పుపడుతున్నారని బాధితులు వాపోతున్నారు. ఒకసారి ఆన్‌లైన్‌లోకి ఏదైనా వెళ్తే దాన్ని పూర్తిగా తొలగించడం దాదాపు అసాధ్యం.

*ప్రస్తుతం ఉన్న ఐటీ రూల్స్ ప్రకారం న్యాయవిరుద్ధమైన కంటెంట్‌ను ఫిర్యాదు చేసిన 36 గంటల్లోపల తొలగించాలి. కానీ అందుకు బాధితులతో పాటు పోలీసులు కూడా పోరాటం చేయాల్సి వస్తోంది.ఏఐ టూల్స్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత టెక్నాలజీ సంస్థలదే. అవి స్పందించకపోగా తాత్సారం చేస్తున్నాయని, దాంతో తప్పనిసరిగా చట్టపరంగా వెళ్లాల్సి వస్తోందని, అదేమో ఎక్కువ సమయం తీసుకుంటోందని నివేదిక చెబుతోంది.భారతీయ సైబర్ చట్టాల్లోని ఖాళీలనూ ఎత్తిచూపుతోంది నివేదిక. ప్రస్తుతం ఈ కేసులన్నీ ఐటీ యాక్ట్‌లోని సెక్షన్లు 66C, 66D, 66E, 67, 67A, 67B, అలాగే భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల ఆధారంగా నమోదవుతున్నాయి.*

**పేట్రేగిపోతున్న పోకిరీలు..** ఆధునిక మనిషి అస్తిత్వానికి చిరునామాగా మారింది ఆన్‌లైన్ యాక్టివిటీ. టీనేజర్ల నుంచి సీనియర్ సిటిజెన్ల వరకు అందరూ స్వేచ్ఛగా ఉపయోగించుకుంటున్న సామాజిక మాధ్యమాలు మహిళలకు మాత్రం పీడకలగా మారుతున్నాయి.వారిని వెంటాడి, వేధించి, జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. సైబర్ బులీయింగ్, ప్రైవసీని హరిస్తూ, ప్రాణహానిని ప్రేరేపిస్తూ తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోంది.

ప్రస్తుతం ఉన్న ఐటీ రూల్స్ ప్రకారం న్యాయవిరుద్ధమైన కంటెంట్‌ను ఫిర్యాదు చేసిన 36 గంటల్లోపల తొలగించాలి. కానీ అందుకు బాధితులతో పాటు పోలీసులు కూడా పోరాటం చేయాల్సి వస్తోంది.ఏఐ టూల్స్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత టెక్నాలజీ సంస్థలదే. అవి స్పందించకపోగా తాత్సారం చేస్తున్నాయని, దాంతో తప్పనిసరిగా చట్టపరంగా వెళ్లాల్సి వస్తోందని, అదేమో ఎక్కువ సమయం తీసుకుంటోందని నివేదిక చెబుతోంది.భారతీయ సైబర్ చట్టాల్లోని ఖాళీలనూ ఎత్తిచూపుతోంది నివేదిక. ప్రస్తుతం ఈ కేసులన్నీ ఐటీ యాక్ట్‌లోని సెక్షన్లు 66C, 66D, 66E, 67, 67A, 67B, అలాగే భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల ఆధారంగా నమోదవుతున్నాయి.

**తప్పు మీది కాదు...** డిజిటల్ వేధింపులను ఎదుర్కొనే వారికి, లేదా అది చూసినవారికి వెంటనే ఎలా స్పందించాలో తెలియదు. అయితే ప్రతి ఒక్కరూ ముందుగా అది తమ తప్పు కాదన్నది గుర్తుపెట్టుకోవాలి. వెంటనే బ్లాక్ చేసి రిపోర్ట్ చేయాలి. సాధ్యమైన చోటల్లా ఆ కాంటాక్ట్‌ను తొలగించాలి. అలాగే 'StopNCII.org' సాయంతో ఆయా చిత్రాలను, వీడియోలను ఆన్‌లైన్ నుంచి తొలగించే ప్రయత్నం చేయవచ్చు.తొలగించే ముందే స్క్రీన్‌షాట్లు, లింకులు, టైమ్‌స్టాంప్‌ల రూపంలో సాక్ష్యాలను భద్రపరచుకోవాలి. ఒక్కరే లోలోన ఆందోళన చెందకుండా నమ్మకస్తులతో పంచుకోవాలి.ఆన్‌లైన్, సోషల్ మీడియా తదితర ఖాతాలన్నింటికీ టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ పెట్టుకోవాలి. డిజిటల్ అబ్యూజ్ మన కళ్ల ముందు మరొకరికి జరుగుతున్నా మౌనంగా ఉండకూడదు. బాధితులతో పాటు పక్కవారు కూడా ఎదురు తిరిగినప్పుడు సంఘటనలు తగ్గుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.దేశవ్యాప్త హెల్ప్‌లైన్ (181), నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, మిషన్ శక్తి లాంటివి ఈ విషయంలో బాధితులకు అండగా నిలుస్తున్నాయి. లీగల్ నోటీసులు పంపడం కూడా కొంతవరకు ఉపయోగపడుతుంది. బాధితులు కోరుకునేది... సత్వర స్పందన, సానుభూతితో సమస్యను వినడం, వారి భద్రతను, గౌరవాన్ని కాపాడే పరిష్కారం.కాబట్టి వేధింపులపై ఫిర్యాదులు వచ్చినప్పుడు పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలి. ఆ భయం ఉంటేనే ఆన్‌లైన్ పోకిరీలు జడుస్తారు. మహిళలు గౌరవంగా, సురక్షితంగా, సంతోషంగా జీవించే హక్కును కాలరాస్తున్న డిజిటల్ హింసను కట్టడి చేయడానికి ప్రభుత్వాలు గట్టి సంకల్పంతో ముందుకు రావాలి.

**— హరిప్రసాద్ దూపాటి**

# వితంతువుల పట్ల వివక్ష తగునా ?

వితంతువులకు తమ పిల్లల్ని పెంచే గురుతర బాధ్యతలు ఉంటాయని, కుటుంబానికి పెద్దగా నిలబడి తన సత్తాను చాటుకోవాలని ప్రోత్సహించడం మన కనీస కర్తవ్యం. సామాజిక అవగాహన, ఆర్థిక స్వావలంభన, సామాజిక మద్దత్తులను కల్పిస్తూ వితంతువులను దేశాభివృద్ధిలో భాగం చేద్దాం, ఆమె నుదుట ధైర్యమనే బొట్టుపెట్టి ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకుందాం.

## నుదుట ధైర్యమనే బొట్టుపెట్టి ముందుకు పంపుదాం



అత్యాధునిక ఏఐ యుగంలో కూడా వితంతువుల పట్ల అమానవీయ వివక్ష కొనసాగుతోంది. వితంతువులు కూడా సాధారణ మానవులే అని, విధి విధించిన శాపంగా వారు తమ భర్తను కోల్పోయి, దుఃఖసీగరం మునిగినప్పటికీ, వారు చేసిన తప్పు ఏమీ లేదని తెలిసినా, ఈ పౌర సమాజం వితంతువును రెండవ శ్రేణి మహిళగా చూడడం, అడుగడుగునా ఆమెను అవమానపరచడం చూస్తున్నాం, నిశ్శబ్దంగా మన పని మనం చేస్తూ పోతున్నాం. మన ఇంట్లో వితంతువు ఉన్నట్లయితే, దురదృష్టవశాత్తు మన అమ్మే అయినా, మనం తనకు తగు ప్రాధాన్యం ఇవ్వకుండా, సంఘ బహిష్కరణ చేసినట్లుగా, పలు శుభకార్యాల్లో తెర వెనుక ఉండమని అవమానపరుస్తూ, నిత్యం తమను సాంప్రదాయాలు లేదా మూఢ విశ్వాసాల పేరున వెధిస్తూనే ఉన్నాం. తన అర్థ భాగమైన జీవిత భాగస్వామిని కోల్పోయి అనంత దుఃఖంలో ఉన్న మహిళను మన ఆచార సాంప్రదాయాలు మరింత వేధించడం, అమానవీయంగా చూడడం జరుగుతుంది. వితంతువుల సమస్యలను గుర్తించడం, పరిష్కారాలు చూపడం, ఆ అభాగ్యుల మానవ హక్కులను పరిరక్షించడం వంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఏటా 23 జూన్ రోజున “అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం (ఇంటర్నేషనల్ విడో డే)” పాటించడం ఆనవాయితీగా మారింది. 2026 అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం ఇతివృత్తాలుగా పౌర వ్యవస్థను బలోపేతం చేస్తూ వితంతువుల మానవ హక్కులను సంరక్షించడం నిరంతరం కొనసాగాలి. వితంతువుల సామాజిక గౌరవం, న్యాయం, విద్య, ఆర్థిక భద్రత కల్పించడం మన కనీస కర్తవ్యం అని భావించాలి. దాతృత్వ పరిధులను దాటి వితంతువులకు సహకార సంఘాల ద్వారా ఆర్థిక చేయూత ఇవ్వడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. జనన మరణాలు ప్రకృతి నియమాలని కళ్లు తెరిచి భర్తలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మునిగిపోయిన వితంతువులను ప్రత్యేకంగా గౌరవించకపోయినా వారితో కూడిన సమ్మిళిత జీవన విధానాన్ని మనం పాటించాలి.

*ప్రపంచవ్యాప్తంగా దాదాపు 285 మిలియన్ల వితంతువులు ఉండగా అందులో 1.36 మిలియన్ల బాల్య వితంతువులు ఉన్నారు. నాడు సతీసహగమనం ఓ భయంకర దురాచారం. వైధవ్యం పొందిన దురదృష్టవంతుల్లో అధిక శాతం పేదలు ఉన్నట్లు అంచనా. అధిక సంఖ్యలో వితంతువులు ఆర్థిక సమస్యలు, సామాజిన నిరాదరణలు, అర్థరహిత వివక్షలు, విద్యకు దూరం చేయడం, ఆస్తి హక్కును కల్పించకపోవడం, ఆరోగ్య భద్రత లేకపోవడం, భూమిలో హక్కును లాగేసుకోవడం, శుభకార్యాల్లో నిషేధించడం, తెల్ల చీరలు మాత్రమే కట్టమని నిబంధనలు పెట్టడం, బొట్టు కాటును లాక్కోవడం, చేతి గాజులను నిషేధించడం, దుర్వినియోగాలు ఎదుర్కోవడం, అనువంశిక హక్కులను కల్పించకపోవడం, ఎవరినీ దీవించే హక్కును హరించివేయడం లాంటి అమానవీయ దురాచారాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి.*

**వితంతువుల పట్ల ప్రపంచ స్థాయిలో వివక్ష**

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 285 మిలియన్ల వితంతువులు ఉండగా అందులో 1.36 మిలియన్ల బాల్య వితంతువులు ఉన్నారు. నాడు సతీసహగమనం ఓ భయంకర దురాచారం. వైధవ్యం పొందిన దురదృష్టవంతుల్లో అధిక శాతం పేదలు ఉన్నట్లు అంచనా. అధిక సంఖ్యలో వితంతువులు ఆర్థిక సమస్యలు, సామాజిన నిరాదరణలు, అర్థరహిత వివక్షలు, విద్యకు దూరం చేయడం, ఆస్తి హక్కును కల్పించకపోవడం, ఆరోగ్య భద్రత లేకపోవడం, భూమిలో హక్కును లాగేసుకోవడం, శుభకార్యాల్లో నిషేధించడం, తెల్ల చీరలు మాత్రమే కట్టమని నిబంధనలు పెట్టడం, బొట్టు కాటును లాక్కోవడం, చేతి గాజులను నిషేధించడం, దుర్వినియోగాలు ఎదుర్కోవడం, అనువంశిక హక్కులను కల్పించకపోవడం, ఎవరినీ దీవించే హక్కును హరించివేయడం లాంటి అమానవీయ దురాచారాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

**భారతంలో వితంతువుల పట్ల తీవ్ర వివక్ష:**

నాడు చిన్నతనంలోనే పెళ్ళి పీటలెక్కించి, ముక్కుపచ్చలారని వయసులోనే వితంతువులుగా మిగిలిన కథల వెతలు ఎన్నో. మూఢాచార విషవలయంలో చిక్కి విలవిల్లాడుతున్న వితంతువులది ఒడువని దుఃఖం, తీరని వైధవ్య భారం. భారత్‌లో అత్యధికంగా పాండిచ్చేరీ, పశ్చిమ బెంగాల్, ఏపీ రాష్ట్రాల్లో ఉండగా అత్యల్పంగా నాగాలాండ్, సిక్కింలలో ఉన్నారు. భారత వితంతువుల పట్ల సాంఘీక, ఆర్థిక, మానసిక వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. వితంతువుల పట్ల కొన్ని కఠిన నియమనిబంధనలు విధిస్తూ, వితంతువుల జీవితాల్లో కారు చీకట్లు కమ్మడం జరుగుతోంది. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడానికే కాకుండా పునర్వివాహం చేసుకోవడానికి సమాజం ఒప్పుకోవడం లేదు. వితంతువులు అపవిత్రులు, పౌర సమాజంలో అవమానాలు ఎదుర్కోవడం, దురదృష్టవంతులని ముద్ర వేసింది. వారసత్వ హక్కులను కాలరాస్తూ, తెర వెనుక నిలబడమని శాసిస్తున్నది నేటి అమానవీయ ఆధునిక సమాజం. బొట్టును చెరిపేయడం, తాళిని తెంపేయడం, తాళి మట్టెలను త్యాగం చేయడం, సిగలో పూదండలను నిషేధించడం, నలుగురితో తిరగకుండా నిర్బంధించడం, అందంగా కనబడడాన్ని ఓర్వకపోవడం, పసుపును నిషేధించడం, కొత్త దుస్తులు ధరించ నివ్వకపోవడం, పండుగలకు దూరంగా పెట్టడం, ఆహార ఆంక్షలు విధించడం, చీదరించుకోవడం, వెట్టిచాకిరీ చేయించుకోవడం, కొన్ని వేళల్లో కేశాలను తొలగించడం, చీకటి గదిలో మగ్గిపొమ్మనడం, చేతి గాజుల్ని పగులగొట్టడం, దీవెనలు ఇవ్వవద్దంటూ శాసించడం లాంటి పలు అశాస్త్రీయ కట్టుబాట్లు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

**రాజారామ్ మోహన్ రాయ్,**
**కందుకూరి వీరేశలింగం వారసులం కాలేమా !**

వితంతువులకు తమ పిల్లల్ని పెంచే గురుతర బాధ్యతలు ఉంటాయని, కుటుంబానికి పెద్దగా నిలబడి తన సత్తాను చాటుకోవాలని ప్రోత్సహించడం మన కనీస కర్తవ్యం. సామాజిక అవగాహన, ఆర్థిక స్వావలంభన, సామాజిక మద్దత్తులను కల్పిస్తూ వితంతువులను దేశాభివృద్ధిలో భాగం చేద్దాం, ఆమె నుదుట ధైర్యమనే బొట్టుపెట్టి ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకుందాం. మనందరం రాజారామ్ మోహన్‌రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి వారసులమని రుజువు చేసుకోవడానికి వితంతువు పక్షపాతులుగా వారి జీవితాల్లో వెలుగుల్ని నింపుదాం, ఓ మహాద్భుత మహిళలుగా తీర్చిదిద్దుదాం. వైధవ్యం ఓ శాపమని, వితంతువుల జీవితాలు నరక ద్వారాలనే నాటి భావనలను చెరిపేసి, విధవలను కూడా సాటి మహిళలుగా చూసుకుందాం, వారి ముఖాల్లో చిరునవ్వుల సింధూరాన్ని అలంకరిద్దాం. వైవిధ్యం పొందిన మహిళకు మేమున్నామనే భరోసా కల్పించడం మన కర్తవ్యం. వితంతువులు ధైర్యాన్ని కూడగట్టుకొని చాదస్తపు దురాచారాలను దూగడపడుతూ, పురుషాధిక్య సమాజంపై ధిక్కార స్వరం వినిపించాలి, అవసరమైతే అపర భద్రకాళులు కావాలి.



బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## దేశంలో తొలి మహిళా న్యాయమూర్తి అమరేశ్వరి

సమాజంలో స్త్రీలకు సరైన గౌరవం, మర్యాద లభించని రోజుల్లో కొందరు మహిళలు, ముందుకు వచ్చి, పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుని, స్వయం కృషితో వివిధ రంగాల్లో తమ సత్తా చాటుకుని గుర్తింపు పొంది, సాటి మహిళలకు ఆదర్శంగా నిలిచారు. పురుషులకు తాము ఏమాత్రం తీసిపోమని ఆరోజుల్లోనే నిరూపించారు. తాము తలచుకుంటే ఏమైనా సాధించ గలమని మహిళలు ముందుకు సాగారు. అలాంటి వారిలో జస్టిస్ అమరేశ్వరి ఒకరు. ఒక సాధారణ వ్యవసాయం కుటుంబంలో జన్మించిన ఆమె.. దేశంలో న్యాయమూర్తిగా పనిచేసిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. పట్టుదల ఉంటే లక్ష్యాన్ని చేరుకోవడంలో పేదరికం, వివాహం, ఇతర అంశాలు ఏమాత్రం అడ్డురాదని నిరూపించిన ఆమె.. సాటి మహిళల్లో ఏమైనా సాధించగలమన్న చైతన్యాన్ని నింపారు.



జస్టిస్ కె. అమరేశ్వరి (కోనమనేని అమరేశ్వరి) భారత దేశంలో తొలి మహిళా న్యాయమూర్తిగా చరిత్ర పుటలకెక్కారు.గుంటూరు జిల్లా అప్పికట్ల గ్రామములో ఒక వ్యవసాయ కుటుంబములో 1928, జులై 10 వ తేదీన జన్మించారు. 14వ ఏటనే పెళ్ళి జరిగినా భర్త ప్రోత్సాహముతో చదువు సాగించారు.ఆమె 1949 లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి పొలిటిక్స్అండ్ హిస్టరీలో ఎంఏ డిగ్రీని పొంది, అదే విశ్వ విద్యాలయం నుండి బిఎల్, డిగ్రీని కూడా తీసుకున్నారు. డి.మునికన్నయ్య ఛాంబర్స్‌లో ఆమె అప్రెంటిస్‌షిప్ చేశారు. 1952 సంవత్సరంలో మద్రాస్ హైకోర్టు న్యాయవాదిగా చేరారు. గుంటూరుకు, తరువాత హైదరాబాద్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మారగా ఆమె అదే వృత్తిలో కొనసాగారు. 1960-61 మధ్య కాలంలో బార్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. అక్టోబర్, 1974 లో అదనపు ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుండి 14-2-1977 వరకు రెండేళ్లపాటు అదనపు న్యాయమూర్తిగా పని చేశారు. భారత మహిళా న్యాయవాదుల సంఘమునకు ఉపాధ్యక్షులుగా, 1975-76 మధ్యకాలంలో హైకోర్టు న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులుగా విధులు నిర్వర్తించారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏర్పాటు కాగా, ఉమ్మడి హైకోర్టు తొలి మహిళా న్యాయ మూర్తిగా జస్టిస్ అమరేశ్వరి 29-4-1978 న శాశ్వత న్యాయ మూర్తిగా నియమితులయ్యారు.దేశములోనే తొలి మహిళా న్యాయమూర్తిగా పేరొందారు. పదమూడున్నర సంవత్సరాలు న్యాయమూర్తిగా పనిచేసి 1990 సంలో సీనియర్ గా పదోన్నతి పొంది పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ నుంచి గత 13 సంవత్సరాలుగా సుప్రీంకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు.న్యాయ వ్యవస్థలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సాధించిన మహిళ జస్టిస్ కొనమనేని అమరేశ్వరి, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను అమరేశ్వరి సమర్థించారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు చట్ట పరమైన పరిణామాలు' అన్న అంశంపై నిర్వహించిన ఒక సెమినార్లో ఆమె తన అభిప్రాయాన్ని ముక్కు సూటిగా వెల్లడించారు. ప్రభుత్వం నుంచి రాయితీలు అందుకుంటున్న ప్రైవేటు సంస్థలు సిబ్బంది నియామకంలో రిజర్వేషన్లను అమలు చేయాలని గట్టిగా వాదించారు. మహిళలకు మార్గదర్శకురాలై, న్యాయ వ్యవస్థలో ప్రత్యేక గుర్తింపు పొందిన జస్టిస్ అమరేశ్వరి 2009, జులై 25 న కొత్త ఢిల్లీలో మరణించారు.



# భవిష్యత్తు అంతరిక్ష యాత్రలకు దీపస్తంభం అపోలో 10 ప్రయోగం

1969 మే 26 కేవలం ఒక తేదీ కాదు, అది మానవ చరిత్రలో ఒక సువర్ణ క్షణం. మానవ చరిత్రకు కొత్త ఊపిరి పోసిన అపోలో 10 వ్యోమనౌక, ఆకాశాన్ని దాటి చంద్రుని సన్నివేశానికి చేరి, భూమిని తిరిగి చేరిన గొప్ప సన్నివేశం. అది కేవలం ఒక అంతరిక్ష యాత్ర కాదు – అది ఒక కల, ఒక ఆశ, ఒక సాహస గాథ. మే 18న అమెరికా ఫ్లోరిడాలోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి ఆకాశాన్ని చీల్చుకుంటూ సాటర్న్ V రాకెట్ ప్రయాణం మొదలు పెట్టింది. ఆ రాకెట్‌లోని కమాండ్ మాడ్యూల్‌కి “చార్లి బ్రౌన్” అని, లూనార్ మాడ్యూల్‌కి “స్నూపీ” అని పేర్లు పెట్టారు – ఇవి చిలిపి శబ్దాల వెనుక ఒక అపారమైన సాంకేతిక విజ్ఞానం దాగుంది. థామస్ స్టాఫర్డ్, జాన్ యంగ్, యూజీన్ సెర్నన్ అనే ముగ్గురు వ్యోమగాములు ఆకాశంలో కొత్త చరిత్ర రాసేందుకు బయలుదేరారు. చంద్రుని చుట్టూ వలయమై తిరిగే కక్ష్యలోకి చేరాక, స్నూపీ కమాండ్ మాడ్యూల్ నుండి విడిపోయి చంద్రుని ఉపరితలానికి కేవలం 15.6 కిలోమీటర్ల దూరంలోకి దిగి వచ్చింది. ఆ దృశ్యం – తెల్లటి ధూళితో ముదురిన చంద్ర ఉపరితలం కింద వింతల సౌందర్యం, ఆపై నీలాకాశపు కిరణాల మధ్య తిరుగుతున్న స్నూపీ – అది కేవలం ఒక సాంకేతిక ప్రక్రియ కాదు, అది మానవ స్వప్నాలకు దారిచెప్పిన క్షణం. స్నూపీ ద్వారా చంద్రుని భూభాగాలను పరిశీలించడం, భవిష్యత్తులో మనిషి అడుగును నిలిపే స్థలాన్ని అంచనా వేయడం మాత్రమే కాక, అంతరిక్షంలో మనిషి ఆత్మ విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. జాన్ యంగ్ చార్లి బ్రౌన్‌లో ఉండి ఈ ప్రయాణాన్ని పర్యవేక్షిస్తూ సాంకేతిక క్రమాన్ని పటిష్ఠంగా నిర్వహించాడు. ఆత్మనిర్వహణలో, సాంకేతిక నియంత్రణలో ఈ మిషన్ ఒక అద్భుత ఘట్టం. అపోలో 10 తన యాత్రను విజయ వంతంగా ముగించుకొని మే 26, 1969న భూమి మీద పసిఫిక్ మహా సముద్రంలో సురక్షితంగా ల్యాండింగ్ చేసింది. వ్యోమగాములు భూమికి తిరిగి వచ్చారు – ఆకాశాన్ని తాకి మళ్లీ మన ధరణిపై అడుగు పెట్టారు. అపోలో 10 ద్వారా చంద్రుని తలుపులు తెరచ బడ్డాయి; ఆ తరువాతి అపోలో 11 మిషన్‌లో నీల ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్ చంద్రునిపై అడుగు పెట్టడానికి దారి వేసింది. ఇది కేవలం సాంకేతిక ప్రయోగం మాత్రమే కాదు – అది మానవ కర్తవ్యానికి, ఊహలకు, సాహసానికి నిలిచిన జ్ఞాపకం. అపోలో 10 మిషన్ అంతరిక్ష చరిత్రలో ఒక గొప్ప కవిత, ఒక స్ఫూర్తిదాయక గాథ. అది మనిషి ఆత్మ విశ్వాసానికి ప్రతిబింబం. 1969 మే 26 కేవలం ఒక తేదీ కాదు, అది మానవ చరిత్రలో ఒక సువర్ణ క్షణం. ఆకాశాన్ని దాటి చంద్రుని చేరువలో ఒక అడుగు వేసిన ఈ మిషన్, భవిష్యత్తు అంతరిక్ష యాత్రలకు దీపస్తంభంలా నిలిచింది.



సంగనబట్ల
9440595494

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# జాతీయం-అంతర్జాతీయం

## కొట్టుకుపోయిన 3 వేల గ్యాస్ సిలిండర్లు



- మహారాష్ట్రలో వరద బీభత్సం
- అప్రమత్తంగా ఉండాలంటూ కలెక్టర్ సూచన

**రాయగఢ్, జులై 9 (ఎ.ఎం.ఎస్):** భారీగా వర్షాలు పడినప్పుడు వరద నీళ్లలో మట్టి, బురద, చెట్లు, చేపలు వంటివి కొట్టుకు రావడం గురించి మన అందరికీ తెలిసిందే. కానీ మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండగా.. పెద్ద ఎత్తున వరదలు వస్తున్నాయి. అయితే ఈ వరద నీటిలో.. గ్యాస్ సిలిండర్లు కొట్టుకు వస్తున్నాయి. అలా అని అవి కాళీవేమో, ఒకటి రెండు మాత్రమే కొట్టుకు వస్తున్నాయేమో అనుకుంటున్నారేమో. అందులో నిండుగా గ్యాస్ ఉండగా, వేలాది సిలిండర్లు కొట్టుకుపోతున్నాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఇది చూసిన తీర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ అసాధారణ ఘటనతో అప్రమత్తమైన జిల్లా అధికార యంత్రాంగం నదీ పరివాహక ప్రాంతాల ప్రజలకు తక్షణ రక్షణ హెచ్చరికలు జారీ చేసింది.

రాయ్‌గఢ్ జిల్లా పన్వేల్ తాలూకా పరిధిలోని చవానే ఎంఐడీసీ ప్లాట్ నంబర్ ఈ1/7 లో ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన పాతాళగంగ ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్ ఉంది. గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షాల వల్ల ఈ ప్లాంట్‌ను వరద నీరు ముంచెత్తింది. వరద ఉద్ధృతి ఒక్కసారిగా పెరగడంతో ప్లాంట్ ఆవరణలో భద్రపరిచిన దాదాపు 3,000 గ్యాస్ సిలిండర్లు కొట్టుకుపోయాయి. నదికి సమీపంలోనే ఈ ప్లాంట్ ఉండటంతో.. అవన్నీ నేరుగా పాతాళగంగ నది ప్రవాహంలోకి చేరి కొట్టుకుపోవడం ప్రారంభించాయి. ఇందులో గ్యాస్ నింపిన సిలిండర్లతో పాటు ఖాళీగా ఉన్న సిలిండర్లు కూడా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు.

నదిలో వేలాది సిలిండర్లు కొట్టుకుపోతున్న నేపథ్యంలో రాయ్‌గఢ్ జిల్లా కలెక్టర్ కిషన్ జవాలే ప్రజలను ఉద్దేశించి అత్యవసర ప్రకటన విడుదల చేశారు. నది దిగువ ప్రాంతాల్లోని నివాసితులు ఎవరూ కూడా ప్రవాహంలో కొట్టుకొచ్చే సిలిండర్లను పట్టుకోవడానికి ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు. "నదిలోకి కొట్టుకుపోయిన సిలిండర్లలో గ్యాస్ ఉందో లేదో.. అవి ఎంతవరకు సురక్షితమైన స్థితిలో ఉన్నాయో చెప్పడం సాధ్యం కాదు. కేవలం ఉత్సుకతతోనో లేదా ఉచితంగా వస్తున్నాయనే ఆశతోనో వాటిని ఒడ్డుకు లాగడం, వాటి రెగ్యులేటర్లను విప్పడం లేదా ఇళ్లకు తీసుకెళ్లడం లాంటివి చేస్తే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రతీ ఒక్కరూ ఈ విషయాన్ని గమనించి అప్రమత్తంగా ఉండాలి" అని కలెక్టర్ హెచ్చరించారు.

నది ప్రవాహంలో లేదా నది ఒడ్డున గ్యాస్ సిలిండర్లు కనిపిస్తే స్థానికులు ఎవరూ వాటిని ముట్టుకోకుండా వెంటనే స్థానిక అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా యంత్రాంగం కోరింది. ప్రమాదాన్ని నివారించేందుకు ప్రజలు ఎలాంటి సాహసాలు చేయవద్దని విజ్ఞప్తి చేసింది. అయినప్పటికీ చాలా మంది సిలిండర్లను తీసుకెళ్తున్నారు. నదిలో కొట్టుకుపోతున్న వాటిని బ్రిడ్జి మీద నుంచి పట్టుకుని మరీ ఇళ్లకు తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు, విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక అధికారులు రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. నదిలో కొట్టుకుపోయిన 3,000 సిలిండర్లను ట్రాక్ చేయడానికి.. వాటిని తిరిగి సురక్షితంగా రికవరీ చేయడానికి పాతాళగంగ నదీ తీర ప్రాంతాల్లో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. గ్యాస్ లీకేజీ లాంటి ఘోరాలు జరగకుండా నిపుణుల బృందాలు నిరంతరం నిఘా చేపడుతున్నాయి.

## చబహార్ పోర్టుపై అమెరికా దాడి

- భారత్‌కు తీవ్ర నష్టం
- ప్రతిగా ఇరాన్ భీకర దాడులు



**టెహ్రాన్, జులై 9:** అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ముగిసినట్టు అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో ఇరు దేశాల మధ్య వరుసగా రెండో రోజు కూడా దాడులు కొనసాగాయి. ఈ క్రమంలోనే భారత్‌కు వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన చబహార్ పోర్టుపైతాజాగా అమెరికా వైమానిక దాడులు ప్రారంభించింది. చబహార్ అంతటా పేలుళ్లు సంభవించినట్లు నివేదికలు రాగా.. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. దెబ్బతిన్న ప్రదేశాలకు అత్యవసర సేవల సిబ్బంది హుటాహుటిన చేరుకుంటుండగా, తాము అనేక పేలుళ్ల శబ్దాలు విన్నామని స్థానికులు తెలిపారు. ఏప్రిల్‌లో అమెరికాఇరాన్ కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత ఈవ్యూహాత్మక చాబహార్ ఓడరేవుపై జరిగిన మొదటి దాడి ఇదే. హిందూ మహా సముద్రం నుంచి ఇరాన్ సముద్ర వాణిజ్యానికి అవసరమైన డీప్ వాటర్ పోర్టు ఇక్కడ ఉంది. టెహ్రాన్‌కు ఇది ఆర్థికంగా కీలక ప్రాంతం. భారత్ నిధులతో ఈ పోర్టును అభివృద్ధి చేస్తున్నారు. ఇక్కడి నుంచి అఫ్గానిస్థాన్, మధ్య ఆసియాకు సరకులు రవాణా చేయాలని భారత్ భావిస్తోంది. 'హర్మూజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయానానికి ముప్పు కలిగించే ఇరాన్ సామర్థ్యాన్ని మరింత బలహీనపరిచేందుకు సెంట్రల్ కమాండ్ వారిపై అదనపు దాడులు ప్రారంభించింది'' ఎక్స్ (ట్విట్టర్)లో సెంట్రల్ కమాండ్ పోస్ట్ చేసింది. ''కీలకమైన అంతర్జాతీయ జలమార్గంలో స్వేచ్ఛగా ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలు, పౌర సిబ్బందిపై ఇటీవల జరిగిన దురాక్రమణకు ఇరాన్‌ను అమెరికా బాధ్యురాలిని చేస్తోంది'' అని పేర్కొంది.

పౌర ఓడరేవులు, కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలు మినహా వాణిజ్య పోర్టులు, మారిటైమ్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, సమీపంలోని సైనిక ఆస్తులపై జరిగాయని ప్రాథమిక నివేదికలు తెలిపాయి. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న మూడు సరుకు రవాణా నౌకలపై మంగళవారం జరిగిన దాడికి ఇరాన్ కారణమని వాషింగ్టన్ ఆరోపించింది. ఆ దాడులను అనుసరించి ఇరాన్‌పై అమెరికా ప్రతీకారానికి పూనుకుంది. హర్మూజ్‌లను వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కొనసాగిస్తే, దాడులు 'మరింత తీవ్రమవుతాయని' టెహ్రాన్‌ను ట్రంప్ హెచ్చరించారు. అటు, ఇరాన్ కూడా అమెరికాపై ప్రతీకార దాడులు చేసింది. పశ్చిమాసియాలోని దాని సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ డ్రోన్లను ప్రయోగించింది. తాజా దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచింది.

## దీదీకి కోపమొచ్చింది

- అసహనంతో కార్యకర్తపై చేయిచేసుకున్న మమత
- హజ్రా క్రాసింగ్ వద్ద ఘటన



**కలకత్తా, జులై 9 (ఎ.ఎం.ఎస్):** పశ్చిమ్ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సహనం కోల్పోయారు. 11 ఏళ్ల చిన్నారి సామూహిక లైంగిక దాడి, హత్యను నిరసిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన ర్యాలీలో టీఎంసీ కార్యకర్త చెంప చెల్లుమనిపించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. రాజకీయ దుమారం రేగుతోంది. ఈ వీడియోను షేర్ చేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ భండారీ.. మమతా బెనర్జీ తన పార్టీ కార్యకర్తలపై పలు సార్లు చేయిచేసుకున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత మమతా బెనర్జీ మానసిక సమతౌల్యతను కోల్పోయారని ఆమె ధ్వజమెత్తారు. ''ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత మమతా బెనర్జీ పూర్తిగా మానసిక సమతుల్యత కోల్పోయారు! ఈరోజు నిరసన ప్రదర్శనలో మమతా బెనర్జీ తన సొంత పార్టీకి చెందిన పలువురిపై దాడి చేశారు'' అని భండారీ పోస్ట్ చేశారు. పశ్చిమ బెంగాల్ మహిళా మోర్చా ఇంఛార్జ్, బీజేపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్ష్మీ సింగ్ సైతం దీదీపై విమర్శలు గుప్పించారు.

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ప్రకారం.. ర్యాలీ సందర్భంగా మమతా బెనర్జీ సహనం కోల్పోయి, జనసమూహంలో ఆమెకు దారి ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న ఒక టీఎంసీ కార్యకర్తను చెంపదెబ్బ కొట్టారు. మద్దతుదారులు ఆమె చుట్టూ ఉన్న జనాన్ని నియంత్రించడానికి ప్రయత్నిస్తుండగా, పార్టీ అధినేత్రి పెద్ద జనసమూహం మధ్య నడుస్తూ.. తన దగ్గర నిలబడిన ఒక కార్యకర్తను కొట్టడం ఆ క్లిప్‌లో కనిపిస్తుంది. ఈ వీడియోను షేర్ చేస్తూ లక్ష్మీ సింగ్ ''టీఎంసీ నిరసన సందర్భంగా మమతా బెనర్జీ అహంకారం పూర్తిగా బయటపడింది'' అని దుయ్యబట్టారు. గుంపును చెదరగొట్టి ఆమెకు దారి ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న తన సొంత పార్టీ కార్యకర్తనే ఆమె చెంపదెబ్బ కొట్టడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ''విశ్వసనీయ కార్యకర్తలనే బహిరంగంగా ఇంత అవమానకరంగా చూస్తే, టీఎంసీ పాలనలో సామాన్య ప్రజలకు ఎంత విలువ ఉండేదో ఊహించుకోండి'' అని ఆమె అన్నారు. బరుయిపూర్‌లో 12 ఏళ్ల బాలికపై జరిగిన అత్యాచారం, హత్య ఆరోపణలకు నిరసనగా టీఎంసీ యువజన విభాగం నిర్వహించిన ప్రదర్శన సందర్భంగా ఈ ఘటన జరిగింది. కలకత్తా హైకోర్టు పలు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసిన తర్వాత జరిగిన ఈ ర్యాలీ.. బల్లిగంజ్ ఫారి వద్ద ప్రారంభమై దక్షిణ కోల్‌కతాలోని హజ్రా క్రాసింగ్ వద్ద ముగిసింది.

ర్యాలీ అనంతరం మద్దతుదారులను ఉద్దేశించి దీదీ మాట్లాడుతూ.. నిరసన ప్రదర్శనకు అనుమతినిచ్చిన కలకత్తా హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. ''మా ర్యాలీకి హైకోర్టు అనుమతిచ్చింది, కానీ బీజేపీ గూండాలు దానిని అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతినిచ్చిన కోర్టు ఉత్తర్వులను పోలీసులు ఎలా ఉల్లంఘించగలరు? బీజేపీ గూండాలు మా పార్టీ కార్యకర్తలను కొట్టారు. ఇదేనా ప్రజాస్వామ్యం?'' అని ఆమె అన్నారు.

## ఎగబాకిన ముడి చమురు ధరలు
# ఐదు శాతానికి పైగా పెంపు

- అమెరికా దాడుల ప్రభావం




**వాషింగ్టన్, జులై 9:** అమెరికా-ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు బుధవారం ఐదు శాతానికిపైగా ఎగిశాయి. ఇరాన్‌తో కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందం నుంచి అమెరికా వైదొలుగుతున్నట్లు ప్రకటించడంతో పాటుగా ఇకపై ఇరాన్ నాయకత్వంతో చర్చలు కొనసాగించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. ఈ పరిణామాల ప్రభావంతో అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యుటిఐ) ముడి చమురు ధర బ్యారెల్‌పై ధర 5.8 శాతం ఎగిసి 74.50 డాలర్లకు చేరింది. అంతర్జాతీయ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ ధర కూడా బ్యారెల్‌పై 5.65 శాతం ఎగిసి 78.35 డాలర్లుగా నమోదయ్యింది. జూన్‌లో రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం తర్వాత హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు తగ్గి వాణిజ్య నౌకల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకున్నప్పటికీ.. తాజా సైనిక చర్యలతో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తంగా మారింది. ఇరాన్‌కు ఇచ్చిన ఆంక్షల సడలింపును కూడా అమెరికా రద్దు చేయడంతో ప్రపంచ ఇంధన సరఫరాపై అనిశ్చితి నెలకొంది. చమురు ధరల తాజా పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే అవకాశముందని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికాలో ఇప్పటికే ఇంధన ధరలు అధిక స్థాయిలో ఉండగా.. ఈ పరిణామాలు ద్రవ్యోల్బణ నియంత్రణతో పాటు ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారత్‌లోనూ ధరలు పెరగడంతో ఆర్‌బిఐ వడ్డీ రేట్లను పెంచే అవకాశాలు న్నాయని హెచ్చరిస్తున్నారు.

## మణిపూర్‌లో ఉగ్రవాదుల దుశ్చర్య

- సైనిక కాన్వాయ్ పేల్చివేత
- ముష్కరుల కోసం గాలింపు చర్యలు



**ఇంఫాల్, జులై 9(ఎ.ఎం.ఎస్):** జాతుల మధ్య వైరంతో అట్టుడికి ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో పరిస్థితులు కుదుటపడుతున్న వేళ.. ఉగ్రవాదులు దుశ్చర్యకు పాల్పడ్డారు. సోమవారం మధ్యాహ్నం ఉఖరుల్ జిల్లాలో 40 అస్సాం రైఫిల్స్‌కు చెందిన సైనిక కాన్వాయ్‌ను ఐఈడీతో సాయంతో పేల్చేశారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు మృతిచెందగా.. పలువురు గాయపడ్డారు. జిల్లా కేంద్రం ఉఖరుల్ పట్టణానికి 8 కిలోమీటర్ల దూరంలోని జాతీయ రహదారి 202పై ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో వారెంట్ ఆఫీసర్ బల్వంత్ సింగ్, రైఫిల్‌మ్యాన్ సీఎం సింగ్ అమరులైనట్టు అధికారులు తెలిపారు. 40 అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై దాడి అనంతరం భద్రతా దళాలు మొత్తం ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాయి. ముష్కరుల కోసం చుట్టుపక్కల గాలింపు ప్రారంభించాయి.

ఈ దాడి తర్వాత చాలా గంటల పాటు భారీ కాల్పుల శబ్దాలు వినిపించాయని స్థానికులు తెలిపారు. ఇది భద్రతా దళాలకు,

తిరుగుబాటుదారులకు మధ్య సుదీర్ఘ కాల్పుల పోరాటం జరిగినట్లు సూచిస్తోంది. ఉగ్రవాదుల క్రూరమైన చర్యలను తీవ్రంగా ఖండించిన మణిపూర్ ముఖ్యమంత్రి యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్.. అమరులైన జవాన్ల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇటువంటి చర్యలను ప్రభుత్వం సహించదని, బాధ్యులను అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించేలా చూస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## 300 హోటళ్లకు కుచ్చుటోపి



- బిల్లు కట్టకుండా మాయమైన కేటుగాడు
- నకిలీ గుర్తింపు కార్డులతో చెలామణి

**భువనేశ్వర్, జులై 9 (ఎ.ఎం.ఎస్):** ఓ వ్యక్తి నకిలీ గుర్తింపు కార్డులతో పెద్ద మనిషిలా నటిస్తూ దేశమంతటా పర్యటించి, 300 విలాసవంతమైన హోటల్స్‌లో బసచేసి, బిల్లుకట్టకుండానే మాయమవ్వడం, పోలీసుల కంటే ఒక్క అడుగు ముందు ఉండటం ఇలా ఒకటి రెండే కాదు దాదాపు 36 ఏళ్ల పాటు పట్టుబడకుండా తప్పించుకున్నాడు. ఎట్టకేలకు అతడి పాపాల చిట్టా నిండిపోయి.. పోలీసులకు చిక్కాడు తమిళనాడుకు చెందిన 69 ఏళ్ల బ్రింగ్సన్ జాన్. అయితే, అతడు విచారణలో ప్రపంచంలోనే అత్యంత కరుడగట్టిన నేరస్థుల్లో ఒకడు, బికినీ కిల్లర్‌గా గుర్తింపు పొందిన చార్లెస్ శోభ్‌రాజ్‌ను స్ఫూర్తిగా తీసుకున్నట్టు చెప్పడంతో పోలీసులు ఖంగుతిన్నారు.

తన జీవనశైలిని శోభ్‌రాజ్‌ను అనుకరించి రూపొందించుకున్నట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా భారతదేశమంతటా పర్యటించడం, నకిలీ గుర్తింపులతో విలాసవంతమైన హోటళ్లలో బస చేయడం, ఆడంబరమైన ఆతిథ్యాన్ని ఆస్వాదించడం, బిల్లులు చెల్లించకుండా అదృశ్యమవడం వంటివి ఉన్నాయి. జూన్ 27న ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లోని ఒక ఫైవ్‌స్టార్ హోటల్ నుంచి రూ. 63,755 బిల్లు చెల్లించకుండా చెక్ అవుట్ చేసి, రూ. 1.48 లక్షల విలువైన అద్దె ల్యాప్‌టాప్‌తో పారిపోయినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జాన్‌ను.. 72 గంటల్లోపే ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో అరెస్టు చేశారు.

పోలీసుల ప్రకారం.. జాన్ ఇచ్చిన వాంగ్మూలం మూడు దశాబ్దాలకు పైగా సాగిన అతని మోసాల పరంపరను వెల్లడించింది. అతడు 1990 నుంచి 10కి పైగా రాష్ట్రాల్లోని దాదాపు 300 హోటళ్లను మోసం చేశాడని, హోటల్ సిబ్బంది నమ్మకాన్ని పొందడానికి తరచుగా విదేశీ టూర్ గైడ్‌గా, ఇంగ్లీష్ టీచర్‌గా లేదా యోగా ట్రెయినర్‌గా నటిస్తూ మోసాలకు పాల్పడ్డానని తెలిపారు.

'బికినీ కిల్లర్'గా పిలువడే చార్లెస్ శోభ్‌రాజ్ ప్రపంచంలోనే అత్యంత కరుడగట్టిన హంతకులు, మోసగాళ్లలో ఒకడు. ఇతడి తండ్రి భారతీయుడు కాగా.. తల్లి వియత్నాం మహిళ. 1970వ దశకంలో ఆసియాలో 'హిప్పీ ట్రైల్'లో ప్రయాణించే పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని వార్తల్లో నిలిచాడు. భారత్, నేపాల్, థాయ్‌లాండ్ సహా పలు దేశాల్లోని 20 మందికిపైగా హత్యలతో ఇతడికి సంబంధం ఉన్నట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. పర్యాటకులతో స్నేహం చేయడం, వారికి డ్రగ్స్ ఇచ్చి, వారి గుర్తింపు కార్డులు, విలువైన వస్తువులను దొంగిలించడం, అనేక సందర్భాల్లో బాధితులను చంపేయడం అతడి శైలి. అతడి నేరాలు, పట్టుబడకుండా పోలీసుల నుంచి పదేపదే తప్పించుకొనే అతడి నైపుణ్యం అంతర్జాతీయంగా సంచలనం సృష్టించాయి. దీని ఆధారంగా అనేక పుస్తకాలు, డాక్యుమెంటరీలు, నెట్‌ఫ్లిక్స్‌లో 'ది సెర్పెంట్' అనే సిరీస్ వచ్చాయి. కాగా, జాన్ నేర ప్రవృత్తి 1990వ దశకం మొదట్లో తనకు కాబోయే భార్య మరణంతో మొదలైంది. పెళ్లి ఆలోచన విరమించుకుని, మోసాలకు తెరలేపాడని పోలీసులు తెలిపారు. మొదటిసారి అతడిపై 1996లో అరెస్ట్ వారెంట్ జారీ కాగా.. ఢిల్లీలోని తీహార్ జైల్లో ఉన్నాడు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా ఉన్న జైళ్లలో దాదాపు 15 ఏళ్లు గడిపిన అతడు.. విడుదలైన తర్వాత కూడా పదేపదే మోసాలకు పాల్పడ్డాడని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. అంతేకాదు, జైళ్లను 'తన సొంత ఇళ్లు'గా.. లగ్జరీ హోటళ్లను 'పర్యాటక ప్రాంతాలు'గా అభివర్ణించాడని చెప్పారు. ఫైవ్‌స్టార్ హోటల్స్ లేదా జైల్లోనే తినడం ఇష్టమని అతడు చెప్పాడని అన్నారు. రాయ్‌పూర్‌లోని ఓ హోటల్‌లో గత నెల దిగిన జాన్.. రెండు రోజుల తర్వాత ఆఫీసు పని కోసం తనకు ల్యాప్‌టాప్ అత్యవసరంగా కావాలని చెప్పి, సిబ్బందిని ఏర్పాటు చేయమని కోరాడు. అద్దెకు రూ. 1.48 లక్షల విలువైన ల్యాప్‌టాప్‌ను తెచ్చి ఇవ్వడంతో చెక్‌అవుట్ చేయకుండానే అక్కడ నుంచి ఉడాయించాడు. హోటల్ యాజమాన్యం ఫిర్యాదుతో రాయ్‌పూర్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. చివరకు అతడు భువనేశ్వర్‌లో ఉన్నట్టు గుర్తించి, అరెస్టు చేసి, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతడినిపై భారతీయ న్యాయ సంహిత లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు.

## ఒక్క కారుకు కూడా నష్టం వాటిల్లదు
## అలా వాటిల్లినట్టు నిరూపించగలరా?

**ఇథనాల్ పెట్రోల్‌పై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**




**న్యూఢిల్లీ, జులై 9 (ఎ.ఎం.ఎస్):** ఈ20 ఇథనాల్ పెట్రోల్ వాడకంపై దేశవ్యాప్తంగా వాహనాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా విమర్శలపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ఈ ఇంధనం వల్ల దేశంలో ఒక్క కారుకైనా నష్టం వాటిల్లినట్లు నిరూపించగలరా? అంటూ ఆయన విమర్శకులకు సవాలు విసిరారు. ఇథనాల్ బ్లెండింగ్‌పై కొందరు కావాలనే అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని కొట్టిపారేశారు. మంగళవారం జరిగిన 'వికసిత్ భారత్ కాన్‌క్లేవ్'లో నితిన్ గడ్కరీ ఈ అంశంపై మాట్లాడుతూ.

.ఈ 20 పెట్రోల్ వల్ల వాహనాలకు సమస్యలు వస్తున్నాయనే దాంట్లో ఎలాంటి నిజం లేదు. దేశంలో దీనివల్ల ఏ కారైనా పాడైందా? ఉంటే ఒక్క కారు పేరైనా చెప్పండి" అని ప్రశ్నించారు. ఈ ఇంధనంపై జరుగుతున్న ప్రచారాలు కేవలం పెయిడ్ క్యాంపెయిన్స్ మాత్రమేనని ఆరోపించారు.

## కూలిన శతాబ్దాల నాటి క్లాక్ టవర్



- కేరళలో ఘటన
- తప్పిన పెను ప్రమాదం

**కోజికోడ్, జులై 9 (ఎ.ఎం.ఎస్):** కేరళలో శతాబ్దాల నాటి క్లాక్ టవర్ గురువారం పాక్షికంగా కూలిపోయింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. అయితే ఇది ప్రమాదం కాదని, కోజికోడ్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా ప్రణాళిక ప్రకారం కూల్చివేత చేపట్టామని రైల్వే అధికారులు తర్వాత ఒక ప్రకటనలో తెలిపారు. కోజికోడ్ రైల్వేస్టేషన్ సమీపంలో 25 అడుగుల ఎత్తు కలిగిన వందేళ్ల క్రితం నాటి క్లాక్ టవర్ గురవారం ఉదయం పాక్షికంగా కూలిపోయింది. ఆ సమయంలో శిథిలాలు ప్లాట్‌ఫారమ్ 2, మూడవ నెంబర్ రైల్వే ట్రాక్‌పై పడ్డాయి. ప్లాట్‌ఫారమ్‌పై జనం తక్కువగా ఉన్నారని, దీంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పునరుద్ధరణ పనులు జరుగుతున్న ఈ స్టేషన్‌లోని 150 ఏళ్లకు పైగా పురాతనమైన భవనంలో, పాత స్టేషన్‌కు ఒక మైలురాయిగా నిలిచిన గడియారపు గోపురంలోని కొంత భాగం ప్లాట్‌ఫాం నంబర్ రెండుపై కూలిపోయింది. అయితే తొలుత ఇది ప్రమాదవశాత్తు కూలిపోయిందని స్థానికులు భావించారు. బుధవారం క్లాక్ టవర్ భవనంలో పగులు కనిపించడంతో, ఆర్‌పిఎఫ్ అధికారులు రంగంలోకి దిగి ఆ ప్రాంతం నుంచి ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పగులు ఏర్పడటంతో భవనంలోని కొంత భాగాన్ని కూల్చివేయాలని నిర్ణయించినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా, గురువారం ఆ ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేసేందుకు యత్నిస్తుండగా ఒక్కసారిగా భవనం కూలిపోయింది. అగ్నిమాపక, రెస్క్యూ సర్వీస్, ఆర్‌పిఎఫ్, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.

**కేరళలో శతాబ్దాల నాటి క్లాక్ టవర్ గురువారం పాక్షికంగా కూలిపోయింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. అయితే ఇది ప్రమాదం కాదని, కోజికోడ్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా ప్రణాళిక ప్రకారం కూల్చివేత చేపట్టామని రైల్వే అధికారులు తర్వాత ఒక ప్రకటనలో తెలిపారు. కోజికోడ్ రైల్వేస్టేషన్ సమీపంలో 25 అడుగుల ఎత్తు కలిగిన వందేళ్ల క్రితం నాటి క్లాక్ టవర్ గురవారం ఉదయం పాక్షికంగా కూలిపోయింది. ఆ సమయంలో శిథిలాలు ప్లాట్‌ఫారమ్ 2, మూడవ నెంబర్ రైల్వే ట్రాక్‌పై పడ్డాయి. ప్లాట్‌ఫారమ్‌పై జనం తక్కువగా ఉన్నారని, దీంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పునరుద్ధరణ పనులు జరుగుతున్న ఈ**

### చమురు కర్మాగారంపై
## ఉక్రెయిన్ దాడి

- సైబీరియాలోని మారుమూల ప్రాంతంలో ఘటన
- ధృవీకరించిన గవర్నర్

**ఒమ్స్క్, జులై 9:** రష్యాలోని ఒమ్స్క్ నగరంలో ఉన్న అతి పెద్ద చమురు శుద్ధి కర్మాగారంపై ఉక్రెయిన్ డ్రోన్లను ప్రయోగించింది. ఇది సైబీరియాలోని మారుమూల ప్రాంతంలో ఉంది. ఈ దాడి కారణంగా ఉక్రెయిన్ అధీనంలో ఉన్న భూభాగం నుంచి సుమారు 2,700 కిలోమీటర్ల దూరంలో, కజకిస్తాన్‌తో రష్యా సరిహద్దుకు సమీపంలో ఉన్న ఓమ్స్క్ రిఫైనరీలో అగ్నిప్రమాదం సంభవించింది. ఉక్రెయిన్ దాడిని ఓమ్స్క్ గవర్నర్ విటాలీ ఖొట్సెంకో ధృవీకరించారు. దాడిలో ఉక్రెయిన్ ప్రయోగించిన అనేక డ్రోన్లను రష్యా గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని ఆయన చెప్పారు. ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, అత్యవసర సేవల సిబ్బంది సహాయ కార్యక్రమాలలో నిమగ్నమయ్యారని అధికారులు తెలిపారు. ఆస్థినష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఈ దాడి ఉక్రెయిన్ సాయుధ దళాలకు లభించిన ముఖ్యమైన విజయంగా దేశాధ్యక్షుడు జెలెన్స్కీ అభివర్ణించారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఎన్ఐటీలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లకు స్వాగతం పలికిన కలెక్టర్



**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జులై 9:**
వరంగల్‌లోని ఎన్ఐటీని సందర్శించిన రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లు చేసింది. అధికారులు గవర్నర్‌కు ఘన స్వాగతం పలికి పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ఆధునిక సాంకేతికతతో పారదర్శకంగా భూముల రీ సర్వే

* వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్



**జనగాం, జులై 09 (వుదయం ప్రతినిధి):**
భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత పారదర్శకంగా నిర్వహించి, ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనగాం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఈ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ తొలి దశలో 70 గ్రామాలు, రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా చేపట్టే ఈ రీ సర్వేలో భాగంగా, మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి సర్వే నిర్వహిస్తారు.భూధార్ నంబర్ కేటాయింపు, DGPS, రోవర్స్, GIS వంటి అత్యాధునిక సాంకేతికతతో సర్వే నిర్వహించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేకంగా 'భూధార్' యూనిక్ నంబర్ కేటాయిస్తారు.ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, రీ సర్వే జరిగే ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలి. వీటిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వామ్యం చేయాలి. సోమవారం నుండి సర్వేయర్లు, జూనియర్/సీనియర్ అసిస్టెంట్లకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇచ్చి పనులు ప్రారంభించాలి. రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వాడుకోవాలి. డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలి.'భూ భారతి' పెండింగ్ దరఖాస్తుల త్వరిత పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల జాప్యంపై హైకోర్టు తీవ్రంగా స్పందించిందని గుర్తు చేస్తూ, ఏ ఒక్క దరఖాస్తు కూడా 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, వాటిని వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జనగాం అదనపు కలెక్టర్ బెన్ షాలోం, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ మన్యం కొండ, డి సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**జయశంకర్ భూపాలపల్లి జులై 09 (వుదయం జిల్లా ప్రతినిధి)**
గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో గ్రామ పంచాయతి అభివృద్ధి ప్రణాళికలు అంశంపై చిట్యాల, కొత్తపల్లి గోరి, రేగొండ, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన అవగహన సదస్సును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు, ప్రజలకు ఉపయోగపడే ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతిలు ఆదాయ వనరులు సొంతంగా సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాల నుండి దేశ, విదేశాలలో నివసిస్తున్న ప్రముఖులు ద్వారా గ్రామాలు అభివృద్ధికి నిధులు సమకూర్చుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పోటీ తత్వంతో కృషి చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 320 కోట్లతో మొరంచపల్లి వాగుపై చెక్ డ్యామ్ లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పంట కాలువలు సిమెంట్ లైనింగ్ కొరకు 55 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. టిబిఎం 38 ద్వారా 44700 ఎకరాలకు సాగునీరు అందించేందుకు డిపిఆర్ సిద్ధం చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు లీడ్ తీసుకోవాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మొదటి, రెండు, మూడు సంవత్సరాలకు ప్రణాళికలు తయారు చేయాలని, అట్టి ప్రణాళిక సంవత్సరం వారీగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామ, మండల ప్రణాళికలు కనుగుణంగా జిల్లా స్థాయి ప్రణాళిక తయారు చేయనున్నట్లు తెలిపారు. మిషన్ భగీర ద్వారా మంచినీటి సరఫరా చేయాలని ఎక్కడైనా నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనట్లయితే ప్రత్యామ్నాయంగా మంచినీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచినీటి సమస్య ఎట్టి పరిస్థితిలోను నీటి ఎద్దడి రావొద్దని స్పష్టం చేశారు. తడి, పొడి వ్యర్థాలు నిర్వహణ 16 ఆర్థిక సంఘం నిధులు వినియోగం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాల నుండి అభివృద్ధి జరగాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఇట్టి శిక్షణ కార్యక్రమాలను వినియోగించి గ్రామాలు అభివృద్ధిని సాధించాలని సూచించారు. జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అట్టి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతను బట్టి మొదటి, రెండవ, మూడు సంవత్సరాలలో పరిష్కరించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు.

## మీడియా సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు



**చిలుకూరు జులై 09: (వుదయం)**
చిలుకూరు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, పద్మావతి భూ దాహానికి అంతులేదు – కోదాడ కాంగ్రెస్నాయకుల అవినీతికి అంతం లేదు అని అంటూ కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు, కొండలు అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కోదాడ పట్టణంలోని ఎర్రగుంట కాలువలోనూ మట్టి పోసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చెరువుల ఎఫ్‌టీఎల్ (ఎఫ్టిఎల్), శిఖంభూములు, కాలువలు, బండ్లు మట్టిమాఫియా చేతుల్లో పడుతున్నాసంబంధితఅధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

# గ్రామాలను ఆదర్శగ్రామాలుగా తీర్చిద్దాలి: కలెక్టర్



**సూర్యాపేట జులై 9, వుదయం ప్రతినిధి**
గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గ్రామ పంచాయతీ – సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం రవి మహల్‌లో సూర్యాపేట జిల్లా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మంజూరైన నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలోని సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి ఆదాయాన్ని పెంచుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇంటి వద్దనే చెత్త వేరు చేయాలిఘన వ్యర్థాల నిర్వహణ:తడి, పొడి, ప్లాస్టిక్ వేరుగా సేకరించాలి. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి రాబోయే 3 సంవత్సరాలకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి మరుగుదొడ్లు, ఇంకుడు గుంటలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు నిర్మించాలి జీ రామ్ జీ పథకంలో ప్రతి కుటుంబానికి 125 రోజుల పని దినాలు కల్పించాలివివో భవనాల నిర్మాణం వేగవంతం చేయాలిగ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పీ సీఈఓ శిరీష, డీఆర్డీఓ సన్యాసయ్య, డీపీఓ యాదగిరి తో పాటు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ అవసరాలకే ప్రాధాన్యం.. శాశ్వత ఆస్తుల సృష్టిపై దృష్టి పెట్టాలి: కలెక్టర్



**నల్గొండ, 09-07:**
గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా గ్రామానికి నిజంగా అవసరమైన పనులనే చేపట్టి, శాశ్వత ఆస్తుల సృష్టికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఉదయాదిత్యభవన్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న "గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక" అవగాహన, శిక్షణ కార్యక్రమంలో గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎనిమిది మండలాలకు చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్న సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో వివిధ పథకాల కింద అభివృద్ధి పనులు చేపట్టేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో అమలవుతున్న "వికసిత్ భారత్ జీ రామ్ జీ" పథకం కింద కమ్యూనిటీ హాళ్లు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, పశువైద్య భవనాలు, గ్రామీణ గ్రంథాలయాలు, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, ఆటస్థలాలు, సోలార్ లైట్లు, రీసైక్లింగ్ ప్లాంట్లు, గ్రామీణ బస్టాండ్లు వంటి శాశ్వత ఆస్తుల నిర్మాణం చేపట్టవచ్చని వివరించారు. గ్రామ ప్రజలతో చర్చించి అవసరమైన పనులను ఎంపిక చేసి ఐదు నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిన నేపథ్యంలో రైతులు, రైతు కూలీలు, పనిలేని వారికి ఈ పథకం ద్వారా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు చేపట్టాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు. నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తులు సృష్టించే పనులపై దృష్టి సారించాలని సూచించారు. గత ఏడాది ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద జిల్లాకు రూ.35 కోట్లు మంజూరయ్యాయని గుర్తు చేశారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించి సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని, గ్రామ సమృద్ధి ప్రణాళికలు, మహిళా సంఘాల అభివృద్ధి, నీటి సంరక్షణ, పారిశుధ్యం, స్వచ్ఛభారత్ మరుగుదొడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.సమావేశంలో సర్పంచులు అడిగిన సందేహాలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. అనంతరం డీఆర్డీఓ శేఖర్ రెడ్డి వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం, గ్రామ సమృద్ధి ప్రణాళికలు, మహిళా సంఘాలు, స్వచ్ఛభారత్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీపీఓ శంకర్ నాయక్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.ఉదయం సమావేశంలో చందంపేట, చింతపల్లి, దేవరకొండ, గుండ్లపల్లి, కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము, పీఏపల్లి, గుడిపల్లి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొనగా, మధ్యాహ్నం శాలిగౌరారం, అనుముల, గుర్రంపోడు, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం మండలాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, అధికారులు హాజరయ్యారు.

# గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి: అదనపు కలెక్టర్



**యాదాద్రి భువనగిరి జిల్లా.తేది:09.07:**
గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమము జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించనైనది. ఇట్టి అవగాహన కార్యక్రమానికి 10 మండలాలకు సంబంధించి ఆలేరు, రాజపేట, యాదగిరిగుట్ట. బొమ్మలరామారం, తుర్కపల్లి, ఆత్మకూర్ (ఎం), మోటకొండూరు, గుండాల, అడ్డగూడూరు మరియు మోత్కూరు మండలాలకు చెందిన సర్పంచులు మరియు పంచాయితి కార్యదర్శులు మరియు అధికారుల కోసం జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సరిత డిప్యూటీ కమిషనర్, జెడ్పీ సీఈఓ శోభా రాణి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారులు (DLPOలు), మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (MPDOలు), మండల పంచాయతీ అధికారులు (MPOలు), PR మరియు RWS (DE)లు(AE)లు సంబంధిత గ్రామాల సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.
ముఖ్యంగా గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరుల (Own Source Revenue – OSR) పెంపు 16వ ఆర్థిక సంఘం (16th Finance Commission) నిధుల సమర్థ వినియోగం GPSAP (గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక) రూపకల్పన, VB–G RAM G చట్టం 2025, జల్ సిరి (నీటి సంరక్షణ కార్యక్రమం) మరియు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026 వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు.

# గిరిజన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు దిశగా భద్రగిరి మార్ట్

**ట్రైఫెడ్ అదనపు సంచాలకులు సయ్యద్ ఆరిఫ్ వలి ప్రశంసలు**

**భద్రగిరి మార్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ అధికారులు – నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం**



**భద్రాచలం 9/7/26 వుదయం ప్రతినిధి**
భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ గిరిజనుల ఆర్థికాభివృద్ధికి, అటవీ సంపద పరిరక్షణకు, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడంలో ఆదర్శవంతమైన కేంద్రంగా నిలుస్తోందని ట్రైఫెడ్ (TRIFED), కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ అదనపు సంచాలకులు సయ్యద్ ఆరిఫ్ వలి కొనియాడారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దూరదృష్టితో ఈ మార్ట్‌ను ఏర్పాటు చేసి గిరిజన కుటుంబాలకు శాశ్వత జీవనోపాధి కల్పించే దిశగా విశేష కృషి చేస్తున్నారని ప్రత్యేకంగా అభినందించారు. గురువారం ట్రైఫెడ్ అధికారుల బృందంతో కలిసి భద్రాచలంలోని భద్రగిరి మార్టును సందర్శించిన ఆయన అక్కడ విక్రయిస్తున్న తేనె, బెల్లం, మిరియాలు, పసుపు, కారం, చిరుధాన్యాలు, అడవి మూలికలు, ఔషధ గుణాలు కలిగిన అటవీ ఉత్పత్తులు, గిరిజన మహిళలు తయారు చేసిన పచ్చళ్లు, మసాలా పొడులు, హస్తకళా వస్తువులు, వెదురు ఉత్పత్తులు తదితర వస్తువులను పరిశీలించారు. ప్రతి ఉత్పత్తి నాణ్యత, ప్యాకింగ్ విధానం, ధరలు, వినియోగదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో లభించే అటవీ సంపదను శాస్త్రీయంగా సేకరించి, విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారు చేసి మార్కెట్‌లో విక్రయించడం ద్వారా గిరిజన కుటుంబాల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఉత్పత్తిదారుల నుంచి నేరుగా వినియోగదారులకు సరుకులు చేరే విధంగా భద్రగిరి మార్ట్ పనిచేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.భద్రగిరి మార్ట్‌లో విక్రయిస్తున్న ప్రతి ఉత్పత్తి వెనుక గిరిజన మహిళల శ్రమ, గిరిజన రైతుల కృషి, అటవీ ప్రాంతాల సహజ సంపద దాగి ఉందని ఆయన అన్నారు. అలాంటి ఉత్పత్తులకు మార్కెట్ లభించడం ద్వారా గిరిజన కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం ఏర్పడటంతో పాటు యువత కూడా స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తారని వివరించారు. భద్రగిరి మార్ట్‌లో అందుబాటులో ఉన్న ఉత్పత్తుల పూర్తి వివరాలను సేకరించి న్యూఢిల్లీలోని ట్రైఫెడ్ ప్రధాన కార్యాలయానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా భద్రాచలం నమూనాను దేశంలోని ఇతర గిరిజన ప్రాంతాల్లో కూడా అమలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు.సేంద్రియ వ్యవసాయం, అటవీ ఉత్పత్తుల విలువ పెంపు, మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి వంటి అంశాలను ఒకే వేదికపై తీసుకువచ్చిన భద్రగిరి మార్ట్ నిజంగా ఆదర్శవంతమైన నమూనా అని కొనియాడారు. భవిష్యత్తులో ఈ మార్ట్ ద్వారా ఆన్‌లైన్ విక్రయాలు, ఈ–కామర్స్ అనుసంధానం, రాష్ట్రాల మధ్య మార్కెటింగ్, జాతీయ స్థాయి ప్రదర్శనల్లో పాల్గొనే అవకాశాలు కూడా కల్పించాలని సూచించారు.గిరిజన ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, నాణ్యత ప్రమాణాల ధ్రువీకరణ కల్పిస్తే దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందని చెప్పారు. ప్రతి ఉత్పత్తిపై తయారీదారుల వివరాలు, పోషక విలువలు, వినియోగ విధానం, గడువు తేదీ స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో మహిళలు తయారు చేస్తున్న పచ్చళ్లు, మసాలా పొడులు, సేంద్రియ ధాన్యాలు, అడవి తేనె వంటి ఉత్పత్తులకు విదేశాల్లో కూడా మంచి డిమాండ్ ఉందని, అందుకు అనుగుణంగా ఉత్పత్తి ప్రమాణాలను మెరుగుపరిస్తే ఎగుమతుల అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు.అనంతరం ఐటీడీఏ ఏపీవో (జనరల్) డేవిడ్ రాజ్ భద్రగిరి మార్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల వివరాలు, నిల్వలు, కొనుగోలు రికార్డులు, బిల్లుల నిర్వహణ, గోదాం పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వినియోగదారులు కోరే వస్తువులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికతో నిల్వలు ఉంచాలని, స్టాక్‌లో లోటు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి వస్తువు నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, గడువు ముగిసే ఉత్పత్తులు విక్రయానికి రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సరఫరాదారులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో చేయడం ద్వారా ఉత్పత్తుల సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు.అనంతరం భద్రాచలంలోని మిక్కీ పచ్చళ్ల తయారీ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు తయారీ విధానం, పరిశుభ్రత, ఉపయోగిస్తున్న ముడి సరుకులు, నిల్వ విధానం, ప్యాకింగ్ ప్రక్రియను పరిశీలించారు. పూర్తిగా నాణ్యమైన ముడి సరుకులతో, ఎటువంటి కల్తీ లేకుండా పచ్చళ్లు తయారు చేసి వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణంలో తయారీ చేపట్టి ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సభ్యులు నేహా శర్మ, సిమ్రాన్ కౌర్, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, ట్రైఫెడ్ ప్రతినిధులు, ఐటీడీఏ అధికారులు, మార్ట్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు. అధికారులు గిరిజన మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలు, ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ అవసరాలు, ప్రభుత్వ సహకారం గురించి వివరాలు తెలుసుకున్నారు.భద్రగిరి మార్ట్ గిరిజనుల ఉత్పత్తులను మార్కెట్‌కు అనుసంధానించడమే కాకుండా, వారి సంప్రదాయ జ్ఞానం, సహజ జీవన విధానం, అటవీ ఆధారిత ఆర్థిక వ్యవస్థను దేశానికి పరిచయం చేస్తున్న ఒక ప్రత్యేక వేదికగా రూపుదిద్దుకుంటోందని పలువురు అభిప్రాయపడ్డారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు చివరి లబ్దిదారునికి అందాలి!

**ప్రతి రంగంలో నాణ్యత, పారదర్శకత, సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వాలి– రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా**




**హనుమకొండ, జులై 09 (వుదయం జిల్లా ప్రతినిధి):**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి వాటి ప్రయోజనాలు చివరి లబ్దిదారుని వరకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర గవర్నర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం వందే మాతరం, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల చారిత్రక నేపథ్యం, అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, వైద్య–ఆరోగ్య సేవలు, వ్యవసాయం, మౌలిక వసతులు, ఇతర కీలక అంశాలపై జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపడుతున్న భద్రత తదితర చర్యలను పోలీస్ కమిషనర్ శ్వేత వివరించారు.సమీక్ష సందర్భంగా టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం అమలు, టీబీ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, స్క్రీనింగ్ క్యాంపులు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, పల్స్ పోలియో కార్యక్రమం అమలు తీరుపై గవర్నర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ టీబీ నిర్మూలనకు మరింత పటిష్ఠ చర్యలు చేపట్టాలని, విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వ్యాధి నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం వంద శాతం లక్ష్యంతో అమలయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించామని పేర్కొన్న గవర్నర్, పరిపాలనలో ఎదురయ్యే చిన్నచిన్న లోపాలను ఎప్పటికప్పుడు సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. జిల్లాల అభివృద్ధికి జిల్లా పరిపాలన, పోలీసు శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.
సమీక్షలో సమర్పించిన వివరాలను పరిశీలిస్తే ప్రతి రంగంలో మరింత నాణ్యత, సామర్థ్యం పెంచుకునే అవకాశం ఉందని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత!




**ములుగు, జులై 09 (వుదయం ప్రతినిధి) :**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి దనసరి అనసూయ సీతక్క తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ములుగు మున్సిపాలిటీ పరిధిలో మొక్కను నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి శుభకార్యాన్ని ఒక మొక్క నాటడంతో ప్రారంభించే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి అవసరాలకే కాకుండా భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. జన్మదినాలు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటడం ద్వారా సమాజానికి స్ఫూర్తినివ్వాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిపుల చంద్రకళ, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వాణిజ్య పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**మహబూబాబాద్ జిల్లా జులై 9, వుదయం ప్రతినిధి**
స్వయం సహాయక సంఘాల ద్వారా "పంట మార్పిడి" చేసి ప్రతీ మండలంలో అన్ని రకాల కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు కొబ్బరి, కోకో, అవకాడో పంటల సాగుతో అధియాక ఆదాయం అవసరానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలన్నారు. గురువారం నాడు జిల్లా సమైఖ్య, మండల మహిళా సమైఖ్య అధ్యక్షులు, కార్యదర్శులుస్వయం సహాయక సంఘాల సభ్యులకు కలెక్టర్ &జిల్లా మెజిస్ట్రేట్, మహబూబాబాద్ స్నేహ శబరీష్, అధ్యక్షతన పంట మార్పిడి పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల ద్వారా మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరుధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు, కొబ్బరి, కోకో, అవకాడో, మొదలైన వాటి పై ఉద్యాన శాస్త్రవేత్తలు, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ మరియు ఉద్యాన అధికారుల సమక్షంలో అవగాహన చేయడం జరిగింది. కలెక్టర్ మహబూబాబాద్ సంబందిత అధికారులు, మహిళా సమైఖ్య సభ్యులతో చర్చించి రైతాంగం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలని తెలిపినారు. గత వానాకాలం, యాసంగి సీజన్లలో రైతాంగం వరి, మొక్కజొన్న వంటి పంటలు డిమాండ్ కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. అందరూ పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనుక రైతాంగం అధిక ఆదాయాన్నిచ్చే కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతనపంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు, కొబ్బరి, కోకో, అవకాడో, మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని తెలిపినారు. తక్కువ నీరు, ఆధునిక పద్ధతులైన ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ట్రెల్లీస్, పందిరి సాగు, సేంద్రీయ సాగు వంటి పద్ధతులను పాటించాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రస్తుత ఎల్నినో మరియు మారుతున్న వాతావరణ పరిస్తితులకు అనుగుణంగా తక్కువ నీటితో పండే పంటలైన కూరగాయాలను అదనపు విస్తీర్ణం కొరకు ప్రతీ మండలసమైఖ్య ద్వారా 30 ఎకరాలలో పంట మార్పిడి చేపట్టి అన్ని రకాల కూరగాయల సాగు చేయాలని తెలిపారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఈనెల 24 వరకు కొనసాగుతుంది

### -మందమర్రి ఎమ్మార్వో సతీష్ కుమార్

**మంచిర్యాల/ రామకృష్ణాపూర్ /జూలై 9 (వుదయం ప్రతినిధి)**



ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రజలందరూ బీఎల్ఓలకు సహకరించాలని, తమ విలువైన ఓటు హక్కును కోల్పోకుండా అవసరమైన వివరాలను సకాలంలో అందించాలని మందమర్రి తహసీల్దార్ సతీష్ కుమార్ కోరారు. గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ ఇందిరానగర్ ఏరియాలో సర్ కార్యక్రమాన్ని బిఎల్ఓ లు ఏ విధంగా నిర్వహిస్తున్నారో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సతీష్ కుమార్ మాట్లాడారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేస్తూ సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ ప్రక్రియకు వారం రోజుల గడువు కల్పించిందని, అనంతరం బీఎల్వోలు తిరిగి ఓటర్ల వద్దకు వెళ్లి పూర్తిచేసిన ఫారాలు, అవసరమైన పత్రాలను సేకరిస్తారని చెప్పారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఉంటే బీఎల్వోలు, సూపర్వైజర్లు స్వయంగా సహాయం అందిస్తారని వివరించారు.కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు ఫారాలు అందలేదని ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, ఓటరు ఇంట్లో లేనిపక్షంలో కనీసం మూడుసార్లు వెళ్లి ఫారం అందజేసేందుకు ప్రయత్నించాలని, సాధ్యం కాకపోతే ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఈనెల 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారి ప్రతిభ, మాజీ కౌన్సిలర్ కొక్కుల సతీష్, బీఎల్వో సంతోషిరాణి, పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి, జూలై 9 (వుదయం ప్రతినిధి):**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పరిశీలించారు. ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును తనిఖీ చేసి, నిరంతర పర్యవేక్షణ కొనసాగించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గోదాం పరిసర ప్రాంతాల భద్రత, రికార్డుల నిర్వహణ, సీలింగ్ ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు.

## హై జంప్ మ్యాట్‌ను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాదు, వుదయం:**



రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోనీ జిల్లా క్రీడా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన హై జంప్ మ్యాట్, మల్టీ డిజిటల్ ప్యానెల్ యూనిట్ లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ మీట్ సందర్భంగా అథ్లెటిక్ అసోసియేషన్ కోరిన విధంగా, జిల్లాలోని నేషనల్, స్టేట్ మెడలిస్టుల సౌకర్యార్థం ప్రభుత్వ గ్రాంట్ నిధులు 4.95 లక్షలతో హై జంప్ మ్యాట్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. క్రీడాకారులకు ఇప్పటికే యూనిఫామ్స్, షూస్ వంటి కనీస వసతులు కల్పించామని, విద్యాశాఖ అందజేసిన డిజిటల్ ప్యానెల్ యూనిట్ లను ప్రారంభించుకోవడం జరిగిందని వివరించారు. త్వరలోనే స్విమ్మింగ్ పూల్ వద్ద టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, అలాగే స్కూల్‌లో గీజర్, పెయింటింగ్ పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు కోరిన విధంగా డైట్ సమస్యను కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామన్నారు. జిల్లాకు గర్వకారణమైన ఈ స్పోర్ట్స్ స్కూల్ నుండి ఎంతో మంది క్రీడాకారులు మెడల్స్ సాధిస్తున్నారని కొనియాడారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగానే 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' లాంచ్ కానుందని చెప్తూ.. జిల్లాలో జూడో, రెస్లింగ్, కబడ్డీ మ్యాట్లను సిఎస్ఆర్ నిధుల ద్వారా త్వరలోనే ఏర్పాటు చేసి క్రీడా మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు క్రీడా విద్యార్థుల హై జంప్ ప్రదర్శనను కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ దయానంద్ రెడ్డి, గిరిజన సంక్షేమ క్రీడల అధికారి పార్థసారథి, కోచ్ లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం గురించి రైతుల్లో అవగాహన కల్పించాలి: కలెక్టర్

**నిజామాబాద్, జూలై 9 :**



ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున రైతులకు ఈ విషయమై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. వరికి ప్రత్యామ్నాయంగా నీటి ఎద్దడిని తట్టుకునే ఆరుతడి పంటలను విత్తుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఎల్నినో వల్ల ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున పంటల సాగుపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. రాష్ట్రంలోని 18 జిల్లాలలో లోటు వర్షపాతం నెలకొని ఉందని వాతావరణ శాఖ అధికారులు మంత్రులు దృష్టికి తెచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం సగటున 887 మిల్లీ మీటర్లు కురియాల్సి ఉండగా, 673 మిల్లీమీటర్ల మాత్రమే కురిసిందని, 24శాతం లోటు వర్షపాతం నమోదు అయ్యిందని వివరించారు. గోదావరి, కృష్ణా బేసిన్ లలో కూడా 20 నుండి 25 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉందని అన్నారు. ఎగువన గల మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని ప్రధాన జలాశయాలతో పాటు తెలంగాణలోని సింగూరు, మిడ్మానేరు, కడెం, శ్రీశైలం, జూరాల, శ్రీరాంసాగర్ తదితర ప్రాజెక్టులలో గత ఏడాదితో పోలిస్తే తక్కువ నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై మంత్రులు జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఇలాత్రిపాఠి అధికారులకు కీలక సూచనలు చేశారు. నీటి ఆధారిత పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునే విధంగా రైతులకు ఎల్ నినో ప్రభావం గురించి తెలియజేయాలన్నారు. నీటి ఆధారిత పంటలు వేసినట్లయితే ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉన్నందున రైతులు నష్టపోతారు అనే విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. శ్రీరాంసాగర్ తదితర రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన పక్షంలో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను అమలు చేసేందుకు వీలుగా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని అన్నారు. కాగా, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులదారి మళ్లింపు వంటి వాటికి ఆస్కారం లేకుండా గట్టి పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో అదనపుకలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి ప్రకాష్, డీఎస్ఓ శ్రీకాంత్,సివిల్సప్లైస్ డీఎంప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి: ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**



సోషల్ మీడియా వేదికలను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ సూచించారు. సోషల్ మీడియాలో ఎవరినైనా ఉద్దేశపూర్వకంగా కించపరిచే పోస్టులు, వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు, అవమానకరమైన సందేశాలు లేదా సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టే కంటెంట్‌ను ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. తప్పుడు ప్రచారం చేయడం, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం, నకిలీ ఖాతాల ద్వారా వేధింపులకు పాల్పడడం వంటి చర్యలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని పేర్కొన్నారు.ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా అత్యవసర సేవల నంబర్ 100 / 112 ద్వారా సమాచారం అందించాలని కోరారు.

## ప్రెస్‌క్లబ్ నూతన కమిటీకి డీఎస్పీ అభినందనలు

**వేములవాడ, జూలై 09 {వుదయం ప్రతినిధి} :**



టీయూడబ్ల్యూజే హెచ్-143 వేములవాడ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం గురువారం రోజున రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఆధ్వర్యంలో వేములవాడ డీఎస్పీ శ్రీనివాస్ లు టౌన్ సీఐ వీరప్రసాద్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీ, సీఐలను శాలువాలతో సత్కరించి, శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని డీఎస్పీ శ్రీనివాస్ లు, టౌన్ సీఐ వీరప్రసాద్ శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీతో పాటు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన కార్యవర్గం పదవీ కాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్థంభంగా కీలక బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు. ప్రజలకు వాస్తవాలను నిష్పాక్షికంగా, బాధ్యతాయుతంగా చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పోలీసు శాఖ-మీడియా పరస్పర సహకారం ఎంతో అవసరమని అన్నారు.వాస్తవాల ఆధారంగా వార్తలను ప్రచురించడం ద్వారా ప్రజల్లో మీడియాపై విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు పాత్రికేయుల సంక్షేమం కోసం కూడా నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షిస్తూ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, జిల్లా క్రమశిక్షణ కమిటీ మెంబర్ సయ్యద్ రసూల్, ప్రెస్‌క్లబ్ ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జితేందర్ రావు, ఉపాధ్యక్షులు సిహెచ్ దేవరాజ్, విష్ణు, కోశాధికారి పంపరి నాగరాజు, ఫాహద్, జింక శ్రీధర్,కమటాల విజయ్, దెబ్బేటి ప్రవీణ్, శ్రీరామోజు వేణు, సంటి రాజేందర్, షబ్బీర్ గంగాధర్, పందుగ స్వామి, నవీన్, ఆసీమ్, లక్ష్మీనారాయణ, రాము పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే, నక్ష భూములపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ శాఖ కార్యదర్శి

**పెద్దపల్లి, జూలై-09 (వుదయం ప్రతినిధి)**



భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. భూముల రీ సర్వే,నక్ష భూముల అంశాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్ కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు. డీజీపీఎస్ ,రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు.రీసర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు.రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని, సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటులో ఉందని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు. రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో అసాధారణ జాప్యం పై ఉన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, సాధారణ విధులు నిర్వహించడానికి కోర్టు ఆదేశాలు అవసరమా అని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు.ప్రస్తుతం ప్రతి అధికారి వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై హైకోర్టు వివరణ కోరుతోందని, స్పందించేందుకు నాలుగు వారాల గడువు లభించిందన్నారు. రెవెన్యూ కార్యాలయంలోనూ భూ భారతి దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో రెండు కొత్త తహసీల్దార్ కార్యాలయ భవనాలకు పరిపాలనా అనుమతులు లభించాయని, ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ డిఆర్ఓ రాజేశ్వరి కలెక్టరేట్ ఏవో బి ప్రకాష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆఫీసర్ సోమేశ్వర్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి పునశ్చరణ శిక్షణ



**కరీంనగర్, జూలై 9 (వుదయం ప్రతినిధి):**

ఆపదలో ఉన్న వారికి సకాలంలో అత్యవసర వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడే 108 అంబులెన్స్ సిబ్బందికి మరింత నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కరీంనగర్ లోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ప్రత్యేక పునశ్చరణ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని 108 అంబులెన్స్ సర్వీసుల్లో విధులు నిర్వహిస్తున్న పైలట్లు, ఈఎంటీ లకు ఈ శిక్షణ ఇచ్చారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులను,ప్రమాద బాధితులను ఆసుపత్రులకు తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధునాతన వైద్య పరికరాల వినియోగంపై నిపుణులు సిబ్బందికి అవగాహన కల్పించారు.ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు గోల్డెన్ అవర్ లో అందించే వైద్యం ఎంతో కీలకమని శిక్షకులు పేర్కొన్నారు. గుండెపోటు వచ్చిన వారికి అందించే సీపీఆర్ విధానం, ఊపిరాడక ఇబ్బంది పడే వారికి కృత్రిమ శ్వాస అందించడం, రక్తస్రావాన్ని అరికట్టడం వంటి అంశాలపై ఈఎంటీ లకు ప్రాక్టికల్ డెమోల ద్వారా శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా గర్భిణులకు మార్గ మధ్యంలోనే ప్రసవం చేయాల్సి వస్తే చాకచక్యంగా ఎలా వ్యవహరించాలనే దానిపై ప్రత్యేక మెళకువలు నేర్పించారు.ట్రాఫిక్ ఎక్కువగాఉన్న సమయంలో, గ్రామీణ ప్రాంతాల్లో ఆపదలో ఉన్న వారి వద్దకు తక్కువ సమయంలో సురక్షితంగా ఎలా చేరుకోవాలనే అంశాలపై పైలట్లకు దిశానిర్దేశం చేశారు.వాహనాల నిర్వహణ, జీపీఎస్ వ్యవస్థ వినియోగం,రోడ్డు నిబంధనల పాటింపుపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేసి బాధితులకు మెరుగైన సేవలు అందిస్తారని 108 సేవల జిల్లా నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. విధుల్లో అంకిత భావంతో పనిచేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఈ సందర్భంగా సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా. నాగేందర్, జగిత్యాలజిల్లామేనేజర్ ఆశోద ఐలయ్య, పైలెట్ ట్రైనర్ మహేష్,ఈఎంటీ ట్రైనర్ సుమన్, కరీంనగర్ జిల్లాల మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్, పెద్దపెల్లి మేనేజర్ కుమారస్వామి, సిరిసిల్ల మేనేజర్ అరుణ్, జగిత్యాల108 పైలెట్స్, ఈఎంటిస్, ఇతర జిల్లాల పైలెట్స్, ఈఎం టీస్ పాల్గొన్నారు.

## విపత్తుల వేళ ఎస్డీఆర్ఎఫ్ సేవలు కీలకం

### అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల, జూలై 09 (వుదయం ప్రతినిధి):**



విపత్తులు, వరదల సమయంలో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్డీఆర్ఎఫ్) సేవలు అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ఎప్పుడైనా అత్యవసర సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్‌లో ఉన్న 17వ బెటాలియన్‌లో గురువారం ఎస్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో విపత్తులు, వరదల సమయంలో వినియోగించే యంత్రాలు, రక్షణ పరికరాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథులుగా హాజరై పరికరాలను పరిశీలించారు.బాధితులను గుర్తించే కెమెరా, రిమోట్ కంట్రోల్ లైఫ్‌బోయ్, లైట్ మాస్ట్, రోటరీ కట్టింగ్ మెషీన్, లిఫ్టింగ్ బ్యాగ్, పీవీసీ రక్షణ దుస్తులు, హైడ్రాలిక్ స్ప్రెడర్ కట్టర్ తదితర పరికరాల పనితీరును అధికారులు వివరించారు. గత ఏడాది వరదల సమయంలో కామారెడ్డి, వరంగల్ తదితర జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్ అందించిన సేవలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎగువ మానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ, మల్కపేట రిజర్వాయర్లు ఉన్నందున వర్షాకాలంతో పాటు సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వరదల ముప్పు ఉండే అవకాశం ఉందన్నారు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వినియోగించాల్సి ఉంటుందని చెప్పారు. విపత్తుల సమయంలో ప్రతి నిమిషం కీలకమని, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, ఎస్డీఆర్ఎఫ్ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. గతఏడాది వరదల సమయంలో ఉత్తమ సేవలు అందించిన ఎస్డీఆర్ఎఫ్ బృందం, అధికారులను అభినందిస్తూ ఇదేస్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఎస్పీమహేష్ బి. గితే మాట్లాడుతూ వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని సూచించారు. గతంలో వరదలతో ప్రభావితమైన ప్రాంతాలను ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. విపత్తుల సమయంలో ఉపయోగించే పరికరాలతో తరచూ మాక్‌డ్రిల్‌లు నిర్వహించాలని, అవసరమైన యంత్రాలు, పరికరాలను ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ, అడిషనల్ కమాండెంట్ ఎం.ఐ. సురేష్, అసిస్టెంట్ కమాండెంట్ సురేష్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్డీఆర్ఎఫ్ ఆర్ఐ బండి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే నక్ష భూములపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్: రెవెన్యూ శాఖ కార్యదర్శి

**జగిత్యాల జులై 09 (వుదయం ప్రతినిధి)**



భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు భూముల రీ సర్వే నక్ష భూముల అంశాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్ కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు డీజీపీఎస్ రోవర్స్ జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఆయా గ్రామ సభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు జూనియర్ అసిస్టెంట్లు సీనియర్ అసిస్టెంట్లు ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటులో ఉందని వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో అసాధారణ జాప్యంపై ఉన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ సాధారణ విధులు నిర్వహించడానికి కోర్టు ఆదేశాలు అవసరమా అని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రతి అధికారిని వివరణ కోరుతోందని స్పందించేందుకు నాలుగు వారాల గడువు లభించిందన్నారు. రెవెన్యూ కార్యాలయం లోనూ భూ భారతి దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా భూ భారతి వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు బఫరింగ్ సమస్యలు ఎదురవుతున్నాయని కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు పరిష్కరించిన అనేక దరఖాస్తులను కూడా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయలేని పరిస్థితి నెలకొందని ఈ సాంకేతిక సమస్యలు పరిష్కారమైతే పెద్ద సంఖ్యలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించగలమని తెలిపారు. జిల్లాలో భూధార్ ప్రాజెక్టు కింద ఎంపికైన 70 గ్రామాల్లో ఇప్పటివరకు 5 గ్రామ సభలు నిర్వహించామని మరో 65 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రతి రోజు రెండు గ్రామ సభలు నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏడి (ల్యాండ్ సర్వే)కు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత ఏడి (ల్యాండ్ సర్వే) కృష్ణ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఫారముల ఆన్ లైన్ వెంట వెంటనే పూర్తి చేయాలి: కలెక్టర్

**నిర్మల్ జిల్లా 9 జూలై, (వుదయం ప్రతినిధి)**



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం బాసర, తానూర్, కుబీర్, మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా బాసర గ్రామపంచాయితీ ఆవరణలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పరిశీలించారు. గడువు లోగా ఎస్ఐఆర్ ఫారముల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ఫారంలను పూరించుటలో ఓటర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటివరకు పూర్తయిన ఎస్ఐఆర్ ఫారముల డిజిటలీకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలు క్షేత్రస్థాయిలో ఓటర్లకు ఎస్ఐఆర్ విషయంలో సహాయం చేయాలన్నారు. సూపర్వైజర్లు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం తానూరు మండలం సింగన్ గావ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. మొత్తం పంపిణీచేసిన ఫారములు, ఇప్పటివరకు, తిరిగి తీసుకున్న ఫారములు, పూర్తి చేసిన డిజిటలైజేషన్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కుబీర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు.



## గుంటుక మహేష్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం...

కోరుట్ల జులై 09 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు లయన్ గుంటుక మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం కోరుట్ల సాయిబాబా ఆలయంలో అన్నదానం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ గుంటుక మహేష్ కార్యదర్శి లయన్ బెజ్జంకి శ్రీనివాస్ రావు కోశాధికారి లయన్ పోలాస రవీందర్ లయన్ గంద్ర అజయేందర్ రావు లయన్ మంచాల జగన్ లయన్ పడాల నారాయణ గౌడ్ లయన్ ఏలిశెట్టి భూమారెడ్డి లయన్ మండలోజు రవీందర్ లయన్ కొమ్ముల జగపతి రెడ్డి లయన్ కల్లెం గంగారెడ్డి లయన్ పోతుకూరి రవీందర్ రెడ్డి లయన్ చెన్న శ్రీనివాస్ లయన్ కుడెల రాజేంద్ర ప్రసాద్ లయన్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల నివారణ కు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

### మున్సిపల్ కమిషనర్ వీ రాఘవేంద్ర





కోరుట్ల జులై 09 (వుదయం ప్రతినిధి) వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వీ రాఘవేంద్ర కోరారు గురువారం పట్టణంలోని 2వ వార్డులో పారిశుద్ధ్య పనులు డ్రై డే యాంటీ లార్వా చర్యలను ఆయన స్వయంగా పరిశీలించారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఇళ్లలో పాత టైర్లు కూలర్లు కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు నీటి నిల్వలపై యాంటీ లార్వా స్ప్రేలు చల్లాలని ఆయిల్ బాల్స్ వెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు అలాగే ప్రతిరోజు డ్రై డే నిర్వహించాలని పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ అశోక్ జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచాలి

### జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన

మంథని, జూలై 9: (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెరిగేలా అధ్యాపకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన సూచించారు. గురువారం మంథనిలోని బాలికల, బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె, విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించి అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం తరగతి గదులు, విద్యార్థుల నోట్‌బుక్స్, కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు బాలోజీ, ఉషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయి లో ఓటర్లకు ఇంకా చేరని ఫారాలు

- సెంటర్ లు వదలని అంగన్వాడీలు
- నిరక్షరాస్యత తో తోలగని సందేహాలు

జగిత్యాల జులై 09(వుదయం ప్రతినిధి) కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహించాలని భావిస్తున్నా కొందరు అంగన్వాడీ టీచర్ల నిర్లక్ష్యం సెంటర్ లు వదలని తీరుతో ఎందరికో సర్ దరఖాస్తులు చేరడం లేదన్నట్లు తెలిసింది జగిత్యాల పట్టణంలోని 53 వార్డుల్లో ఉన్న అంగన్వాడీ సెంటర్లలోని టీచర్లు నేరుగా ఓటర్ల ఇంటికి వెళ్లి దరఖాస్తు ఫారాలను అందించాలని ఆదేశాలున్నట్లు తెలిసింది కాని కొందరు టిచర్లు నిబంధనలను పాటించకుండా సెంటర్ లు వదలడం లేదు ఇప్పటికైనా అధికారరులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి ఓటరుకు పారాలు అందేలా చూడాలని ఓటర్లు కోరుకుంటున్నారు

# గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

### –జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ఇందిరమ్మ గృహాల అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి**

**ఎంపీడీవోలు సమన్వయంతో పారదర్శకంగా గృహాల ధృవీకరణ పూర్తి చేయాలి**

పెద్దపల్లి, జూలై 09(వుదయం) :గ్రామాల సమగ్రాభివృద్ధికి గ్రామాల అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని, చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, మంజూరైన నిధులతో పూర్తయిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి, పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల పని దినాలు కల్పించాలని, తద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ?ప్రతి గ్రామ పంచాయతీ రాబోయే మూడు సంవత్సరాల కాలానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ను రూపొందించుకోవాలని, ఇది కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఇందిరమ్మ కమిటీ ప్రతిపాదించిన గృహాల అర్హుల జాబితాను గెజిటెడ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ





ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) సమన్వయ బాధ్యతలు చేపట్టి, తమ పరిధిలోని గెజిటెడ్ అధికారులకు గృహాల ధృవీకరణ బాధ్యతలను కేటాయించాలని ,ధృవీకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ నరేందర్, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో రైతుల ఆదాయానికి బాట

### : పెద్దపల్లిలో మెగా ప్లాంటేషన్

పెద్దపల్లి జులై 09 (వుదయం) : గురువారం రోజున పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం లోని కోడూరుపాక గ్రామములో ని వాగుడ్డుపల్లి లో శ్రీ దేవవారనేని రాజేశ్వర్ రావు వ్యవసాయ భూమి లో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో లో మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా తన 20 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఆయిల్ పామ్ రీసర్చ్ (ఐఐఓపీఆర్ ) ఆంధ్రప్రదేశ్ లోని పెద్దవేగి ఏలూరు నుండి ఆ సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాంచంద్రుడు హాజరై రైతులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది, ఈ సందర్బంగా మాట్లాడుతు ఆయిల్ పామ్ ఒక దీర్ఘకలికా పంట అని నాటిన మొదటి మూడవ సంవత్సరాలనుండి పంట చేతికి వస్తుందని సరైన నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం పాటించానేట్లయితే రైతులకు ఘననీయమైన దిగుబడులు వస్తాయని నీటి వసతి వున్న రైతులు ఆయిల్ పామ్ వైపు ముందుకు రావాలని చూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నకల్వల ఫాక్స్ చైర్మన్ దేవరానేని మోహన్ రావు జిల్లా ఉద్యాన ఉపట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ ,,తిరుమల ఆయిల్ పామ్ సీఈఓ కేషు కల్యాంకర్ , ప్రజాప్రతినిధులు,ఉద్యాన అధికారులు సుంకె మహేష్,, ఉద్యాన విస్తరణ అధికారులుమహేష్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ మరియు రైతులు రాజేశ్వర్ రావు, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు





## సాత్రాజ్‌పల్లి బ్లాక్ -2ను సింగరేణికి అప్పగించినందుకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు



మల్హర్‌రావు, జూలై 9 (వుదయం ప్రతినిధి ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని సాత్రాజ్‌పల్లి బ్లాక్--2 బొగ్గు గనిని సింగరేణి సంస్థకు కేటాయించినందుకు తాడిచెర్ల గ్రామపంచాయతీ ప్రజల తరపున సర్పంచ్ బండి స్వామి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజుగౌడ్, పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాత్రాజ్‌పల్లి ప్రాంతంలో బొగ్గు నిల్వలను గుర్తించిన తర్వాత గత కొన్నేళ్లుగా సర్వేలు నిర్వహించారని, ఈ బ్లాక్‌ను ప్రైవేటు సంస్థలకు కాకుండా సింగరేణి సంస్థకే అప్పగించాలని కార్మిక సంఘాలు, సింగరేణి యూనియన్లు నిరంతరం పోరాటాలు, సమావేశాలు నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చాయని గుర్తు చేశారు. ఈ క్రమంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాత్రాజ్‌పల్లి బ్లాక్--2ను సింగరేణికి కేటాయించేందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణతో పాటు ఈ అంశంలో కృషి చేసిన ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు గని అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తాడిచెర్ల గ్రామపంచాయతీ ప్రజల తరపున సర్పంచ్ బండి స్వామి, ఉపసర్పంచ్ బొబ్బిలి రాజుగౌడ్, పాలకవర్గ సభ్యులు సింగరేణికి బ్లాక్--2 కేటాయింపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గోదావరిఖనిలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

- ♦ రామగుండాన్ని పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్
- ♦ స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక హెచ్చరిక.. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమం ఉధృతం




పెద్దపల్లి , జూలై 9 (వుదయం కరస్పాండెంట్):గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలకు పరిపాలనా సేవలు మరింత చేరువయ్యేలా గోదావరిఖని పట్టణంలోనే అర్బన్ తహసీల్దార్ (ఎంఆర్వో) కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు రామగుండాన్ని పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం గోదావరిఖని చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఐక్యవేదిక ప్రతినిధులు మద్దెల దినేష్, డాక్టర్ దుర్గం నగేష్, అయిత శివకుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజల పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు ఏర్పాటు చేసినప్పటికీ, రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని ప్రజల అవసరాలను మాత్రం విస్మరించారని విమర్శించారు. అన్ని అర్హతలు, రవాణా సౌకర్యాలు ఉన్నప్పటికీ స్వార్థ రాజకీయాల కారణంగా గోదావరిఖనికి దక్కాల్సిన జిల్లా కేంద్ర హోదా పెద్దపల్లికి వెళ్లిపోయిందని వారు పేర్కొన్నారు. రామగుండాన్ని రెవెన్యూ డివిజన్‌గా అభివృద్ధి చేస్తామని అప్పట్లో పాలకులు ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం రామగుండం నియోజకవర్గ పరిధిలోని 60 డివిజన్లలో సుమారు 1.78 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారని, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధిత సేవలు, ఇతర రెవెన్యూ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో విద్యార్థులు, ఉద్యోగార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణ వ్యయం, సమయ వృథాతో పాటు రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరిఖని పట్టణంలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేస్తే లక్షలాది మంది ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని, అలాగే రామగుండాన్ని పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడం ద్వారా పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత మంత్రులు, జిల్లా కలెక్టర్, రెవెన్యూ శాఖ అధికారులు ప్రజల చిరకాల డిమాండ్‌ను వెంటనే నెరవేర్చాలని వారు కోరారు. లేనిపక్షంలో రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, కార్యదర్శి కొంకటి రవి, కంది సుజాత, సరిత లక్ష్మి, రామాదేవి, మండల శ్రీనివాస్, షీరీష, శుశీల, శారద, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిపై అక్రమ పట్టా ఆరోపణలు

**. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి**

**ఆర్‌డీఓకు సామాజిక కార్యకర్త బొల్లంపల్లి సంతోష్ కుమార్ ఫిర్యాదు**





మంథని, జూలై 1( వుదయం):ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని బ్యాంకు రుణం పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త బొల్లంపల్లి సంతోష్ కుమార్ ఆర్‌డీఓకు ఫిర్యాదు చేశారు.

శుక్రవారం మంథని ఆర్‌డీఓకు సమర్పించిన ఫిర్యాదులో, ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 618/41/1లో ఉన్న 3 ఎకరాల 19 గుంటల అసైన్డ్ ప్రభుత్వ భూమిని అల్లం కోమలత నిబంధనలకు విరుద్ధంగా తన పేరిట పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. అదే భూమిని ఆధారంగా చూపించి బ్యాంకు రుణం పొందడంతో పాటు, రుణమాఫీ ప్రయోజనం కూడా పొందారని, అలాగే రైతుబంధు, పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాల లబ్ధిని కూడా పొందుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు పేదల సంక్షేమం, ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సి ఉండగా, అక్రమ మార్గాల్లో పట్టాలు పొందడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరుగుతోందని సంతోష్ కుమార్ తెలిపారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, బ్యాంకింగ్ శాఖల అధికారులు సమగ్ర విచారణ నిర్వహించి,

అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా మంజూరైన పట్టాను రద్దు చేసి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కవిత చేసిన ఆరోపణలపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశించాలి...

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ని కోరిన ఎంపీ ధర్మపురి అర్వింద్

కోరుట్ల జులై 09 (వుదయం ప్రతినిధి) స్వయంగా కెసిఆర్ కుటుంబ సభ్యురాలు ఇంటి మనిషి కవిత బిఆర్ఎస్ పార్టీ కేటీఆర్ హరీష్ రావు.ల మీద చేసిన అవినీతి క్విడ్ ప్రో కో ఆరోపణల మీద సిబిఐ చేత వెంటనే విచారణ జరిపించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు

బీఆర్ఎస్ పార్టీ నిధులు క్విడ్ ప్రో కో లావాదేవీలు ప్రదీప్ కన్స్ట్రక్షన్స్ తో జరిగినట్లు ఆరోపించిన ఒప్పందాలు ఫీనిక్స్ సంస్థకు రాజకీయ అండ గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ఆంధ్రా కాంట్రాక్టర్లకు భూముల కేటాయింపులపై కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు ఈ ఆరోపణలు ప్రజా ప్రయోజనాలకు సంబంధించినవని వీటిపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్వతంత్ర సీబీఐ దర్యాప్తు జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి మీద దర్యాప్తును సిబిఐ కి అప్పగించడంలో జరిగిన జాప్యం ఈ కార్ రేసులో అవినీతికి పాల్పడ్డట్టు ఆధారాలున్నా విచారణ చేపట్టకుండా కేటీఆర్ ని రక్షించడం ఫోన్ టాపింగ్ కుంభకోణం బాధ్యులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోపోవడం వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని ప్రజలు ఇప్పటికే శంకిస్తున్నారని కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని ప్రజలు భావిస్తున్నారని అర్వింద్ పేర్కొన్నారు

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలంటే ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని. పూర్తి పారదర్శకతతో నిజానిజాలను వెలుగులోకి తీసుకువచ్చి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు

# చక్కని ఆరోగ్యం

## మంచిదని ఫుల్లుగా తాగుతున్నారా..?



అతిగా నీరు తాగడం మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచి, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి హానికరం. తరచుగా మూత్రవిసర్జన, వాపు, తలనొప్పి వంటి లక్షణాలు అధిక హైడ్రేషన్‌ను సూచిస్తాయి. వయస్సు, బరువు, శారీరక శ్రమను బట్టి రోజుకు 2–3 లీటర్లు తాగడం సరిపోతుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాల కోసం సమతుల్య జీవనశైలి అవసరం. రు ఎంత ఎక్కువ నీరు తాగితే అది శరీరానికి, పిండాలకు అంత మంచిదని చాలా మంది నమ్ముతారు.. ఇలానే రోజు మొత్తంలో ఎక్కువ నీరు తాగుతారు.. అయితే.. మూత్రపిండాల పని రక్తాన్ని శుభ్రపరచడం, శరీరం నుండి అవసరమైన, విషపూరిత పదార్థాలను వేరు చేయడం.. మూత్రం ద్వారా వాటిని విసర్జించడం. మనం తాగే నీరు ఈ ప్రక్రియలో సహాయపడుతుంది. కానీ నీటిని అధికంగా వినియోగించినప్పుడు, అది మూత్రపిండాలపై అధిక ఒత్తిడిని కలిగిస్తుంది.. శరీర సహజ సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఎక్కువ నీరు త్రాగడం వల్ల తరచుగా మూత్ర విసర్జన, వాపు, తలనొప్పి , అలసట, వికారం, కొన్నిసార్లు తలతిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందికి చేతులు, కాళ్ళు బరువుగా ఉండటం, నిద్ర పట్టడంలో ఇబ్బంది కలగవచ్చు. ఈ సంకేతాలు శరీరం అవసరమైన దానికంటే ఎక్కువ నీటిని తీసుకుంటున్నట్లు సూచిస్తాయి. ఢిల్లీ ఆర్‌ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి దీని గురించి సవివరంగా వివరించారు. ఒక వ్యక్తి నిరంతరం అవసరమైన దాని కంటే ఎక్కువ నీరు తాగినప్పుడు, మూత్రపిండాలు దానిని పదే పదే ఫిల్టర్ చేయాల్సి వస్తుంది. ఇది మూత్రపిండాల సామర్థ్యంపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. అధిక నీరు శరీరంలోని ఉప్పు, ఇతర ఎలక్ట్రోలైట్‌ల సమతుల్యతను దెబ్బతీస్తుంది.. దీని వలన సోడియం స్థాయిలు తగ్గుతాయి. ఈ స్థితిలో, కణాలలో నీరు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది, ఇది మెదడు, కండరాలకు హానికరం కావచ్చు. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, మూత్రం చాలా పాలిపోయినట్లు కనిపించడం లేదా తరచుగా మూత్రవిసర్జన చేయడం కూడా ఒక సంకేతం కావచ్చు. ఇది చాలా కాలం పాటు కొనసాగితే, ఇప్పటికే బలహీనమైన మూత్రపిండాలు ఉన్నవారిలో సమస్య మరింత తీవ్రమవుతుంది. అందువల్ల, ఎక్కువ నీరు త్రాగడం వల్ల మూత్రపిండాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుంది.. అని వివరించారు. నీటి అవసరాలు ప్రతి వ్యక్తికి ఒకేలా ఉండవు. అవి వయస్సు, బరువు, వాతావరణం, శారీరక శ్రమ, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా, రోజుకు 2 నుండి 3 లీటర్ల నీరు సరిపోతుందని భావిస్తారు. వేడి వాతావరణంలో లేదా రు అధికంగా చెమట పట్టినట్లయితే ఈ మొత్తాన్ని కొద్దిగా పెంచవచ్చు. దాహం వేసినప్పుడు నీరు త్రాగడం, మూత్రం రంగును గమనించడం సులభమయిన మార్గం.. లేత పసుపు రంగు సాధారణమైనదిగా పరిగణించబడుతుంది. మూత్రం స్పష్టంగా, తరచుగా వస్తూ ఉంటే, అది అధిక హైడ్రేషన్‌కు సంకేతం కావచ్చు. వైద్యుడిని సంప్రదించకుండా రు ఎక్కువ నీరు తాగే అలవాటును పెంచుకోకూడదు. మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నీరు మాత్రమే కాదు, సమతుల్య జీవనశైలి కూడా అవసరం. ఉప్పు తీసుకోవడం పరిమితం చేయండి.. వేయించిన ఆహారాలను నివారించండి. క్రమం తప్పకుండా భోజనం చేయండి.. తగినంత నిద్ర పొందండి. వైద్యుడిని సంప్రదించకుండా ఎక్కువ కాలం నొప్పి నివారణ మందులు తీసుకోవడం మానుకోండి.. ఎందుకంటే అవి మూత్రపిండాలను దెబ్బతీస్తాయి. రక్తపోటు, చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా ముఖ్యం.

## క్యాన్సర్ వస్తే కనిపించే లక్షణాలు

క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ప్రాణాలను రక్షిస్తుంది. చాలా మంది నిర్లక్ష్యం చేసే 10 ముఖ్యమైన క్యాన్సర్ లక్షణాలను



అమెరికన్ క్యాన్సర్ సొసైటీ వెల్లడించింది. బరువు తగ్గడం, జ్వరం, అలసట, చర్మ మార్పులు వంటివి ఈ సంకేతాలలో కొన్ని. ఈ లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం. క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా విజయవంతమైన చికిత్సకు అవకాశాలు పెరుగుతాయి. చాలా మంది సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేసే కొన్ని లక్షణాలు వాస్తవానికి క్యాన్సర్ తొలి సంకేతాలు కావచ్చు. అమెరికన్ క్యాన్సర్ సొసైటీ వెల్లడించిన ప్రకారం, ప్రజలు తరచుగా పట్టించుకోని 10 రకాల క్యాన్సర్ లక్షణాలను వివరంగా తెలుసుకుందాం. ఈ సంకేతాలపై అవగాహన కలిగి ఉండటం, సకాలంలో వైద్య సలహా తీసుకోవడం ప్రాణాలను కాపాడుతుంది. 1. అకస్మాత్తుగా బరువు తగ్గడం: క్యాన్సర్ సోకిన వారిలో చాలా మంది ఐదు కిలోలు లేదా అంతకంటే ఎక్కువ బరువు అకస్మాత్తుగా తగ్గిపోతుంటారు. ప్యాంక్రియాస్, కడుపు, ఊపిరితిత్తులు మరియు అన్నవాహిక క్యాన్సర్లలో ఇది సాధారణంగా కనిపిస్తుంది.2. తరచుగా జ్వరం: క్యాన్సర్ పుట్టిన తర్వాత లేదా ఇతర అవయవాలకు వ్యాప్తి చెందేటప్పుడు జ్వరం సాధారణంగా వస్తుంది. క్యాన్సర్ చికిత్సలు రోగనిరోధక వ్యవస్థను ప్రభావితం చేయడం వల్ల కూడా జ్వరం వస్తుంటుంది.3. అలసట: విశ్రాంతి తీసుకున్నప్పటికీ తగ్గని అలసట క్యాన్సర్ లక్షణాలలో ఒకటి. లుకేమియా వంటి కొన్ని క్యాన్సర్లలో అలసటే తొలి లక్షణంగా ఉంటుంది. పెద్దపేగు లేదా కడుపు క్యాన్సర్లు రక్తహీనతకు కారణమై అలసటను కలిగిస్తాయి.4. చర్మ మార్పులు:చర్మం రంగులో మార్పులు, ముఖ్యంగా నల్లగా మారడం (హైపర్‌పిగ్మెంటేషన్), పసుపు పచ్చగా మారడం (జాండిస్), ఎర్రబడటం, దురద రావడం వంటివి చర్మ క్యాన్సర్లు లేదా ఇతర క్యాన్సర్లకు సంకేతాలు కావచ్చు. 5. మల, మూత్ర విసర్జనలో మార్పులు: ఎక్కువ కాలం పాటు మలబద్ధకం, డయేరియా లేదా మలంలో మార్పులు పెద్దపేగు క్యాన్సర్‌కు సంకేతాలు కావచ్చు. మూత్రానికి వెళ్లేటప్పుడు నొప్పి, మూత్రంలో రక్తం, తరచుగా మూత్రవిసర్జన చేయాలనిపించడం లేదా తక్కువగా మూత్రం రావడం బ్లాడర్ లేదా ప్రోస్టేట్ క్యాన్సర్‌ను సూచిస్తాయి. 6. తగ్గని పుండ్లు లేదా గాయాలు: పుట్టుమచ్చలు పెరిగి రక్తం కారడం చర్మ క్యాన్సర్‌కు సంకేతం. నాలుగు వారాల కంటే ఎక్కువ కాలం చిన్న గాయాలు మానకపోతే వాటిపై దృష్టి పెట్టాలి. నోటి క్యాన్సర్ వల్ల నోటిలో పుండు త్వరగా మానదు. జననాంగాలపై పుండ్లు కూడా క్యాన్సర్ తొలిదశకు సంకేతం కావచ్చు.7. అసాధారణ రక్తస్రావం: మలంలో రక్తం పడితే అది పెద్దపేగు క్యాన్సర్ లేదా మలద్వార క్యాన్సర్‌కు సంకేతం. గర్భాశయ క్యాన్సర్ వల్ల విపరీతమైన రక్తస్రావం కావచ్చు. మూత్రంలో రక్తం కనిపించడం బ్లాడర్ లేదా కిడ్నీ క్యాన్సర్‌కు సంకేతం. రొమ్ము క్యాన్సర్ లక్షణాలలో చనుమొనల నుంచి రక్తం కారడం ఒకటి.8.శరీరంలో గడ్డలు లేదా గట్టిపడటం: చర్మంలో, రొమ్ముల్లో, వృషణాల్లో, గ్రంథుల్లో లేదా కణజాలాల్లో అసాధారణంగా గట్టిపడటం లేదా గడ్డలు ఏర్పడటం క్యాన్సర్ సంకేతం కావచ్చు.9. మింగడంలో ఇబ్బంది: ఆహారాన్ని లేదా నీటిని మింగడంలో ఇబ్బందులు అన్నవాహిక క్యాన్సర్, కడుపు క్యాన్సర్ లేదా గొంతు క్యాన్సర్‌కు సంకేతాలు కావచ్చు. 10.దీర్ఘకాలిక దగ్గు లేదా గొంతు బొంగురుపోవడం: మూడు వారాలు దాటినా దగ్గు తగ్గకపోతే ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు సంకేతం కావచ్చు. స్వరపేటిక లేదా థైరాయిడ్ గ్రంథిలో క్యాన్సర్‌కు గొంతు బొంగురుపోవడం ఒక లక్షణంగా ఉంటుంది.

## కాళ్ల నొప్పులు తగ్గాలంటే...

ఆఫీసుల్లో కాళ్లు వేలాడేసుకుని గంటల పాటు కూర్చోవడం, ఉద్యోగాల రీత్యా ఎక్కువ సేపు నిలబడే ఉండటం, దూరాభారాలు నడవడం, చాలా సమయం పాటు నిల్చొనే వంట చేయడం... కారణం ఏదైనా వీటన్నింటివల్లా మహిళలకు కాళ్ల నొప్పులు సహజం. ఇలాంటప్పుడు ఈ చిట్కాలు పాటిస్తే కాస్త ఉపశమనం కలుగుతుంది. నొప్పిగా ఉన్నప్పుడు కాళ్లకి కాస్త విశ్రాంతి ఇవ్వండి. ముఖ్యంగా ఎక్కువ సేపు నిలబడకుండా కూర్చోవడం మంచిది. నిద్రించేటప్పుడు కాళ్ల కింద రెండు దిండ్లు పెట్టుకోవాలి. ఇలా పాదాలను గుండె స్థాయి కంటే కొంచెం ఎత్తులో ఉంచితే వాపు, నొప్పి తగ్గుతాయి.

కాళ్ల వాపులు, కండరాల నొప్పులు ఉన్నప్పుడు హాట్ అండ్ కోల్డ్ థెరపీ చక్కగా పనిచేస్తుంది. ఐస్ ముక్కలను కాటన్ వస్త్రంలో చుట్టి 15 నిమిషాల పాటు నొప్పి ఉన్న చోట పెట్టండి. లేదంటే గోరువెచ్చని నీటిలో కొంచెం ఉప్పు వేసి కాళ్లు పెడితే రక్త ప్రసరణ మెరుగుపడి ఉపశమనం దొరుకుతుంది.

నువ్వుల నూనె లేదా ఆవనూనెను కొద్దిగా వేడి చేసి, కాళ్లకు సున్నితంగా మసాజ్ చేయడం వల్ల కండరాలు వదులవుతాయి. పసుపులోని యాంటీ–ఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. శరీరం డీహైడ్రేట్ అయితేకండరాల తిమ్మిర్లు వస్తాయి. కాబట్టి దాహం వేసినా లేకున్నా తగినన్ని నీళ్లు తాగడం మర్చిపోకండి.

రోజువారీ పనుల మధ్యలో చిన్నపాటి స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి. కూర్చున్న చోటే పాదాలను అటు ఇటు తిప్పడం, వేళ్లను కదిలించడం వంటివి కాళ్లను సౌకర్యంగా మారుస్తాయి. మడమల నొప్పి ఉంటే హీల్స్ వాడటం తగ్గించండి. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా నొప్పి, వాపు తగ్గకపోతే తప్పక వైద్యుల్ని సంప్రదించాలి.



## ఈ చేప తింటే ఆ సమస్యలన్నీ మాయం

అధిక రక్తపోటు, మధుమేహం, కొవ్వు సమస్యలతో సతమతమవుతున్నారా? అయితే చేపల ప్రియుల కోసం ఒక శుభవార్త.. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. పండుగప్ప చేపను తినడం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చని తేలింది. నాన్‌వెజ్ ప్రియుల బాగా ఇష్టంగా తినేది చేపలు. చేపల పులుసు, చేపల ఫ్రై అంటే చాలా మందికి పిచ్చి. అయితే రు మార్కెట్‌కు వెళ్లే ముందు ఈ విషయం తెలుసుకోండి. రు బరువు తగ్గాలని చూస్తున్నారా? లేదా కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవాలనుకుంటున్నారా? అయితే పండుగప్ప చేప ఆహారంలో ఉండాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. కొడువా చేప కేవలం రుచిలోనే కాదు ఆరోగ్య ప్రయోజనాల్లోనూ మేటి అని తేలింది. ముఖ్యంగా రక్తపోటును నియంత్రించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. 2017–18లో పశ్చిమ బెంగాల్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు నిర్వహించిన పరిశోధన ఫలితాలు గతేడాది విడుదలయ్యాయి. ఈ నివేదిక ప్రకారం.. పండుగప్ప చేప రక్తంలోని చక్కెర స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుందని స్పష్టమైంది. పండుగప్ప చేపలో ఉండే ఒమేగా–3, ఒమేగా–6 ఫ్యాటీ యాసిడ్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండె జబ్బులు, గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అంతేకాకుండా ఇందులోని ఒమేగా–3 ఆమ్లాలు మెదడు పనితీరును మెరుగుపరిచి, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఇది పిల్లల నుండి వృద్ధుల వరకు అందరికీ ఎంతో మేలు చేస్తుంది. ఈ చేపలో విటమిన్–ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగుపరచడమే కాకుండా వృద్ధులలో వచ్చే కంటిశుక్లం సమస్యను ఆలస్యం చేస్తాయి. అలాగే ఇతర చేపలతో పోలిస్తే ఇందులో విటమిన్–డి అత్యధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చడానికి, రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి తోడ్పడుతుంది. బరువు తగ్గాలని కఠినమైన డైట్ ఫాలో అయ్యేవారికి ఈవా చేప ఒక గొప్ప వరం. 100 గ్రాముల పండుగప్ప చేపలో సుమారు 22 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాల బలానికి అవసరం. సాల్మన్ చేపతో పోలిస్తే ఇందులో కేలరీలు సగం మాత్రమే ఉంటాయి. అధిక ప్రోటీన్, తక్కువ కేలరీలు ఉండటం వల్ల ఇది శరీరంలో అదనపు కొవ్వును కరిగించి, బరువు తగ్గడానికి దోహదపడుతుంది.



## కళ్లు.. కళగా..!

సరిపడినంత నిద్ర లేకపోవడం, ఉప్పు అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం, కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు.. మొదలైన వాటివల్ల కళ్ల చుట్టూ వాపు, కళ్ల కింద నల్లటి వలయాలు, కళ్లు అలసిపోయినట్లుగా కనిపించడం.. వంటివి గమనించవచ్చు. ఇవి కంటి అందాన్ని దెబ్బతీస్తాయి కూడా! ఈ క్రమంలో కొన్ని చిట్కా లు పాటించడం ద్వారా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందచ్చంటున్నారు నిపుణులు. కీరాదోసను పలుచని చక్రాల్లా కోసుకొని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. తర్వాత వాటిని బయటకు తీసి కళ్ల మీద పెట్టుకొని పది నిమిషాలు రిలాక్స్ అయి తే.. కళ్ల చుట్టూ ఉన్న వాపు తగ్గుతుందంటున్నారు నిపుణు లు. బంగాళాదుంప రసంలో దూదిని ముంచి కళ్ల కింద అప్లై చేసుకోవాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ విధంగా చేయడం వల్ల చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

రోజ్‌వాటర్‌లో ముంచిన దూదిని కళ్లపై పెట్టుకొని పలుచని వస్త్రంతో కప్పేయాలి. పావు గంట తర్వాత కళ్లను చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఫలితంగా కంటి అలసట నుంచి ఉపశమనం లభిస్తుందంటున్నారు నిపుణులు.



## వేసవిలో మజ్జిగ ఎక్కువగా తాగుతున్నారా?

వేసవికాలంలో చాలా మంది మజ్జిగ ఎక్కువగా తాగుతుంటారు. కొందరు సాధారణ మజ్జిగ తాగుతారు. మరికొందరు జీలకర్ర, ఇతర మసాలాలు, సుగంధ ద్రవ్యాలు కలిపి మసాలా మజ్జిగ తాగుతారు. కొందరు భోజనం తర్వాత, మరికొందరు రాత్రి భోజనం తర్వాత మజ్జిగ తాగుతారు. కానీ అందరూ మజ్జిగ తాగడం వల్ల ప్రయోజనం ఉండదు. ప్రతి ఒక్కరి శరీరంలో తలెత్తే సమస్యలు భిన్నంగా ఉంటాయి. కాబట్టి, సాధారణంగా మజ్జిగ తాగడానికి బదులుగా, మజ్జిగ తాగేటప్పుడు కొన్ని మార్పులు చేసుకోవడం అవసరం. ఆయుర్వేదంలో, మజ్జిగ తీసుకోవడం ప్రతి వ్యక్తి శరీర స్వభావాన్ని బట్టి భిన్నంగా ఉంటుంది. ఉదాహరణకు, వాత స్వభావం ఉన్నవారు మజ్జిగ తాగే ముందు కొన్ని మార్పులు చేసుకోవాలి. వాత స్వభావం ఉన్నవారు నేరుగా చల్లని మజ్జిగ తాగే బదులు 1 చిటికెడు ఉప్పు కలిపి మజ్జిగ తాగాలి. ఇలా చేయడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు తగ్గుతాయి. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. తరచుగా మజ్జిగ తాగిన వెంటనే టాయిలెట్‌కు వెళతారు. ఉప్పు లేదా నల్ల ఉప్పుతో మజ్జిగ తాగడం వల్ల తరచూ మూత్రానికి వెళ్లే వారికి సమస్య తగ్గుతుంది. ఇలా చేస్తే జీర్ణక్రియ బలంగా ఉంటుంది. సరిగ్గా తీసుకుంటే, వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలను సమతుల్యం చేయడంలో మజ్జిగ ప్రయోజనకరంగా ఉంటుంది. పిత్త స్వభావం ఉన్నవారు మజ్జిగను ఎలా తాగాలి?: పిత్త స్వభావం ఉన్నవారు చిటికెడు గ్రాన్యులేటెడ్ చక్కెరతో కలిపి మజ్జిగ తాగాలి. పిత్తాశయ రాళ్ళు శరీరంలో వేడిని సృష్టిస్తాయి. వాపు, ఆమ్లత్వాన్ని కలిగిస్తాయి. మజ్జిగ, గ్రాన్యులేటెడ్ చక్కెర మిశ్రమం శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది మంచి జీర్ణక్రియకు సహాయపడుతుంది. కఫ స్వభావం ఉన్నవారు మజ్జిగను ఎలా తాగాలి?: కఫ స్వభావం ఉన్నవారు మజ్జిగలో చిటికెడు సుంతను కలిపి తాగాలి. ఇది మజ్జిగ తాగిన వెంటనే కఫం బయటకు రాకుండా చేస్తుంది. గొంతు నొప్పి, ముక్కు మూసుకుపోవడం వంటి సమస్యలు తలెత్తవు, జీర్ణక్రియ మందగించదు. ఆయుర్వేదం ప్రకారం, ఏదైనా పానీయం లేదా ఆహార పదార్థం, ప్రభావం ఏ వ్యక్తిపైనా ఒకేలా ఉండదు. సరిగ్గా తీసుకుంటే, ఏదైనా ఆహార పదార్థం ఔషధంలా పనిచేస్తుంది. అందువల్ల, శరీర లోపాలు, ధోరణులను దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాలను తీసుకోవాలి. తద్వారా ఇది జీర్ణక్రియను సమతుల్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.



## ఆరోగ్యానికి ఏది మంచిది..?

ఆరోగ్యం పట్ల అవగాహన పెరగడంతో డైట్ చార్ట్‌లో సూపర్ ఫుడ్స్ హవా కొనసాగుతోంది. ముఖ్యంగా చియా సీడ్స్, గుమ్మడి గింజలు పోషకాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. అయితే బరువు తగ్గాలనుకునే వారు దేనిని ఎంచుకోవాలి? కండరాల పుష్టి కోసం ఏది మేలు చేస్తుంది? ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. సరైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధులను దూరం చేసుకోవచ్చనే అవగాహన అందరిలోనూ వస్తోంది. ఈ క్రమంలోనే సూపర్ సీడ్స్‌గా పిలిచే చియా గింజలు, గుమ్మడి గింజలు నేడు ప్రతి ఒక్కరి కిచెన్ డైట్‌లో భాగమవుతున్నాయి. అయితే ఈ రెండింటిలో ఏది శరీరానికి ఎక్కువ మేలు చేస్తుందనే విషయంలో చాలామందికి స్పష్టత ఉండదు. వాస్తవానికి ఈ రెండు గింజలు పోషకాల గనులే అయినప్పటికీ, వాటి పనితీరు, ప్రయోజనాలు వేర్వేరుగా ఉంటాయి. రు బరువు తగ్గాలని లేదా జీర్ణక్రియను మెరుగుపరుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటే చియా సీడ్స్ అద్భుతమైన ఎంపిక. వీటిలో గుమ్మడి గింజల కంటే సుమారు ఐదు రెట్లు ఎక్కువ ఫైబర్ ఉంటుంది. ఈ పీచు పదార్థం వల్ల ఆహారం తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతి కలుగుతుంది. తద్వారా అనవసరమైన ఆకలి తగ్గుతుంది. అంతేకాకుండా చియా గింజలు ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్, కాల్షియానికి ప్రధాన వనరులు. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా ఎముకల దృఢత్వానికి కూడా తోడ్పడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారిలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి ఇవి ఎంతగానో సహకరిస్తాయి. మరోవైపు కండరాల బలం, మానసిక ప్రశాంతత కోరుకునే వారికి గుమ్మడి గింజలు సరైన తోడుగా నిలుస్తాయి. చియా గింజలతో పోలిస్తే వీటిలో ప్రోటీన్ శాతం చాలా ఎక్కువ. శరీర కణాల మరమ్మత్తుకు, కండరాల నిర్మాణానికి ఈ ప్రోటీన్ అత్యవసరం. అన్నింటికంటే ముఖ్యంగా గుమ్మడి గింజల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడమే కాకుండా నరాలు, కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. రాత్రిపూట నిద్రలేమితో బాధపడేవారు ఈ గింజలను తీసుకోవడం వల్ల వీటిలోని ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ వల్ల ప్రశాంతమైన నిద్ర పడుతుంది. వీటిలో ఉండే జింక్ మరియు విటమిన్–ఇ రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా మారుతాయి. చివరగా ఈ రెండింటిలో ఏదో ఒకదానికే పరిమితం కాకుండా రెండింటినీ దైనందిన ఆహారంలో చేర్చుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల కు ఫైబర్, ప్రోటీన్, మెగ్నీషియం, ఒమేగా–3 వంటి అన్ని రకాల పోషకాలు సమతుల్యంగా అందుతాయి. అయితే తీసుకునే విధానంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. చియా గింజలను ఎప్పుడూ నేరుగా పొడిగా తినకూడదు వాటిని నీటిలో లేదా స్మూతీస్ వంటి ద్రవ పదార్థాల్లో కనీసం 20 నిమిషాలు నానబెట్టిన తర్వాతే తీసుకోవాలి. గుమ్మడి గింజలను పచ్చిగా లేదా దోరగా వేయించి స్నాక్స్‌లా తీసుకోవచ్చు. శరీర అవసరాలను బట్టి ఈ సూపర్ సీడ్స్‌ను డైట్‌లో భాగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండి.





## రూ.300 కోట్లతో నాగ్‌పూర్ విమానాశ్రయ విస్తరణ

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ లిమిటెడ్ ప్రకటించింది. ఇందుకు ప్రాథమిక పెట్టుబడిగా రూ.300 కోట్లు వెచ్చించనుంది. ప్రస్తుతం ఏటా 30 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఈవిమానాశ్రయానికి ఉంది. దీన్ని క్రమంగా 3కోట్లకు పెంచనున్నారు. గత నెలలోనే ఈ విమానాశ్రయ నిర్వహణ బాధ్యతలను జీఎంఆర్ చేపట్టింది. జీఎంఆర్ గ్రూపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌జీకే కిశోర్, నాగ్‌పూర్ ఎయిర్‌పోర్ట్ సీఈఓ శ్రీకాంత్ భండార్కర్ తమ ప్రణాళికలను వివరించారు. తమకు 30 ఏళ్లకు లీజు ఉండగా, తొలి ఎనిమిదేళ్ల ప్రణాళిక ద్వారా విదర్భ ప్రాంతానికి ఇదొక కీలక విమానాశ్రయంగా మారుతుందని కిశోర్ వివరించారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. బుధవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో భారీ నష్టాలను మూటగట్టుకున్న సూచీలు.. నేడు కోలుకున్నాయి. ముఖ్యంగా రియాలిటీ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, పీఎస్‌యూ బ్యాంక్ స్టాక్స్ రాణించడం సూచీలకు కలిసొచ్చింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్, నిఫ్టీ మిడ్‌క్యాప్ షేర్లు ఒకటిన్నర శాతం మేర రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 76,576.14 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,503.60) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో దాదాపు 800 పాయింట్ల లాభంతో 77,326.65 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 238.22 పాయింట్ల లాభంతో 76,741.82 వద్ద ముగిసింది. నిఫ్టీ 80.75 పాయింట్ల లాభంతో 23,962.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.40గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండిగో, ఎటర్నల్ షేర్లు రాణించాయి. ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 78.10 డాలర్లుగా ఉండగా.. బంగారం 4104 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## టీసీఎస్ లాభం రూ.13,349 కోట్లు..

ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4.61 శాతం వృద్ధితో రూ.13,349 కోట్ల నికర లాభాన్ని నమోదైనట్లు రెగ్యులేటరీ పేర్కొంది. గతేడాది ఇదే సమయంలో




కంపెనీ లాభం రూ.12,760 కోట్లుగా నమోదైంది. కంపెనీ ఆదాయం రూ.70,698 కోట్ల నుంచి 14 శాతం వృద్ధితో రూ.72,275 కోట్లకు పెరిగింది. తొలి త్రైమాసికానికి గానూ ఒక్కో షేరుకు రూ.12 చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. జులై 15ను రికార్డు డేట్‌గా ప్రకటించింది. గడిచిన మూడు నెలల్లో కంపెనీలో ఉద్యోగుల సంఖ్య 9,200 పెరిగింది. టీసీఎస్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య 5,93,798కి చేరింది. ఫలితాల నేపథ్యంలో టీసీఎస్ షేరు విలువ బీఎస్ఈలో 0.52 శాతం క్షీణించి రూ.2047.75కు చేరింది. 'భౌగోళిక రాజకీయ, స్థూల ఆర్థిక ప్రతికూలతలు ఉన్నా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మెరుగైన వృద్ధిని సాధించాం. గడిచిన త్రైమాసికంలో ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఎస్‌కేఎఫ్‌తో ప్రతిష్టాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాం. అదే సమయంలో 9.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.90,711 కోట్లు) విలువైన బలమైన ఆర్డర్ బుక్ నమోదు చేశాం. కీలక ఆదాయ విభాగాల్లో క్లయింట్‌లను చేర్చుకుంటూ ఏఐ వ్యాపారాన్ని 2.6 బిలియన్ డాలర్ల స్థాయికి చేర్చాం. ఏఐ, ఆధునికీకరణ, సైబర్‌సెక్యూరిటీ, సావరిన్ క్లౌడ్, ప్లాట్‌ఫారమ్ సింప్లిఫికేషన్‌లో పెట్టుబడుల వల్ల ఆర్డర్లు వస్తున్నాయి'' అని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ కృతి వాసన్ పేర్కొన్నారు.

## మెడ్‌టెక్ రంగంలో రూ.3.3 లక్షల కోట్ల అవకాశాలు



భారత మెడ్‌టెక్ రంగం 2030 నాటికి 35 బిలియన్ డాలర్ల (రూ.3.3 లక్షల కోట్ల) అవకాశాల్ని అందిస్తుందని అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ బెయిన్ అండ్ కంపెనీ నివేదిక వెల్లడించింది. అప్పటికి ఎగుమతులు కూడా 20% సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్)తో 8 బి.డాలర్ల (రూ.76,000 కోట్ల)కు చేరుకుంటాయని అంచనా వేసింది. ఏజెన్సీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ రీసెర్చ్ (ఏఎస్‌టీఏఆర్), ఎంటర్‌ప్రైజ్ సింగపూర్, జేపీ మోర్గాన్, ఎస్జీ గ్రోత్ క్యాపిటల్, సింగపూర్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) భాగస్వామ్యంతో 'బిల్డింగ్ గ్లోబల్ ఛాంపియన్స్: ది ఆసియా-పసిఫిక్ రీజియన్స్ నెక్ట్స్ మెడ్‌టెక్ వేవ్' పేరుతో బెయిన్ అండ్ కంపెనీ రూపొందించిన నివేదిక ప్రకారం.. మన దేశం నుంచి వైద్య పరికరాల ఎగుమతులు పెరుగుతున్నాయి. ఆసియా-పసిఫిక్ మెడ్‌టెక్ వ్యవస్థలో మన దేశానికి పెరుగుతున్న ప్రాధాన్యానికి ఇది ఒక సంకేతంగా భావించాలి. భారతదేశం వంటి అధిక వృద్ధి మార్కెట్లతో పాటు ఆసియా-పసిఫిక్ ప్రాంతం మెడ్‌టెక్‌కు ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన గిరాకీ కేంద్రాల్లో ఒకటిగా మారుతోంది. 'ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు భారత్ అడుగులు వేస్తున్న తరుణంలో, కొన్నేళ్లలో ఆరోగ్య సంరక్షణ రంగం గిరాకీ 10-12% సీఏజీఆర్‌తో 320 బి.డాలర్ల (సుమారు రూ.30.40 లక్షల కోట్ల)కు పైగా పెరుగుతుందని అంచనా. ఇది వైద్య సాంకేతికతలకు బలమైన మద్దతు అందిస్తుంద'ని బెయిన్ అండ్ కంపెనీ ఇండియా హెల్త్‌కేర్ అండ్ లైఫ్ సైన్సెస్ విభాగ అధిపతి, భాగస్వామి ధ్రువ్ సుఖాని పేర్కొన్నారు. 2024-25లో మన దేశం నుంచి వైద్య పరికరాల ఎగుమతులు 4 బి.డాలర్లు (రూ.38,000 కోట్లు)గా ఉన్నాయి. అదే సమయంలో అత్యాధునిక వైద్య పరికరాల దిగుమతులు 5.5 బి.డాలర్లు (సుమారు రూ.52,000 కోట్లు)గా నమోదయ్యాయి. గిరాకీ విషయానికొస్తే ప్రపంచ మార్కెట్ కంటే వేగంగా 6.9% వృద్ధితో 2030 నాటికి ప్రపంచ మెడ్‌టెక్ గిరాకీలో ఆసియా-పసిఫిక్ (ఏపీఏసీ) వాటా 132 బి.డాలర్ల (సుమారు రూ.12.5 లక్షల కోట్ల)కు చేరుకుంటుందని నివేదిక తెలిపింది.

## లోటె ఇండియా సహా 3 సంస్థలకు ఎఫ్ఎస్ఎస్ఏఐ నోటీసులు




ఆహార ఉత్పత్తులకు సంబంధించి తప్పుదోవ పట్టించే ప్రకటనలు, లేబులింగ్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడ్డాయంటూ లోటె ఇండియా, ఫెర్న్స్ ఎన్ పీటల్స్, కుబేరా ఫుడ్స్ సంస్థలకు ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) నోటీసులు జారీ చేసింది. ఎఫ్ఎస్ఎస్ చట్టం-2026 నిబంధనల ప్రకారం.. తాము ఎందుకు చర్యలు తీసుకోకూడదో 7 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆ సంస్థలను ఆదేశించింది. నిబంధనలకు తగ్గట్టుగా లేని లేబుళ్లను వాడటం, వివిధ ఆహార ఉత్పత్తులపై తప్పుదోవ పట్టించే లేబులింగ్ కారణంగా లోటె ఇండియాకు ఎఫ్ఎస్ఎస్ఏఐ నోటీసులు జారీ చేసింది. ఈ సంస్థ పలు మార్లు నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించింది. ముందస్తు అనుమతి తీసుకోకుండా కంపెనీ పాత పేరు 'లోటె ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్'గా ముద్రించిన లేబుళ్లను కంపెనీ ఉపయోగించిందని ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. చాకో పై విత్ మార్ష్‌మాలో, లోటె చాకో పై రియల్ ఆరెంజ్, లోటె చాకో పై చాకో బర్స్ట్‌లను పూర్తి శాఖాహార ఉత్పత్తులుగా ప్రచారం చేయడం ద్వారా వినియోగదార్లను తప్పుదోవ పట్టించిందని గుర్తించింది. 'పెపేరో క్రంచీ బిస్కెట్ స్టిక్స్', 'పెపేరో ఒరిజినల్ బిస్కెట్ స్టిక్స్'లపై నిర్దేశించిన పద్ధతిలో పోషకాహార సమాచారాన్ని పొందుపర్చలేదని తెలిపింది. లాలి బ్లిస్ లాలీపప్ (ఆరెంజ్, స్ట్రాబెర్రీ, కచ్చా మ్యాంగో ఫ్లేవర్స్) విషయంలో ఎఫ్ఎస్ఎస్ నిబంధనల ప్రకారం విటమిన్ స్థాయిల ప్రమాణాలను పాటించలేదు. ఫ్రూట్జ్ ఎక్లెయిర్స్ (మ్యాంగో, ఆరెంజ్, స్ట్రాబెర్రీ ఫ్లేవర్స్)లో పండ్ల ఉత్పత్తులేవీ లేనప్పటికీ, అవి పండ్లతో తయారైనట్లుగా తప్పుదోవ పట్టించే అభిప్రాయాన్ని కంపెనీ కలగజేసిందని ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్లడించింది. కుబేరా ఫుడ్స్ విషయానికొస్తే... 'సాఫ్ట్ అండ్ ఫ్రెష్ క్రీమ్ బన్ పైనాపిల్'పై తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు చేసిందని పేర్కొంది.

## నిస్సాన్ నుంచి టెక్టాన్ SUV..




మిడ్ సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని తీవ్రతరం చేస్తూ నిస్సాన్ ఇండియా టెక్టాన్ ఎస్‌యూవీని దేశీయ మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీని ధర రూ.10.49 లక్షల నుంచి (ఎక్స్‌షోరూమ్) ప్రారంభమవుతుంది. బుకింగ్‌లు ప్రారంభమయ్యాయని, జులై 20 నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయని కంపెనీ తెలిపింది. బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్‌ను తన కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్లు కంపెనీ ఈ సందర్భంగా ప్రకటించింది. నిస్సాన్ టెక్టాన్‌లో 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఇచ్చారు. ఇది 100 హెచ్‌పీ పవర్‌ను, 166 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 1.3 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ 163 హెచ్‌పీ పవర్‌ను, 280 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. 6 స్పీడ్ మాన్యువల్, 7 స్పీడ్ డీసీటీ (1.3 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌కు)తో వస్తోంది. 1.0 లీటర్ ఇంజిన్ కలిగిన మోడల్ లీటరుకు 19.4 కిలోమీటర్లు, 1.3 లీటర్ ఇంజిన్ లీటరుకు 18.5 కిలోమీటర్లు మైలేజీ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇంటీరియర్ పరంగా చూస్తే లోపల 10.1 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఇచ్చారు. వైర్‌లెస్ ఛార్జర్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, డ్యూయల్ జోన్ ఏసీ కంట్రోల్, పనోరమిక్ సన్‌రూఫ్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి సదుపాయాలు ఉన్నాయి. నిస్సాన్ టెక్టాన్‌లో ఎల్ఈడీ హెడ్‌లైట్స్, సి- ఆకారంలో డీఆర్ఎల్స్ ఉన్నాయి. 18 అంగుళాల అల్లాయ్ వీల్స్ ఇచ్చారు. ఆరు మోనోటోన్, ఐదు డ్యూయల్ టోన్ సహా 11 పెయింట్ స్కీమ్ ఆప్షన్లలో లభిస్తుంది. భారత సేఫ్టీ రేటింగ్ ఏజెన్సీ అయిన బీఎన్‌క్యాప్ నుంచి ఫైవ్‌స్టార్ రేటింగ్ పొందిన ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు ఉన్నాయి. ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్, టీపీఎంఎస్, 360 డిగ్రీ కెమెరా వంటివి ఉన్నాయి. లేన్ కీప్ అసిస్ట్, బ్లైండ్ స్పాట్ మానిటరింగ్ వంటి ADAS ఫీచర్లు ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న రెనో డస్టర్, టాటా సియారా, మారుతీ సుజుకీ విక్టోరిస్, టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్, హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్ వంటి మోడళ్లకు గట్టి పోటీ ఇవ్వనుంది.




## లార్డ్స్‌లో టీమ్‌ఇండియా మహిళా క్రికెటర్లు..



తొలిసారి లార్డ్స్ మైదానం మహిళల టెస్టు మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. శుక్రవారం నుంచి ఇంగ్లాండ్, భారత్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సందర్భంగా టీమ్‌ఇండియా మహిళా క్రికెటర్లు లార్డ్స్‌లో ఫొటోలు దిగారు. వాటిని బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది.

## ఇప్పటికీ స్నేహితుడే.. కానీ కలవను



యోగ్‌రాజ్ సింగ్.. యువరాజ్ సింగ్ తండ్రిగానే కాకుండా కోచ్‌గానూ సుపరిచితుడే. క్రికెటర్ దిగ్గజం కపిల్ దేవ్‌తో కలిసి దేశవాళీలోనూ ఆడిన మాజీ క్రికెటర్ కూడా. కానీ, కపిల్‌తోపాటు ఎంఎస్ ధోనిపై విమర్శలు చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తుంటాడు. యోగ్‌రాజ్ తరఫున యువరాజ్ గతంలో మాజీ కెప్టెన్లకు క్షమాపణలు కూడా చెప్పాడు. ఈ క్రమంలో తనపై యోగ్‌రాజ్ చేసిన విమర్శలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో కపిల్ దేవ్ స్పందించారు. అతడు తనకు ఇప్పటికీ స్నేహితుడేనని.. కాకపోతే అలాంటి వ్యక్తులను కలిసేందుకు ఇష్టపడనని వ్యాఖ్యానించారు. ''యోగ్‌రాజ్ సింగ్‌కు బదులు యువరాజ్ సింగ్ క్షమాపణలు చెప్పాడు. అలా చెప్పాల్సిన అవసరం అతడికి లేదు. అయినా ఇదంతా జరిగిపోయిన విషయం. యువీ గొప్ప క్రికెటర్. దేశానికి అతడు అందించిన సేవలను ఎప్పటికీ మరిచిపోలేం. ఆట మరింత పాపులర్ కావడంలో యువీ కూడా ముఖ్య భూమిక పోషించాడు. ఇప్పటికీ అభిమానులు అతడిని ప్రేమిస్తారు'' అని యువీపై కపిల్ ప్రశంసల వర్షం కురిపించారు. స్నేహితుడిగా మాత్రమే కపిల్‌ను హగ్ చేసుకుంటానని గతంలో యోగ్‌రాజ్ చేసిన వ్యాఖ్యలపై తాజాగా ఈ క్రికెట్ దిగ్గజం స్పందించారు. ''అసలు అతడేం చెప్పాలనుకుంటున్నాడో తెలియడం లేదు. ఇప్పటికీ నాకు అతడు స్నేహితుడే. నా వైపు నుంచి ఎలాంటి సమస్యా లేదు. కానీ, ఇలాంటి వ్యక్తులను కలిసేందుకు నేను ఇష్టపడను. సంతోషంగా ఉండేవారినే కలుస్తా. ఇలాంటి వ్యక్తులను ఎవరూ ప్రేమించరు. ఎవరికీ ఏదీ తేలిగ్గా రాదు. కొన్నిసార్లు మనకు వస్తుంది. మరికొన్నిసార్లు మన కుటుంబ సభ్యులకు అవకాశం దక్కుతుంది. దానితో సంతృప్తి పడాలి. అతడి కుమారుడు అద్భుతాలు చేశాడు.

నేను కూడా అతడిలాగే అసభ్యంగా మాట్లాడితే పరిస్థితి ఏంటి? జీవితంలో ఎన్నో ఒడుదొడుకులను చూశాం. చాలా మంది భారత జట్టులో ఆడాలని కోరుకుంటారు. అలాగే సినిమాల్లో ఛాన్స్‌ల కోసం ఎదురు చూస్తుంటారు. మిగతా వారితో పోలిస్తే నీకు (యోగ్‌రాజ్) ఎక్కువ అవకాశాలే దక్కాయి. అయినా సంతోషపడకపోతే.. ఎప్పటికీ ఇలాగే మిగిలిపోతావు'' అని కపిల్దేవ్ పలికాడు.

## ఎంబాపెకు పరాగ్వే సెనేటర్ వార్నింగ్



ఫ్రాన్స్ ఫుట్‌బాల్ సూపర్ స్టార్ క్లియాన్ ఎంబాపె, పరాగ్వే సెనేటర్ సెలెస్టే అమరిల్లా మధ్య వివాదం ముదురుతోంది. ఫిఫా ప్రపంచ కప్‌లో పరాగ్వేపై ఫ్రాన్స్ విజయం అనంతరం ఎంబాపెను అమరిల్లా టార్గెట్ చేశారు. దీనిపై ఆ ఫుట్‌బాలర్ సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించాడు. అతడి పోస్ట్‌పై తాజాగా అమరిల్లా అసభ్య పదజాలంతో చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. ఇవాళ అర్ధరాత్రి ప్రపంచ కప్‌లో మొరాకోతో క్వార్టర్ ఫైనల్‌లో ఫ్రాన్స్ తలపడనుంది. ఈ క్రమంలో ఎంబాపె వార్తల్లో నిలవడం గమనార్హం. ప్రిక్వార్టర్స్‌లో ఫ్రాన్స్ - పరాగ్వే జట్లు తలపడ్డాయి. చివరకు ఫ్రాన్స్ 1-0 ఆధిక్యంతో పరాగ్వేను ఓడించింది. ఎంబాపె 70వ నిమిషంలో గోల్ కొట్టి తన జట్టును గెలిపించాడు. మ్యాచ్ అనంతరం ఇరు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకొనేందుకు వచ్చారు. ఆ సమయంలో ఒర్లాండో గిల్ అనే కుర్రాడికి చేయి ఇచ్చేందుకు ఎంబాపె విముఖత ప్రదర్శించాడు. దీనిపై పరాగ్వే సెనేటర్ అమరిల్లా స్పందించారు. ''ఫ్రాన్స్ అంటే మానవ హక్కులకు తార్కాణం. రూసో, డెకార్టెస్, మాంటెస్క్యూ వంటి అద్భుతమైన వ్యక్తులు పుట్టిన నేల. అంత గొప్ప ఫ్రాన్స్‌ను.. ఆ దేశ సాంస్కృతిక, కళాత్మక, ప్రజాస్వామ్య వారసత్వాన్ని తగ్గించడం సరికాదు. ఫుట్‌బాల్‌లో ఎదుగుతోన్న ఓ కుర్రాడి పట్ల ఎంబాపె చూపించిన ధోరణి అత్యంత హేయమైనది'' అని ఆమె వ్యాఖ్యానించారు.

## త్వరలోనే అతడిని కెప్టెన్ చేస్తారు



ఇంగ్లాండ్‌తో నాలుగో టీ20 కోసం టీమ్‌ఇండియా సన్నద్ధమవుతోంది. మొదటిది రద్దవడం, ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచుల్లో ఓడిపోవడంతో భారత జట్టు సిరీస్‌ను కోల్పోయే ప్రమాదంలో ఉంది. ఇప్పుడీ మ్యాచ్‌లో గెలిస్తేనే కనీసం సిరీస్‌ను సమం చేసేందుకైనా అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో తుది జట్టు ఎంపిక ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. పెద్దగా ప్రభావం చూపించని తిలక్ వర్మను పక్కన పెట్టి సంజు శాంసన్‌కు అవకాశం ఇవ్వాలని క్రిష్ణమాచారి శ్రీకాంత్ (క్రిష్) సూచించాడు. అదే సమయంలో వైస్ కెప్టెన్‌గా ఉన్న తిలక్ వర్మ (Vice Captain Tilak Varma) ఇలాగే నెమ్మదిగా ఆడితే భవిష్యత్తులో సారథి అవుతాడంటూ చురకలంటించాడు. మరోవైపు మాజీ కోచ్ అభిషేక్ నాయర్ మాత్రం జట్టులో ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించడం గమనార్హం. 'తిలక్ వర్మ ఇప్పుడు జట్టుకు వైస్ కెప్టెన్. భవిష్యత్తులో కెప్టెన్ కూడా అయ్యే అవకాశం ఉంది. అతడు క్రీజ్‌లోకి వచ్చాక ఔట్ కాకూడదనే ఉద్దేశంతోనే ఆడుతున్నట్లు అనిపించింది. బంతి వేగం, బౌన్స్‌ను చూసి స్ట్రైకింగ్‌కు వెళ్లకూడదని భావించి ఉండొచ్చు. ఆ సమయంలో అతడికి ఏం చేయాలో తోచడం లేదు. అందుకే, తిలక్ స్థానంలో సంజును ఆడించడం కాస్త నయం. తిలక్‌ను మీరు ప్రధాన బ్యాటర్‌గా తీసుకున్నారు. ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కొనే విషయంలో అతడిని వెనుకేసుకొస్తున్నారు. తిలక్ కంటే ముందు అక్షర్ పటేల్‌ను బ్యాటింగ్‌కు పంపించారు. షార్ట్ పిచ్ బంతులకు వైస్ కెప్టెన్ ఇబ్బంది పడుతున్నాడని మేనేజ్‌మెంట్‌కు తెలుసు. అతడిని జట్టు నుంచి తప్పించాలని.. అప్పుడే మెరుగ్గా మారి వస్తాడని పదేపదే చెబుతున్నా. కానీ, అలా చేయడం లేదు'' అని క్రిష్ వ్యాఖ్యానించాడు.

## శ్రేయస్ భారత్ బెస్ట్ కెప్టెన్లలో ఒకరిగా నిలుస్తాడు: సోదరి శ్రేష్ఠ మద్దతు

టీ20 కెప్టెన్సీ చేపట్టిన తర్వాత శ్రేయస్ అయ్యర్ గెలుపు రుచి చూడలేదు. ఐర్లాండ్‌తో రెండు, ఇంగ్లాండ్‌తో రెండు టీ20ల్లో టీమ్‌ఇండియా ఓడిపోయింది. ఒక మ్యాచ్ రద్దు అయింది. దీంతో శ్రేయస్ కెప్టెన్సీపై నెమ్మదిగా సోషల్ మీడియాలో విమర్శలు మొదలయ్యాయి. అయితే, తన సోదరుడిపై వస్తోన్న విమర్శలను శ్రేయస్ సోదరి శ్రేష్ఠ కొట్టిపడేశారు. భారత్ తరఫున అత్యుత్తమ కెప్టెన్ అవుతాడంటూ మద్దతుగా నిలిచారు. ''ప్రతి క్రికెటర్ లేదా క్రీడాకారుడికి ఇలాంటి క్లిష్టదశ తప్పదు. దిగ్గజ క్రికెటర్లు సచిన్, విరాట్, రోహిత్.. ఇప్పుడు శుభ్‌మన్ గిల్ కూడా చాలా మ్యాచుల్లో ఓటములను చవిచూశారు. ఇప్పుడు కూడా టీమ్‌ఇండియాకు పరాజయాలు ఎదురయ్యాయి. కానీ, విమర్శకులు ఎప్పుడూ శ్రేయస్‌నే తప్పుబడుతూ ఉంటే.. సమస్య అతడిలో కాకుండా మీలో ఉండొచ్చు. శ్రేయస్ అద్భుతమైన ఆటగాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. అతడి వ్యక్తిత్వం చాలా భిన్నమైంది. జట్టుకు ఎంతో విలువైన సహకారాన్ని అందించగలడు. ఇప్పుడున్న దశ ఎల్లకాలం ఉండదు. త్వరలోనే విజయాలు వస్తాయి. ఇప్పుడు విమర్శిస్తున్నవారే.. శ్రేయస్‌ను భారత్‌లో అత్యుత్తమ సారథుల్లో ఒకరని ప్రశంసిస్తారు. అలా జరుగుతుందని అనిపిస్తోంది'' అని శ్రేష్ఠ వ్యాఖ్యానించారు. ఇవాళ రాత్రి 10 గంటలకు ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియా నాలుగో టీ20లో తలపడనుంది. ఇందులో గెలిస్తేనే కనీసం ఐదు టీ20ల సిరీస్‌ను సమం చేసేందుకు అవకాశాలు సజీవంగా ఉంటాయి. ఓడితే మాత్రం వరుసగా రెండో సిరీస్‌ను కోల్పోయినట్లు అవుతుంది. తుది జట్టు ఎంపిక ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సంజు శాంసన్‌కు అవకాశం ఇస్తారో లేదో చూడాలి.



# ఉదయం సినిమా

MOVIE TIME!

## 'వసుదేవసుతం' రిలీజ్ ట్రైలర్ విడుదల

**ఉదయం సినిమా :**
మాస్టర్ మహేంద్రన్, అంబికా వాణి జంటగా రెయిన్‌బో సినిమాస్ బ్యానర్ మీద ధనలక్ష్మి బాదర్ల నిర్మాణంలో వైకుంఠ్ బోను తెరకెక్కించిన చిత్రం 'వసుదేవసుతం'. ఈ సినిమాని జూలై 10న రిలీజ్ చేయబోతోన్నారు. ఇక రేపు (జూలై 10) మూవీ విడుదలవుతున్న తరుణంలో మరింత రిలీజ్ ట్రైలర్‌ను తీసుకు వచ్చారు మేకర్స్. సెన్సేషనల్ డైరెక్టర్ అజయ్ భూపతి ఈ రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. తారాగణం : మాస్టర్ మహేంద్రన్, అంబికా వాణి, జాన్ విజయ్, మైమ్ గోపి, సురేష్‌చంద్ర మీనన్, ఈశ్వర్య లక్ష్మి, తులసి, రాజీవ్ కనకాల, టార్జన్, రామరాజు, బధ్రమ్, జబర్దస్త్ రాంప్రసాద్, శివన్నారాయణ, దువ్వాసి మోహన్, సుమేత బజాజ్ తదితరులు.





## 'వదలా' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో జగపతి బాబు

**ఉదయం సినిమా :**
జగపతి బాబు, లయ, అకెళ్ల వి కృష్ణ, కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ్, చరిత చిత్ర ప్రొడక్షన్ 'వదలా' మిస్టరీ గ్రిప్పింగ్ ట్రైలర్ లాంచ్ వెర్సటైల్ యాక్టర్ జగపతి బాబు ఎమోషన్స్, మిస్టరీ, సస్పెన్స్ ఫ్యామిలీ థ్రిల్లర్ 'వదలా'తో సర్ప్రైజ్ చేయడానికి సిద్ధమవుతున్నారు. అకెళ్ల వి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో లయ, హృతికా శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. చరిత చిత్ర ప్రొడక్షన్ బ్యానర్‌పై కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ్ నిర్మించిన ఈ చిత్రం, ఆకట్టుకునే ఫస్ట్ గ్లింప్స్, మంచి ఆదరణ పొందిన టీజర్‌తో ఆసక్తిని పెంచింది. ఈ సినిమా జూలై 17న థియేటర్లలోకి రానుంది. తాజాగా చిత్ర బృందం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసింది.యోగి తన భార్య, ఇద్దరు పిల్లలతో ఎంతో ఆనందంగా జీవిస్తుంటాడు. పెళ్లై ఇరవై ఏళ్లు అయినా భార్యాభర్తల మధ్య ప్రేమ ఏమాత్రం తగ్గదు. అయితే వారి జీవితంలోకి పక్కింటికి వచ్చిన ఓ అమ్మాయి ప్రవేశించడంతో పరిస్థితులు పూర్తిగా మారిపోతాయి. యోగిపై ఆమెకు తీవ్ర స్థాయిలో వ్యామోహం పెరుగుతుంది. అతడిని ఎలాగైనా తన సొంతం చేసుకోవాలనే ఆలోచనతో ముందుకెళ్తుంది. ఇదే సమయంలో యోగి భార్యకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ రావడం, భర్తను వదిలేయాలని హెచ్చరించడం కథలో ఉత్కంఠను పెంచుతుంది.

## తారలు అసలు పేర్లు



జితేంద్ర

జితేంద్ర హిందీ నటుడు జితేంద్ర అసలు పేరు రవి కపూర్. 741942 న పంజాబ్ లోని అమృత్‌సర్ వద్ద అమర్‌నాథ్ కృష్ణ కపూర్ దంపతులకు జన్మించాడు . రాజేష్ ఖన్నాతో కలిసి ముంబైలోని సెయింట్ సెబాస్టియన్స్ గోవాన్ ఉన్నత పాఠశాలలో తరువాత సిద్ధార్థ్ కళాశాలలో చదువుకున్నాడు .
తండ్రికి గల చిత్ర పరిశ్రమకు ఆభరణాలను సరఫరా చేసే వ్యాపారం ద్వారా దర్శక నిర్మాత అది హిట్ కాలేదు. 1967లో రవికాంత్ నగాయిచ్ స్పై థ్రిల్లర్ ' ఫర్జ్' ( తెలుగులో వచ్చి హిట్ అయిన 'గూఢచారి 116' కి రీమేక్ ) బ్లాక్‌బస్టర్‌గా నిలిచి జీతేంద్రను స్టార్‌గా మార్చింది. అంతే కాదు దక్షిణాది చిత్రాల రీ మేక్ లు దక్షిణాది దర్శకుల సినిమాల్లో నటించడమే అతడికి బాగా కలిసొచ్చింది. తెలుగు హీరో కృష్ణ తన దర్శకత్వంలో హిందీలో తీసిన సింఘాసన్ (తెలుగు 'సింహాసనం ')లో ప్రధాన పాత్రలో నటించాడు.
ఊర్వశి శారదగా మూడు సార్లు జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న శారద అసలు పేరు తాడిపర్తి సరస్వతి దేవి. వెంకటేశ్వరరావు సత్యవతి దేవి దంపతులకు
1261945న తెనాలిలో పుట్టింది. వ్యాపారం నిమిత్తం తండ్రి విదేశానికి వెళ్లే ప్రయత్నంతో చిన్నతనంలో మద్రాస్ చేరి నృత్యంలో శిక్షణ పొందేది. గురువు పంపడంతో ఎన్ టి ఆర్ నటించిన ' కన్యాశుల్కం'లో తొలిసారి బాలనటిగా నృత్యం చేసింది. అప్పుడు బేబీ సరస్వతి దేవి అనే పేరు తెరమీద వేశారు . ఆ సమయంలో ఆ పేరు గల వాళ్ళు ఇండస్ట్రీ లో వున్నందున తండ్రి మిత్రుడు 'ఇనప్రావుకల్ ' సినిమాలో దర్శక నిర్మాత కుంచుక్కో అవకాశం ఇస్తూ రహేల్ అని పేరు పెట్టాడు గాని ఆ పేరుతో ఆమె కొనసాగలేదు.కొన్ని మలయాళ సినిమాల తరువాత చేసిన 'తులాభారం ' జాతీయ స్థాయిలో ఊర్వశి అవార్డు తొలిసారి 1969లో వచ్చింది.ఇదే తెలుగులో ' మనుషులు మారాలి' గాపునర్నిర్మించగా అద్భుత విజయంతో బాటు మంచి పేరు వచ్చింది. మరో రెండు భాషల్లో అంటే మొత్తం నాలుగు భాషల్లో నిర్మిస్తే తను అదే పాత్ర నాలుగు భాషల్లో నటించి ప్రపంచ సినీ రంగంలో తను ఒక్కరే అలా నటించిన ఖ్యాతి దక్కించుకుంది. మనుషులు మారాలి నుంచి విషాద పాత్రలు తెలుగులో ఎక్కువ వచ్చాయి. 1972లో చేసిన 'స్వయం వరం 'మలయాళ సినిమాకు ఊర్వశి అవార్డు వచ్చింది. 'నిమజ్జనం' తెలుగు సినిమాకు 1978లో ఊర్వశి అవార్డు శారదకు రావడం ఆమె నటన ఎలాటిదో చెబుతుంది.' 2013లో శారద నటించిన చివరి చిత్రం 'సుకుమారుడు'. మలయాళ చిత్ర పరిశ్రమకు చేసిన విశిష్ట సేవలకు గాను కేరళలో అత్యున్నత పురస్కరమైన జె సి డేనియల్ అవార్డుని ఈ ఏడాది జనవరి చివర్లో నాటి ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ద్వారా శారదకు లభించింది.



నగ్మా

తొలి తెలుగు చిత్రం 1991లో సుమన్ సరసన ' పెద్దింటి అల్లుడు' తొలి తమిళ సినిమా 1994లో కాదలాన్.,తొలి మలయాళ సిన్మా 'అన్నా' 1995లో చేసినా ఇంకా అది విడుదల కాలేదు.ల్లో అందంతో నటనతో అలరించింది."మంచి పాత్ర అనిపిస్తే దేశం లోని ఏ భాషలో నైనా నటించి దేశమంతా తిరిగానన్న నా కోరిక తీర్చుకుంటా" అనేది.
దాదాపు 10 భాషల్లో 90 కి పైగా సినిమాలు చేసింది నగ్మా . సౌత్, నార్త్ అన్న తేడా లేకుండా స్టార్ హీరోల సరసన తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో ఎన్నో సక్సెస్‌లు అందుకుని , బాలీవుడ్‌లో కూడా మంచి మార్కెట్ సంపాదించింది. హీరోయిన్ గా కెరీర్ పూర్తి అవ్వగానే క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కొన్ని సినిమాలు చేసి 2008లో భోజ్ పురి భాషలో చేసిన 'తేలా నెం 501'చివరి చిత్రం తరువాత సినిమాలకు గుడ్ బై చెప్పి, పాలిటిక్స్ లోకి వెళ్లింది. బొజ్ పురి భాషలో రెండుసార్లు ఆ ప్రభుత్వం నుంచి ఉత్తమ నటి అవార్డులు అందుకుంది. ప్రస్తుతం ఆమె కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతోంది. 2007లో బాప్టియిజం తీసుకుంది.



శారద



వి.ఎస్.ఆర్.కేశవరావు
సెల్ :9989235320



## దిల్ రాజు చేతుల మీదుగా "అదే నీవు అదే నేను" టీజర్ రిలీజ్

**-ఉదయం సినిమా :**
తన బ్యానర్ సినిమాకు ఈ టైటిల్ పెట్టాలని అనుకున్నానని వెల్లడించిన ప్రొడ్యూసర్ దిల్ రాజుత్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న "అదే నీవు అదే నేను" సినిమా"కమిటీ కుర్రోళ్లు" మూవీ ఫేమ్ త్రినాథ్ వర్మ, యశ్వంత్ పెండ్యాల, "సిద్ధార్థ్ రాయ్" సినిమా ఫేమ్ తన్వీ నేగి హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా "అదే నీవు అదే నేను". ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మి వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్ పై గోవిందు కాంద్రేగుల నిర్మిస్తున్నారు. రొమాంటిక్ థ్రిల్లర్ కథాంశంతో యువ దర్శకుడు కొండల్ రూపొందిస్తున్నారు. "అదే నీవు అదే నేను" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్ ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతూ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది.



## 'మైసా' కోసం రష్మిక రిస్కీ స్టంట్స్

**-ఉదయం సినిమా :**
బాడీ డబుల్ లేకుండా రెండు రోజుల్లో 20 గంటల పాటు అండర్‌వాటర్ ఫైట్ సీక్వెన్స్ పూర్తి చేసిన భారతీయ సినీ చరిత్రలో తొలి హీరోయిన్‌గా రికార్డు సృష్టించిన రష్మిక మందన్ననేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం ప్రతిష్టాత్మక పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'మైసా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై భారీ ఆసక్తిని పెంచగా, ఇప్పుడు రష్మిక చేస్తున్న రిస్కీ స్టంట్స్ మరింత అంచనాలని పెంచుతోంది. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక గోండ్ గిరిజన యువతి పాత్రలో నటిస్తున్నారు. ఈ పాత్ర కోసం ఆమె షూటింగ్ ప్రారంభానికి ముందే ప్రత్యేకంగా శిక్షణ
తారాగణం: రష్మిక మందన్న, రాహుల్ రవీంద్రన్, ఈశ్వరీ రావు

## 'సైరాబాను' మొదటి షెడ్యూల్ పూర్తి సరదాగా సాగే BTS వీడియో రిలీజ్

**ఉదయం సినిమా :**
శంబాల ఘనవిజయంతో మంచి జోష్‌లో ఉన్న హీరో ఆది సాయి కుమార్, ప్రస్తుతం సరికొత్త కాన్సెప్ట్, కమర్షియల్ అంశాల కలయికతో రూపొందుతున్న మరో ఆసక్తికరమైన ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. 'కెర్యాంప్' (KRamp) వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ మూవీ టైటిల్ 'సైరాబాను'. ఫణి కృష్ణ సిరికి దర్శకత్వం వహిస్తున్నారు. కృష్ణకాంత్ పరుచూరి సహనిర్మాతగా ఈ ప్రాజెక్ట్‌ను సమర్పిస్తున్నారు. "A Fun Filled Journey of Love, Faith & Destiny' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో బాంధవి శ్రీధర్ కథానాయికగా నటిస్తున్నారు.ఒక హిందూ యువకుడు, ముస్లిం యువతి మధ్య సాగే విభిన్నమైన ప్రేమకథను దర్శకుడు ఫణి కృష్ణ సిరికి ఇందులో అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. హైదరాబాద్ , రాజమండ్రి నేపథ్యంలో సాగే ఈ చిత్రం మొదటి షూటింగ్ షెడ్యూల్ ఇప్పటికే పూర్తయింది. 15 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో ఆది సాయి కుమార్, బాంధవి శ్రీధర్, వెన్నెల కిషోర్, ఇతర ప్రధాన తారాగణం పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఒక సాఫ్ట్‌వేర్ ఆఫీస్ సెట్‌లో వినోదాత్మక సన్నివేశాలను చిత్రీకరించారు.





## 'ఒక కోర్టు కేసు ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

**ఉదయం సినిమా :**
, జులై 17న థియేటర్స్ లో విడుదల !!!టాలీవుడ్‌లో ప్రేమ, విరహం, మోసం, ప్రతీకారం అనే కాన్సెప్ట్‌లతో ఇప్పటికే వందల సినిమాలు వచ్చాయి. తన లవర్ పైనే కేసు పెట్టడం అనే ఒక విభిన్నమైన, మునుపెన్నడూ చూడని కథాంశంతో వస్తున్న చిత్రమే 'ఒక కోర్టు కేస్'. ఓపెన్ ఐస్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగేష్ పూడి, ముకేష్‌పూడి సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్ లో గ్రాండ్ గా జరిగింది, జులై 17న ఈ సినిమా థియేటర్స్ లో విడుదల కానుంది. చిత్ర దర్శక నిర్మాత గణేష్‌పూడి మాట్లాడుతూ.. "మేము ఈ చిత్రానికి 'ప్రతి ప్రేమికుడికి తన ప్రేమ కోసం పోరాడే హక్కు ఉంది' అనే క్రేజీ క్యాప్షన్‌ను ఇచ్చాం. ముఖ్యంగా బ్రేకప్ తర్వాత కమర్షియల్ ఎలిమెంట్స్‌తో వినోదాత్మకంగా చూపించబోతున్నాం. టీజర్‌కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది" అని చెప్పారు.




Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Augustin, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.